అడవి తక్కెళ్ళపాడులో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ

- లీజు పద్ధతిన అర ఎకరం స్థలాన్ని కేటాయించిన ప్రభుత్వం

19

త్వరలో గుంటూరులో 15 అన్న క్యాంటీన్లు

20



నేటి నుంచి జిల్లాలో

ఎంఆర్ వ్యాక్సినేషన్

- 10.41 లక్షల మంది పిల్లలు లక్ష్యం
- డీఎంహెచ్‌వో డాక్టర్ శ్యామల

10,11

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

అమరావతి గుంటూరు

మంగళవారం 1 ఆగస్టు 2017 | 20 | 1, 2 ★

ఇంకెప్పుడు



ఆంధ్రజ్యోతి ఫోకస్

16లో..

- ఎన్టీఆర్ గృహ నిర్మాణానికి గ్రహణం
- లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులో జాప్యం
- లంచాల కోసం లబ్ధిదారులను పీడిస్తున్న అధికారులు
- నిర్మాణాలను మధ్యలో ఆపలేక అప్పుల కోసం తిప్పలు



నగరంలోని పేదలు ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంతో సొంతింటి కల సాకారం చేసుకోవాలని ఆశించారు. అయితే పక్కా ఇల్లు ఏమో కాని వారు పలు కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఇల్లు మంజూరైందనే ఆనందంతో ఉన్న ఇంటిని కూల్చి అద్దెకు వేరే ఇంట్లో ఉంటూ నిర్మాణం చేపట్టారు. ఎప్పటికైనా బిల్లు వస్తుందని అందినకాడికి అప్పులు చేశారు. తీరా సగంపైగా ఇంటిని కట్టుకున్నా బిల్లులు రాక.. అటు అప్పులకు వడ్డీలు పెరిగిపోతూ.. మరోవైపు అద్దెలు చెల్లించలేక అష్టకష్టాలు పడుతున్నారు. కార్యాలయాల చుట్టూ బిల్లుల కోసం తిరుగుతున్న లబ్ధిదారులకు అధికారులు నిబంధనల షరతుల పేరిట చుక్కలు చూపిస్తున్నారు.



పెచ్చుమీరుతున్న ఆర్ఎస్ఎస్ దాడులు

- బీజేపీ, ఆర్ఎస్ఎస్ కాళ్లపై పడిన అధికార, ప్రతిపక్షాలు
- జిల్లాకు చేరుకున్న ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ లాంగ్ మార్చ్

8

కృష్ణమ్మను.. కుళ్లబొడుస్తున్నారు

- కృష్ణానదిని చెర పట్టిన ఇసుక మాఫియా



మునగోడు వద్ద కృష్ణానదిలో నిర్మించిన రోడ్డు

10,11

కిటకిట

- రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రద్దీ
- చివరి రోజున రాత్రి వరకు రిజిస్ట్రేషన్లు
- ఒక్కో కార్యాలయంలో 70కు పైగా డాక్యుమెంట్లు
- నేటి నుంచి అమల్లోకి కొత్త చార్జీలు

ప్రభుత్వం భూముల విలువ 20 నుంచి 25 శాతం వరకు పెంచింది. దీంతో జిల్లాలోని పలు రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో చివరి రోజు సోమవారం రిజిస్ట్రేషన్ల కోసం జనం ఎగబడ్డారు. సాయంత్రం 5 గంటల వరకే రిజిస్ట్రేషన్లకు సమయం ఉండడంతో ముందుగానే ఆయా డాక్యుమెంట్లను అందజేసి టోకెన్లు పుచ్చుకున్నారు. గుంటూరు, తెనాలి, నరసరావుపేట డీఆర్ కార్యాలయాల పరిధిలో పెద్ద సంఖ్యలో రిజిస్ట్రేషన్లు జరిగాయి.



గుంటూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లకు వచ్చిన జనం

20

రైతులకు సబ్సిడీపై తైవాన్ స్ప్రేయర్ల పంపిణీ

ఉద్యానవన శాఖ డీడీ జయ చంద్రారెడ్డి



ఆఫీసర్స్ వాయిస్

ఆంధ్రజ్యోతి, గుంటూరు: జిల్లాలో పండ్ల తోటలు, కూరగాయలు, ఉద్యానవన పంటల సాగు, ఉత్పత్తిని పెంచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రాయితీలు కల్పిస్తున్నాయి.జాతీయ హార్టికల్చర్ మిషన్ రాష్ట్ర హార్టికల్చర్ మిషన్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జాతీయ ఆహార భద్రతా పథకం (ఎన్ఎఫ్ఎస్ఎం), రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్కెవివై) వంటి వివిధ రకాల పథకాల ద్వారా సబ్సిడీలు ఇస్తున్నారు. జిల్లాలో ఉద్యాన పంటల రైతులకు 50 శాతం సబ్సిడీపై తైవాన్ స్ప్రేయర్లు పంపిణీ చేస్తున్నాం... ఒక్కొక్క తైవాన్ స్ప్రేయర్ రూ. 17 వేల నుంచి రూ. 20 వేల వరకు ఉంది. జిల్లాలో తైవాన్ స్ప్రేయర్లు కావాల్సిన రైతులు క్షేత్ర స్థాయిలోని ఉద్యానవన శాఖ అధి కారులను సంప్రదించాలి. ఆధార్, పట్టాదారు పాస్ పుస్తకం, బ్యాంక్ ఖాతా నకలు పుస్తకాలు, పాస్‌పోర్ట్ ఫొటోతో దరఖాస్తు పూర్తి చేసి క్షేత్ర స్థాయిలోని అధికారులకు అందజేయాలి. రైతులు తైవాన్ స్ప్రేయర్లు కొనుగోలు చేసిన రశీదులను అధికారులకు అందజేస్తే ప్రభుత్వ సబ్సిడీ సొమ్మును బ్యాంక్ ఖాతాలో జమ చేస్తారు. కౌలు రైతులు సాగు ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలి. రైతులు 7995086776, 7995086775, 7995086774, 0863 - 2320510నెంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవాలి. దరఖాస్తులు, వివరాల కోసం డీసీఎంఎస్ ప్రధాన కార్యాలయం పైన సంప్రదించాలి.

ఉద్యోగ భద్రత ఉఫ్!



నరసరావుపేట కల్చర్ : సర్వ శిక్ష అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగుల మెడపై టెర్మినేషన్ కత్తి వేలాడుతోంది. ఉద్యోగ భద్రత లేని దుస్థితిలో వారంతా పనిచేస్తున్నారు. 2012లో సమైక్య ఆంధ్ర రాష్ట్రంలో రాత పరీక్ష, రోస్టర్ విధానంలో జిల్లా సెలక్షన్ బోర్డు ద్వారా వీరు ఎంపికయ్యారు. ఎస్ఎస్ఐ కింద మండల విద్యాశాఖలో, కేజీబీవీ పాఠశాలల్లోను కాంట్రాక్ట్ కింద రాష్ట్రవ్యాప్తంగా 10,860 మంది, జిల్లావ్యాప్తంగా వీరి సంఖ్య 836 మంది కాంట్రాక్ట్ పద్ధతిన పని చేస్తున్నారు. టెర్మినేషన్, బాండ్స్ విధానంతో ఉద్యోగులు నిత్య భయాందోళనల మధ్య విధులు నిర్వహిస్తున్నారు. ప్రతి విద్యా సంవత్సరంలో వేసవి సెలవులకు ముందు ఉద్యోగం నుంచి టెర్మినేట్ చేసి మళ్లీ వారం రోజుల గడువు అనంతరం తిరిగి ఉద్యోగంలో చేర్చుకుంటున్నారు. ఇలా ప్రతి ఉద్యోగి ఏటా బాండ్‌ను రాసి ఇవ్వాల్సిన పరిస్థితి వుంది. దీంతో తాము సాధారణ ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా విధులు నిర్వ హిస్తున్నప్పటికీ వారికి రావాల్సిన ప్రోత్సా హకాల్లో వివక్ష చూపిస్తున్నారు. తాము అందరి ఉద్యోగుల్లాగానే రాత పరీక్షలు రాసి ప్రతిభ ఆధారంగా ఎంపికైన్నప్పటికీ తమకు ఉద్యోగ భద్రతను కల్పించక పోవటంపై వారంతా నిరాశ, నిస్పృహలకు లోనవుతు న్నారు. అంతేగాక రాజకీయ జోక్యం ఉన్న చోట ఉద్యోగం ఉంటుందో ఊడుతుందో ఆందోళనల నడుమ విధులు నిర్వహిస్తున్నారు.

- ఏటా విద్యాసంవత్సరం చివరిలో టెర్మినేషన్
- వారం తర్వాత తిరిగి ఉద్యోగం
- జీతాలు అంతంతమాత్రమే!
- ప్రసూతి సెలవులు కూడా లేవు
- తమను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

ఉద్యోగపర్వం

మహిళా ఉద్యోగి నిలకు ప్రశూతి సెలవులు కూడా కల్పించక పోవటం శోచనీయం అంటున్నారు. మరో వైపు వేతనాలు కూడా సక్ర మంగా ఇవ్వక పోవటంతో ఆర్థిక ఇబ్బందులు గురవు తు న్నారు. జీతాల పెంపు ఊసే ఎత్తటం లేదు. ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులను విడుదల చేసినప్పటికీ వీరికి ప్రతి నెల జీతాలు మా త్రం అందటం లేదు. దీంతో అప్పులు చేయా ల్సిన దుస్థితి నెలకొందని చెబుతున్నారు. తమకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి..



సాధారణ ఉద్యోగుల్లాగా పనిచేస్తున్నా వారికిచ్చే జీత భత్యాలు కాని, ప్రోత్సాహ కాలు మాకు ఇవ్వకపోవటం అన్యాయం. ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చి టెర్మినేషన్ విధానం తొలగించి ఉద్యోగ భద్రత కల్పించాలి. నిత్యం భయాందోళనల నడుమ విధులను సక్రమంగా నిర్వహించలేని పరిస్థితి తలెత్తుతోంది.

- పి.రామకృష్ణ,
జిల్లా ఎంఐఎస్‌ల అధ్యక్షుడు, రొంపిచర్ల

ప్రశూతి సెలవులు కూడా లేవు



ఎస్ఎస్ఐలో పనిచేస్తున్న మహిళా కాంట్రాక్ట్ ఉద్యోగులకు ప్రశూతి సెలవులు కూడా లేవు. దేశంలో ఏ రంగంలో కూడా మహిళలకు ప్రశూతి సెలవులు లేకుండా లేవు. కాని మాకు మాత్రం ఆ ప్రశూతి సమయంలో వేతనాలలో కోత వేస్తున్నారు. దీని వలన ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు మహిళలు ఎదుర్కొం టున్నారు. తమను కూడా ప్రభుత్వ ఉద్యోగుల్లాగానే గుర్తించాలన్నారు.

- సీహెచ్ మరియకుమారి, ఎంఐఎస్, బొల్లాపల్లి

ఇబ్బందులు పడుతున్నాం..



నెల నెలా వేతనాలు క్రమంగా అందక పోవటంతో ఎస్ఎస్ఐ కాంట్రాక్ట్ ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొం టున్నారు. మాకిచ్చే అంతంత మాత్రం వేతనాలు కూడా మూడు నెలలకొక సారి ఇస్తుండటంతో ఆర్థిక కష్టాలు పడుతున్నాం. టెర్మినేషన్ విధానం తొలగించి ఉద్యోగ భద్రత కల్పించి మా కష్టాలను తీర్చాలి.


- బత్తిని మల్లికార్జునరావు,
ఎంఐఎస్, నకరికల్లు



దుర్గగుడిలో ఆర్జిత సేవలు

- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 - 9గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 6- 6.30 గంటల మధ్య పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపం లోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 10,11 తేదీలకు 16 నుంచి సెప్టెంబర్ 22వరకు ఖాళీలు ఉన్నాయి.

ఆర్జిత సేవలు : కల్యాణం, ఊంజల్ సేవ, వసంతోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం,సహస్ర దీపాలంకరణ, విశేషపూజ సేవలకు సంబంధించి సెప్టెంబర్ 20వ తేదీలకు శనివారం జారీ చేస్తారు.

కాటేజీలు: సెప్టెంబర్ 6 నుంచి 21వరకు ఖాళీలు ఉన్నాయి.

రూ.300ల ప్రత్యేక దర్శకం టిక్కెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టిక్కెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టిక్కెట్ల కోసం వెళ్లే భక్తులు తమ ఆధార్ కార్డును, టిక్కెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి ఆధార్ కార్డులను తీసుకు వెళ్లాలి. సేవా టిక్కెట్లు 60 రోజుల ముందుగా, ప్రత్యేక దర్శనం టిక్కెట్లు, కాటేజీలు 120 రోజుల ముందు జారీ చేస్తారు.

ఈదర్శన్ కౌంటర్‌లు పనిచేయు వేళలు : సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 1గంట వరకు, తిరిగి సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకు, ఆదివారం సాయంత్రం 7 గంటల వరకు కేంద్రం పనిచేస్తుంది. ప్రతి మంగళవారం శెలవు

- చిలకలూరిపేట టౌన్

మినీ లోకం



చిన్నారిని చిదిమేసిన లారీ


పసికందు మృతదేహం, సంఘటన స్థలిలో మృతి చెందిన విజయమ్మ

- తెనాలిలో ఆటోను ఢీకొన్న మినీ లారీ
- చిన్నారి సహా ఇద్దరి మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు

తెనాలి క్రైం: లారీ డ్రైవర్ అతివేగం రెండు ప్రాణాలను బలిగొంది. ఇంకా పేరుపెట్టని పసికందు ఈ ప్రమాదంలో మృత్యువాతపడడం చూపరుల కంటతడిపెట్టించింది. తెనాలి ఆటోన గర్ మలుపు వద్ద సోమవారం ఈ దుర్ఘటన చేసు కుంది. తాలూకా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

దుగ్గిరాలకు చెందిన తోడేటి శిరీష ఇద్దరు కుమార్తెలు, అమ్మమ్మ విజయమ్మ(60)తో అదే గ్రామానికి చెందిన ఆటోలో వేజండ్లకు ప్రయాణమయ్యారు. తెనాలి ఆటోనగర్ మలుపు వద్దకు రాగానే వేగంగా వచ్చిన లారీ ఢీకొంది. ఘటనలో తోడేటి విజయమ్మ అక్కడికక్కడే మృతి చెందగా, ఆరు నెలల పసి కందు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మరణించింది. కాగా చిన్నారుల తల్లి శిరీష, మూడు సంవత్సరాల అనన్యను మెరుగైన చికిత్స నిమిత్తం తెనాలిలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. శిరీష భర్త ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తుంటాడని సమాచారం. వీరికి మరణించిన పాపతో పాటు మరో బాబు, కుమార్తె అనన్య ఉన్నారు. ఆటో డ్రైవర్ వేల్పూరు రమేష్ కూడా ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. పసికందు మరణం హాస్పటల్ ప్రాంతంలోని వారిని కంట తడి పెట్టించింది. బంధువుల రోదనలకు అంతు లేకుండా పోయింది. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. ప్రమాదంలో ఆటో పూర్తిగా ధ్వంసమైందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

యాప్స్ పేరుతో మోసం చేసిన వారిపై కేసు

గుంటూరు: ఓజోక్ అనే యాప్ పేరుతో రూ.లక్షల్లో డబ్బు వసూలు చేసి మోసం చేసిన వారిపై అరండల్‌పేట స్టేషన్‌లో కేసు నమోదైంది. నల్లచెరువు 21వ లైనుకు చెందిన శ్యాంరావు, అలియాస్ శివయ్య, శివాజీ తనకు పరిచయమైన టీచర్ వెంకటరమణ సూచన మేరకు ఓజోక్ యాప్‌లో రెండు ఐడీలు కొనుగోలు చేశాడు. లక్షల్లో డబ్బులు వస్తాయని సంస్థ చైర్మన్‌లు శిల్పాశర్మ, ఉషాసింగ్‌లు బ్రాడీపేటలోని హోటల్లో సమావేశం ఏర్పాటుచేసి ప్రచారం చేశారు. ఆ సంస్థలో సభ్యులైన టీవీఎస్ శాస్త్రి, శెట్టి సీతారామయ్య, కొల్లెర్ల దేవేంద్ర, మొవ్వా వెంకటరమణ తదితరులు శివాజీ నుంచి సంస్థకు రూ.6.18,000 కట్టించారు. ఆ తరువాత వారు చెప్పినట్లు డబ్బు రాకపోవడంతో బాధితులు కొంతకాలం క్రితం అర ండల్‌పేట స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారణ అనంతరం సోమవారం ఆరుగురిపై చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టీడీపీ నాయకుడిపై కేసు నమోదు

గుంటూరు: ప్రభుత్వ టీచర్‌ను తన కార్యాలయానికి పిలిపించుకుని కొట్టి బెదిరించిన కేసులో 45వ డివిజన్‌కు చెందిన టీడీపీ నాయకుడు పెద్దిబోయిన బాలయ్య, మరో ఇద్దరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. చల్లావారిపాలెనికి చెందిన కొలసాని వేణుగోపాలరావు ఏటిఅగ్రహారంలోని ఎస్‌కేబీఎం స్కూల్లో ఉద్యోగం చేస్తుంటారు. ఏడాది క్రితం బాలయ్య నుంచి రూ.లక్ష అప్పుగా తీసుకున్నాడు. అప్పు తీర్చకపోవడంతో గత నెల 22న బాలయ్య అమరావతి రోడ్డులోని తన అతిథిగృహానికి వేణుగోపాలరావును పిలిపించాడు. ఈ సందర్భంగా వేణుగోపాలరావుతో గొడవ పెట్టుకుని బాలయ్య మరో ఇరువురు కలిసి కొట్టి అసభ్యంగా ప్రవర్తించారు. ఈ మేరకు బాధితుడి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బ్యాంక్ అధికారుల మంటూ ఫోన్ చేసి మోసం

బృందావన్ గార్డెన్స్‌కు చెందిన వట్టికొండ నాగేశ్వరరావుకు సోమవారం ఓ వ్యక్తి ఫోన్ చేసి బ్యాంక్ అధికారులమని చెప్పి అకౌంట్ నంబర్, పాన్ నంబర్ వివరాలు తీసుకున్నారు. ఆ తరువాత ఖాతాలోని రూ.20 వేలు డ్రా అయింది. బాధితుడి ఫిర్యాదు మేరకు పట్టాభిపురం పోలీసులు కేసు నమోదు చేశారు.

రజియా సుల్తానా కేసు విచారణ ప్రారంభం

బాపట్ల రూరల్: రాష్ట్రవ్యాప్తంగా 2009లో సంచలనం సృష్టించిన అప్పటి పొన్నూరు పట్టణ ఎస్సై రంగనాథ్ గౌడ్, రజియా సుల్తానాల ఉదంతం ఎట్టకేలకు చివరిదశకు చేరుకుంది. సీనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో సోమవారం మధ్యాహ్నం విచారణ ప్రారంభించారు. బాధితురాలు రజియా సుల్తానా, నిందితుడు రంగనాథ్ గౌడ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజారావు, నిందితుల తరపు డిఫెన్స్ లాయర్లను మినహా ఇతరులందరినీ బయటకు పంపి వేసి మధ్యాహ్న భోజన విరామ సమయం వరకు రజియా సుల్తానా వాంగ్మూలాన్ని నమోదు చేశారు. అనంతరం డిఫెన్స్‌లాయర్లు రజియా సుల్తానాను క్రాస్ ఎగ్జామిన్ చేయటానికి కోర్టు అనుమతి తీసుకున్నారు. సుమారు 3 గంటలకుపైగా క్రాస్ ఎగ్జామిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఇందుపల్లి రాజారావు మాట్లాడుతూ కోర్టు అనుమతితో రజియా సుల్తానా తల్లి వాంగ్మూలాన్ని కూడా నమోదు చేయించడానికి ప్రయత్నిస్తానని చెప్పారు.

ఇద్దరు దొంగల అరెస్టు

● ల్యాప్‌టాప్, 3 సెల్‌ఫోన్లు స్వాధీనం

గుంటూరు: స్థానిక పట్టాభిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎస్వీఎన్ కాలనీ మెయిన్ రోడ్డులో గల మొబైల్ పాయింట్‌లో చోరీకి పాల్పడ్డ సంపత్‌నగర్‌కు చెందిన కొత్తవారి సాయిచరణ్, షేక్ సాదిక్‌లను సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి ల్యాప్‌టాప్, 3 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. సోమవారం సీసీఎస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అర్బన్ సీసీఎస్ అదనపు ఎస్పీ తిరుపాల్, సీసీఎస్ 2 డీఎస్పీ మల్లికార్జునరావు నిందితుల వివరాలు వెల్లడించారు. గత నెల 20వ తేదిన రాత్రి ఎస్వీఎన్ కాలనీ మెయిన్ రోడ్డులో గల మొబైల్ పాయింట్ తాళాలు పగులగొట్టి లోనికి ప్రవేశించిన దొంగలు ల్యాప్‌టాప్, 11 సెల్‌ఫోన్లను అపహరించుకుపోయారు. షాపు నిర్వాహకుడి ఫిర్యాదు మేరకు పట్టాభిపురం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు అర్బన్ ఎస్పీ విజయరావు ఆదేశాల మేరకు సీసీఎస్ అదనపు ఎస్పీ తిరుపాల్ పర్యవేక్షణలో సీసీఎస్ 2 డీఎస్పీ మల్లికార్జునరావు, సీఐ కె.ఆదినారాయణ ఆధ్వర్యంలో పట్టాభిపురం సీఐ కోటేశ్వరరావు, ఎస్ఐ రవీంద్ర, తదితరులు రంగంలోకి దిగారు. అందిన సమాచారంతో సాయి చరణ్, సాదిక్‌లను అరెస్టు చేశారు. వారి నుంచి ల్యాప్‌టాప్, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వీరితో పాటు నిమ్మలపేటకు చెందిన చిన్నా కూడా పాల్గొన్నట్లు విచారణలో తేలింది. చిన్నా కోసం గాలిస్తున్నామని, అతడి నుంచి 8 సెల్‌ఫోన్లు రికవరీ చేయాల్సి ఉందని అదనపు ఎస్పీ తెలిపారు. నిందితులను అరెస్టు చేసిన అధికారులతోపాటు సీసీఎస్ ఏఎస్ఐ వెంకటేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ శ్రీను, కానిస్టేబుళ్ళు రమేష్, గిరికుమార్‌లను అభినందించారు.


విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలు వెల్లడిస్తున్న అదనపు ఎస్పీ తిరుపాల్, డీఎస్పీ మల్లికార్జునరావు

జవాన్ నాగరాజుకు కన్నీటి వీడ్కోలు


మోదుకూరి నాగరాజు అంతిమయాత్ర
(ఇన్‌సెట్లో) నాగరాజు పాతచిత్రం

చుండూరు: రాజస్థాన్ సరిహద్దుల వద్ద ఎదురు కాల్పులలో శనివారం మృతి చెందిన చుండూరుకు చెందిన సైనిక సిపాయి మోదుకూరి నాగరాజు (29) మృతదేహానికి సోమవారం ఉదయం అంత్యక్రియలు నిర్వహించారు. బంధుమిత్రులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున తరలిరాగా మృతదేహాన్ని ఊరేగింపుగా శ్మశాన వాటికకు తరలించారు. నాగరాజు మూడేళ్ల కుమారుడి చేత చితికి నిప్పంటించారు. మరో వారం రోజులలో డెలివరీ కానున్న నాగరాజు భార్య సీతామహాలక్ష్మిని ఓదార్చలేక ఇక్కడి వారి కళ్లు చెమ్మగిల్లాయి. మరి కొద్ది రోజులలో శిశువుతో సంతోషాలతో గడపాల్సిన ఆ ఇంటిలో సిపాయి నాగరాజు మృతి పెను విషాదాన్ని నింపింది.

చోరీ కేసుల్లో ఇద్దరు నిందితుల అరెస్టు


వివరాలు వెల్లడిస్తున్న వెస్ట్ డీఎస్పీ సరిత, అరండల్‌పేట సీఐ శివప్రసాద్

గుంటూరు: బీటెక్ చదువుతూ మధ్యలో డుమ్మా కొట్టి ఐటీ అధికారినంటూ కొత్త వేషం వేసి కటకటాల పాలైన యువకుడు ఆ తరువాత జైల్లో ఏర్పడిన పరిచయంతో చోరీలకు పాల్పడి దొరికిపోయాడు. దీంతో సోమవారం అరండల్‌పేట పోలీసులు తూర్పు గోదావరి జిల్లా తణుకు మండలం, పైడిపర్రుకు చెందిన బండి దుర్గాప్రసాద్, పాతగుంటూరు పరిధిలోని వినోభానగర్‌కు చెందిన పఠాన్ నాగుల్‌మీరావలిఖాన్‌లను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.లక్షా20 వేలు విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెస్ట్ డీఎస్పీ సరిత నిందితులను మీడియా ఎదుట హాజరుపరిచి వివరాలు వెల్లడించారు. నాగుల్‌మీరా తన స్నేహితులైన చదలవాడ తిరుపతిరెడ్డికితో కలిసి తూర్పు గోదావరి జిల్లా తునిలో తాము ఆదాయపన్నుశాఖ అధికారులమని చెప్పి వ్యాపారులను బెదిరిస్తూ అక్కడి పోలీసులకు దొరికిపోయారు. ఈ క్రమంలో గత ఫిబ్రవరిలో తుని పోలీసులు అరెస్టు చేసి వీరిని అక్కడి జైలుకు పంపారు. జైల్లో చోరీ కేసుల నిందితుడైన బండి దుర్గా ప్రసాద్‌తో నాగుల్‌మీరాకు పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో గుంటూరులో ఇద్దరూ కలిసి దొంగతనాలు చేద్దాం... రావాలంటూ దుర్గాప్రసాద్‌ను నాగుల్‌మీరా ఆహ్వానించాడు. గత ఏప్రిల్ 26న వీరు అక్కడ జైలు నుంచి విడుదల అయిన తరువాత గుంటూరుకు చేరుకున్నారు. నగరంలోని అరండల్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని వల్లూరివారితోట 8వ లైన్‌లో ఓ ఇంట్లో బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్, ఏటీఎం కార్డులు అపహరించుకుపోయారు. సీఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్ఐ ఎ.సత్యనారాయణ కేసుపై ప్రత్యేక శ్రద్ధ వహించి నిందితులను అరెస్టు చేశారు. వారిని విచారించగా పాత గుంటూరులోని రాఘవనగర్ 2వ లైన్‌లో ఓ ఇంట్లో రూ.50వేలు విలువ చేసే బంగారు ఆభరణాలు అపహరించినట్లు, సీతారామ్‌నగర్ 2వ లైన్‌లో ఖాళీ ఇంట్లో రూ.లక్షా 70 వేలు విలువైన బంగారు ఆభరణాలు అపహరించినట్లు తేలింది. ప్రతిభ చూపి నిందితులను అరెస్టు చేసిన ఎస్ఐ వై.సత్యనారాయణ, కానిస్టేబుళ్ళు సాగర్, ప్రసాద్‌లకు రివార్డుల కోసం సిఫార్సు చేయనున్నట్లు డీఎస్పీ తెలిపారు.

భవనంపై నుంచి జారిపడి కార్మికుడు మృతి



గుంటూరు(సంగడిగుంట): ఓ భవనంలో తాపీ పని చేస్తూ జారిపడి రూరల్ మండలం శ్రీరామ్‌నగర్‌కు చెందిన కనకరాజు ఏసుబాబు (21) అదే ప్రాంతంలో పని చేస్తూ మృతి చెందాడు. ఏసుబాబుకు ఫిట్స్ ఉన్నాయని, దాని వల్లే కళ్లు తిరిగి మెట్లపై నుంచి పడ్డాడని ఘటనా స్థలంలోనే ఉన్న అతడి తండ్రి డేవిడ్ రాజు అవుట్ పోస్ట్ పోలీసులకు తెలిపారు. నల్లపాడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కేరళ నుంచి స్వగ్రామం చేరిన విద్యార్థి మృతదేహం

దుర్గి: కేరళలోని కేలికట్‌లో ఆత్మహత్యకు పాల్పడిన ఇంజనీరింగ్ విద్యార్థి గోళ్ల రామకృష్ణప్రసాద్ మృతదేహం సోమవారం స్వగ్రామం ఆత్మకూరుకు చేరింది. 28న హాస్టల్ రూంలో ఉరివేసుకొని రామకృష్ణ అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. స్వగ్రామానికి చేరిన మృతదేహానికి అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

నేటి నుంచి పొలం పిలుస్తోంది : ఏడీఏ

మంగళగిరి రూరల్: నేటి నుంచి ప్రతి నెలా 1వ, 16వ తేదీలలో వ్యవసాయ, అనుబంధ శాఖల సమన్వయంతో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించనున్నట్లు సహాయ వ్యవసాయ సంచాలకులు(ఏడీఏ) పీవీ హేమలత తెలిపారు. మంగళగిరి సబ్ డివిజన్ పరిధిలోని మంగళగిరి, తాడేపల్లి మండలాల్లో ఉదయం 10.30 గంటలకు, తాడికొండ, తుళ్ళూరు, అమరావతి మండలాల్లో మధ్యాహ్నం 2.30 గంటలకు పొలం పిలుస్తోంది కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఐదు మండలాలకు సంబంధించిన రైతులు, ఆత్మ, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు హాజరవుతారని ఆమె తెలిపారు.

ఆశ వర్కర్ల వేతనం రూ.6 వేలకు పెంచాలి : సీఐటీయూ

తాడేపల్లి: పారితోషకాల పేరుతో ఆశ వర్కర్లతో రాష్ట్ర ప్రభుత్వం చాకిరీ చేయించుకుంటోందని, తెలంగాణ ప్రభుత్వం ప్రకటించినట్లుగా ఆశ వర్కర్లకు 6 వేల వేతనం ప్రకటించి అమలు చేయాలని సీఐటీయూ తాడేపల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శి వేముల దుర్గారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తాడేపల్లి పీఎస్‌సీ వద్ద జరిగిన ఆశ వర్కర్ల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఆశ కార్యకర్తలకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ అధ్యక్షుడు తాళ్ళూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆశ వర్కర్ల వేతన సాధన కోసం ఐక్య పోరాటాలు చేయాలన్నారు. అనంతరం ఏపీ ఆశ వర్కర్ల యూనియన్ (సీఐటీయూ) తాడేపల్లి మండల కమిటీని ఎన్నుకున్నారు.

నూతన కమిటీ అధ్యక్షురాలిగా శ్యామల..

ఏపీ ఆశ వర్కర్ల యూనియన్ (సీఐటీయూ) తాడేపల్లి మండల కమిటీ నూతన అధ్యక్షురాలిగా కోలంటి శ్యామల, ప్రధాన కార్యదర్శిగా కొప్పనాతి లక్ష్మి, ఉపాధ్యక్షురాలుగా జి.బేబి, సహాయ కార్యదర్శిగా ఎస్తేరు రాణి, కోశాధికారిగా వేముల రేణుకతో పాటు మొత్తం 13 మందితో కమిటీని ఎన్నుకున్నారు. ఆగస్టు 14న గుంటూరులో జరిగే గ్రామిక మహిళల రాష్ట్ర సదస్సుకు ఆశ వర్కర్లందరూ హాజరు కావాలని సమావేశంలో తీర్మానించారు.

మల్లేశ్వరాలయంలో భక్తులకు అన్నదానం



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బ్రాహ్మణ సేవా సమితి ప్రతినిధులు

మంగళగిరి: గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం అన్నదాన ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతి సోమవారం శివాలయంలో భక్తులకు ఉచిత అన్నదానం చేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళగిరి బ్రాహ్మణ సేవా సమితి సహాయ సహకారాలతో భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం పేదలకు, భిక్షువులకు పాదరక్షలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన ట్రస్టు ప్రతినిధులు దోకిపర్తి శ్రీనివాసరావు, మునగపాటి వెంకటేశ్వరరావు, గోలి గురుచంద్రరావు, అనంత ఫణికృష్ణ, బ్రాహ్మణ సేవా సమితి ప్రతినిధులు, అర్చకస్వాములు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ జిల్లా సంయుక్త కార్యదర్శిగా ఫణి



వాసా ఫణి

మంగళగిరి: యువజన కాంగ్రెస్ జిల్లా సంయుక్త కార్యదర్శిగా మంగళగిరి మండలం బేతపూడి గ్రామానికి చెందిన వాసా ఫణి నియమితులయ్యారు. ఈ మేరకు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కందా అమర్‌నాథ్ నుంచి నియామక ఉత్తర్వులు అందినట్టు ఫణి తెలిపారు. మంగళగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు క్షేత్రస్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోట సాంబశివరావు, నేతలు పులి సువర్ణరాజు, ఏలె హేమసుందరరావు, జొన్నలగడ్డ రామారావు, కుర్రా పున్నారావు, గోలి సాంబశివరావు తదితరులు ఫణికి అభినందనలు తెలిపారు.

ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్



పోలీసులు సీజ్ చేసిన ట్రాక్టర్

తాడేపల్లి: మండలంలోని చిర్రావూరు కృష్ణానది నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టరును తాడేపల్లి పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. ఇసుక తరలింపునకు సంబంధించి ఎటువంటి అధికారిక పత్రాలు లేకపోవడంతో పోలీసులు ట్రాక్టరును సీజ్ చేశారు. చిర్రావూరుకు చెందిన శివన్నారాయణ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పశు వైద్యానికి సుస్తీ

- నియోజకవర్గంలోని పశువైద్యశాలల్లో సమస్యలు తిష్ఠ
- నూతక్కి, ఆర్‌సీ పురంలో శిథిలావస్థకు చేరిన భవనాలు
- అపరిశుభ్ర వాతావరణంలో మంగళగిరి పశు వైద్యశాల
- దీర్ఘకాలంగా అటెండరు పోస్టులు ఖాళీ
- అరకొరగా మందుల సరఫరా



పశువైద్యశాల వెంబడి అపరిశుభ్ర వాతావరణం

నియోజకవర్గంలోని పశు వైద్యశాలలు సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నాయి. కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న భవనాలు, అరకొర మందులు, సిబ్బంది కొరత, అపరిశుభ్ర వాతావరణ పరిస్థితుల మధ్య పశు వైద్యశాలలు కునారిల్లుతున్నాయి. ఫలితంగా పశు వైద్యసేవలు అంతంతమాత్రంగానే అందుతున్నాయి.

మంగళగిరి: నియోజకవర్గ కేంద్రమైన మంగళగిరిలో నవులూరు రైల్వేగేటు వెంబడి ఉన్న ప్రాంతీయ పశువైద్యశాల, మండలంలోని కాజ, పెదవడ్లపూడి, నూతక్కి గ్రామాలలో మరో మూడు పశు వైద్యశాలలు వైద్యుల పర్యవేక్షణలో ఉన్నాయి. వీటికితోడు రామచంద్రాపురం, నీరుకొండ, కృష్ణాయపాలెం గ్రామాలలో కాంపౌండర్ల పర్యవేక్షణలో మరో మూడు గ్రామీణ పశు వైద్యశాలలు పని చేస్తున్నాయి. మండలంలో పశు వైద్యుల కొరత లేనప్పటికీ నాలుగు అటెండరు పోస్టులు ఎప్పటినుంచో ఖాళీగా ఉన్నాయి. మూడు మాసాలకొకసారి సరఫరా చేస్తున్న మందులు నెల్లరకు మించి సరిపోవడం లేదని సిబ్బంది పేర్కొంటున్నారు. ఇక పశు వైద్యశాలల భవనాల విషయానికొస్తే... నూతక్కి, రామచంద్రాపురంలోని పశు వైద్యశాలల తాలూకు భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. మంగళగిరిలోని ప్రాంతీయ పశువైద్యశాల భవనానికి తోడు పెదవడ్లపూడిలోని పశువుల ఆసుపత్రి భవనం శ్లాబులకు మరమ్మతులను నిర్వహించాల్సి ఉంది. మంగళగిరి పశు వైద్యశాల ఆవరణ బాగా పల్లంగా ఉండి బురదమయంగా ఉంది. దీనిని మెరక చేయించడంతో పాటు చుట్టూ ప్రహరీ పునర్నిర్మించాల్సి ఉంది. పశువైద్యశాలకు తూర్పు వైపు రహదారి పూర్తిగా బురదమయమైంది. దక్షిణం వైపు ప్రహరీ వెంబడి స్థానికులు చెత్తాచెదారం పడవేస్తుండడంతో మినీ డంపింగ్ కేంద్రం తయారవుతోంది. వాస్తవానికి ఈ ప్రాంతం నవులూరు పంచాయతీ పరిధిలోకి వస్తుంది. కానీ, పంచాయతీ అధికారులు ఈ ప్రాంత పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. జిల్లా పశువైద్య శాఖ ఉన్నతాధికారులు స్పందించి మంగళగిరి ప్రాంతంలోని పశు వైద్యశాలల్లో వసతులను మెరుగుపర్చాలని స్థానికులు కోరుతున్నారు.



అధ్వానంగా పశువైద్యశాల రోడ్డు

తట్టు, రూబెల్లాపై నూతక్కిలో అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న నూతక్కి పీహెచ్‌సీ సిబ్బంది

మంగళగిరి రూరల్: మండలంలోని నూతక్కి, పెదవడ్లపూడి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సోమవారం ఆరోగ్య సిబ్బంది తట్టు, రూబెల్లా వ్యాధులపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఆయా గ్రామాలలో ర్యాలీలను నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నూతక్కి పీహెచ్‌సీ డాక్టర్ మాధవీలత మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 ఏళ్ల వయసున్న పిల్లలందరికీ మీజిల్స్, రూబెల్లా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలన్నారు. రేపటి నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో ఉచితంగా టీకాలు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌వో కె.రత్నాకర్, వడ్లపూడిలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ ఊర్మిళాదేవి, ఆయుష్ డాక్టర్ రామానంద్, ఎంపీహెచ్‌ఈవో కె.ఎడ్విన్, లాజర్, సరళ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

వర్గీకరణపై అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లాలి

- ఎమ్మార్పీఎస్ నేతల డిమాండ్
- 11వ రోజుకు రిలే దీక్షలు



దీక్షలను ప్రారంభిస్తున్న టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు

మంగళగిరి టౌన్: ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సొసాటి కిరణ్ అన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 11వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు ప్రారంభించారు. దీక్షా శిబిరాన్ని సందర్శించిన పలువురు నేతలు మాట్లాడుతూ ఎన్నికల ముందు బీజేపీ, టీడీపీలు వర్గీకరణ చేస్తామని హామీని ఇచ్చి విస్మరించాయని, అధికారంలోకి వచ్చి మూడేళ్లయినా వర్గీకరణపై నోరు మెదపకపోవడం విచారకరమని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వర్గీకరణ అమలు కోసం అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకువెళ్లి కేంద్రంతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. నేతలు బొక్కా నరసింహారావు, వేమూరి మైనర్‌బాబు, మల్లవరపు నాగయ్య, నూతక్కి జోసెఫ్, కట్టెపోగు బాబూరావు, కలకోటి నాగేశ్వరరావు, కొండమల కుమార్, కట్టెపోగు రవి తదితరులు దీక్షలకు సంఘీభావం తెలిపారు.

సినిమా గైడ్

ఊర్వశి	మాయామహల్
గోపాలకృష్ణ	ఫిదా
వెంకటేశ్వర	గౌతమ్‌నంద
విజయ	వైశాఖం

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9985411231

చట్ట వ్యతిరేక చర్యలను సహించం

- రౌడీ షీటర్లకు డీఎస్పీ రామాంజనేయులు కౌన్సెలింగ్
- పిలిచినప్పుడు పోలీస్ స్టేషన్‌కు రావాలని ఆదేశం


రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న డీఎస్పీ

తాడేపల్లి టౌన్: తాడేపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలువురు రౌడీషీటర్లకు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో నార్త్‌జోన్ డీఎస్పీ రామాంజనేయులు కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో మెలగాలని, అసాంఘిక కార్యకలాపాలకు, చట్టవ్యతిరేక చర్యలకు, భూకబ్జాలకు పాల్పడితే సహించేది లేదన్నారు. దౌర్జన్యాలకు పాల్పడితే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. నిరంతరం పోలీస్ నిఘా ఉంటుందని, పోలీస్ వారు పిలిచినప్పుడు స్టేషన్‌కు రావాలని ఆయన సూచించారు. తాడేపల్లి ఎస్ఐ ప్రతాప్‌కుమార్ పాల్గొన్నారు.

మంగళగిరి రూరల్ స్టేషన్‌లో...

మంగళగిరి రూరల్: మంగళగిరి పట్టణ, రూరల్ పరిధిలోని రౌడీ షీటర్లకు నార్త్ సబ్‌డివిజన్ డీఎస్పీ గోగినేని రామాంజనేయులు రూరల్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. రౌడీషీటర్లు తమ నేర ప్రవృత్తిని మానుకోవాలని, సత్ప్రవర్తనతో కొనసాగితే పరిశీలించి రౌడీషీట్లను ఎత్తివేసేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. నేరాలకు పాల్పడితే సహించేదిలేదని, పీడీ యాక్టు నమోదు చేసి జిల్లా నుంచి బహిష్కరిస్తామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

రూ. 3 కోట్ల అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం

- ప్రశాంతంగా తాడేపల్లి పురపాలకవర్గ సమావేశం
- మొక్కల పంపిణీ అంశం వాయిదా
- పట్టణంలోని పలు వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

తాడేపల్లి టౌన్: పట్టణంలోని పలు వార్డులలో రూ. 3 కోట్ల వ్యయంతో అభివద్ధి పనులు చేపట్టేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో చైర్‌పర్సన్ కొయ్యగూర మహాలక్ష్మి అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో 14వ ఆర్థిక సంఘం నిధులు రూ. 2 కోట్లు, ఎస్‌సీఎస్పీ, సాధారణ నిధులు కోటి రూపాయల వ్యయంతో అవుట్‌ఫాల్ డ్రెయిన్లు, సీసీ రోడ్లు నిర్మించేందుకు ప్రాధాన్యం ఇచ్చారు. ఏపీ పట్టణ పచ్చదన సుందరీకరణ సంస్థ ఆదేశాల మేరకు రూ.5 లక్షల వ్యయంతో పట్టణంలో మొక్కలు నాటడంతో పాటు, పంపిణీ చేయాలని ఎజెండాలో పొందుపరిచిన అంశాన్ని కౌన్సిల్ సభ్యులు ఓలేటి రాము వ్యతిరేకించారు. మొక్కల విషయంలో ఖర్చు మినహా ఫలితం లేదని వ్యాఖ్యానించారు. గతంలో జియోట్యాగింగ్ ద్వారా పదివేల మొక్కలు పంపిణీ చేశారని, వాటి లెక్కలు చెప్పండంటూ అధికారులను సభ్యులు రాము, గోరేబాబులు నిలదీశారు. 18వ వార్డు టీడీపీ కౌన్సిలర్ నీలిమాదేవి కలుగజేసుకుని మొక్కలు పంపిణీతో అందరికి ఉపయోగమే సమర్థించాలని కోరారు. మొక్కల పంపిణీలో సంబంధిత వార్డు కౌన్సిలర్ల పర్యవేక్షణ ఉండే విధంగా నిర్ణయం తీసుకుంటామని చైర్‌పర్సన్ చెప్పగా, సదరు అంశాన్ని వాయిదా వేయాలని సభ్యులు కోరారు. నూతనంగా నిర్మిస్తున్న పురపాలక భవనంలో ఎలక్ట్రికల్ సామగ్రి కొనుగోలుకు రూ.21.5 లక్షలు, కౌన్సిల్ హాలులో సౌండ్ సిస్టమ్, ఫర్నీచర్, ఏసీల కొనుగోలకు రూ. 36 లక్షల టెండర్ ఆమోదంపై పలువురు కౌన్సిల్ సభ్యులు అభ్యంతరం తెలిపారు. ప్రతిపాదనలు తమకు అందచేయాలని ఏఈని కోరారు. 14వ ఆర్థిక సంఘం నిధులతో 8వ వార్డులో సీసీ డ్రెయిన్‌కు రూ.11 లక్షలు, 23వ వార్డులో సీసీ రోడ్డుకు రూ. 16 లక్షలు, 1వ వార్డులో మూడు సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.14 లక్షలు, 21వ వార్డులో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.14 లక్షలు, 2వ వార్డులో అవుట్‌ఫాల్ డ్రెయిన్ నిర్మాణానికి రూ.70 లక్షలు కేటాయింపులకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సమావేశంలో వైస్ చైర్మన్ డి.రామకృష్ణారెడ్డి, టీడీపీ ఫ్లోర్‌లీడర్ ఇట్టా భాస్కర్, ఏఈ కృష్ణారెడ్డి, ఆర్ఐ దుర్గారావు పాల్గొన్నారు.


సమావేశంలో అధికారులను ప్రశ్నిస్తున్న కౌన్సిల్ సభ్యులు

గరగపర్రు బాధితులకు అండగా ఉంటాం

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ


దాసరి భవన్‌లో సీపీఐ నేతలను కలిసిన గరగపర్రు దళిత మహిళలు

విజయవాడ సెంట్రల్ : గరగపర్రు బాధితులకు అండగా ఉంటామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ భరోసా ఇచ్చారు. హనుమాన్‌పేటలోని దాసరిభవన్‌లో సోమవారం గరగపర్రు బాధితులు సీపీఐ, కెవీపీఎస్, డీహెచ్‌పీఎస్ నేతల్ని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత దళితులకు న్యాయం జరిగి, సమస్య పరిష్కారమయ్యే వరకు వారి వెన్నంటే ఉండి, ఉద్యమిస్తామన్నారు. సాంఘిక బహిష్కరణ జరిగి నాలుగు నెల లు గడుస్తున్నా వారికి న్యాయం చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం వెలికి గురైన ప్రతి కుటుంబానికి లక్ష రూపాయల పరిహారం ఇవ్వాలని, గతంలో గరగపర్రు దళితులు సాగుచేసుకున్న భూములు వారికే తిరిగి కౌలుకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితుల్ని మంత్రులు పరామర్శించిన సందర్భంగా ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని, భూమిలేని ప్రతి దళిత కుటుంబానికి ప్రభుత్వమే ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూమి కొని ఇవ్వాలని, సంఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్, కార్యదర్శి కరవది సుబ్బారావు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, కెవీపీఎస్ నేతలు రామకృష్ణ, కె.లక్ష్మణరావు, శేఖర్, హరిప్రసాద్ పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లకు సన్నబియ్యం అందించాలి : ఏబీవీపీ

గుంటూరు(విద్య): జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లకు సన్నబియ్యం సరఫరా చేయాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ విడుదల చేయాలని ఏబీవీపీ నాయకులు శ్రీరామ్‌చిన్నా, లక్ష్మీ, గోపి ఆంజనేయులు, కోటి విజ్ఞప్తి చేశారు. సోమవారం కలెక్టర్ కోన శశిధర్‌కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్‌చార్జీలు పెంచాలని కోరారు. ప్రతినెలా మెడికల్ పరీక్షలు చేయించాలని విజ్ఞప్తి చేశారు. అనుమతి లేని ప్రైవేటు హాస్టళ్లను మూసివేయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమస్యలపై ప్రభుత్వానికి వినతి పత్రం అందజేసినట్లు వారు పేర్కొన్నారు.

దేశం కోసం తపించిన పింగళి

- భారతరత్న ఇవ్వాలంటూ వినతి
- రేపు జయంతి

కూచిపూడి : జాతీయ జెండా రూపకర్త, నిరంతర పరిశోధకుడు, కర్షక శాస్త్రవేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు, దేశభక్తుడు, బహుభాషా కోవిదుడు పింగళి వెంకయ్య. దేశం కోసం ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా భారతరత్న ఇవ్వాలని సర్వత్రా కోరుతున్నారు.

పింగళి జయంతిని ఆయన స్వగ్రామమైన భట్ల పెనుమర్రులో ఈనెల రెండో తేదీన నిర్వహించనున్నారు. జిల్లాలోని మొవ్వ మండలం భట్లపెనుమర్రు లో 1878 ఆగస్టు 2న ఆయన జన్మించారు. బాల్యం, ప్రాథమిక విద్యాభ్యాసం అక్కడే చేశారు. కొంతకాలం బందరు హిందూ హైస్కూల్‌లో విద్యనభ్యసించారు. అప్పటికే దేశభక్తి మెండుగా ఉన్న ఆయన యుద్ధం లో చేరాలనే కోరికతో 19వ ఏట ముంబాయి వెళ్లి సైన్యంలో చేరి దక్షిణ ఆఫ్రికాలోని బోయర్ యుద్ధం లో పాల్గొన్నారు. జాతీయ పరిశ్రమల్లో శిక్షణ పొందాలనే కోరికతో జపాన్ వెళ్లి అక్కడి భాష నేర్చుకుని అనర్గళంగా మాట్లాడుతుంటే అందరూ ఆయనను జపాన్ వెంకయ్యగా పిలిచేవారు. 1906లో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహాసభలకు హాజరై విషయ నిర్ణయాక సభ్యునిగా



ఎంపికయ్యారు. 1919లో బందరు ఓడరేవును పునరుద్ధరించాలనే ఆలోచనతో ఆంగ్లంలో ఓ పుస్తకం రాశారు. దాన్ని చదివిన నైజాం నవాబు ఆయన్ను పిలిచి కిషన్ ప్రసాద్ బహదూర్‌తో చర్చించారు. 1924 నుంచి 1944వరకు ఖనిజాన్వేషణపై దృష్టి మరల్చి వజ్రకరూరు, హంపీ ప్రాంతాల్లో వజ్రాలు దొరుకుతాయని, 1955లో వజ్రపు తల్లి అన్న గ్రంథం రాశారు. 1960వరకు ఖనిజ పరిశోధన సలహాదారుగా ఉన్నారు. 1917లో నేషనల్ కాంగ్రెస్ మహాసభలో వెంకయ్య ప్రేరణపై హోం రూల్ లీగ్ వారు జాతీయ పతాక సంఘం స్థాపించారు. దానికి అనుబంధంగా భారత జాతీయ పతాక ప్రచార సంఘాన్ని స్థాపించి జెండా అవసరాన్ని ప్రచారం చేశారు.

1921 మార్చి 31, ఏప్రిల్ 1 తేదీల్లో విజయవాడలో జరిగిన అఖిల భారత కాం గ్రెస్ మహాసభలకు మహాత్మాగాంధీ, లాలా లజపతిరాయ్, జవహర్‌లాల్ నెహ్రూ, రాజేంద్రప్రసాద్, సరోజినీ నాయుడు వంటి జాతీయ నేతలు హాజరై వెంకయ్యను కూడా ఆహ్వానించారు. ఆ సమయంలో మహాత్ముని కోరిక మేరకు మూడుగంటల వ్యవధిలో ఆయన జాతీయ పతాకాన్ని రూపొందించి గాంధీకి అందజేశారు. 1963 జూలై 4న అనారోగ్యంతో వెంకయ్య భట్లపెనుమర్రులో తుదిశ్వాస విడిచారు.

ఆర్టీఏ కార్యాలయం ఎదుట ఆటోడ్రైవర్ల ధర్నా

గుంటూరు (శ్యామలానగర్): వాహనాలపై భారీగా పెంచిన ఫీజులను, పెనాల్టీలను తగ్గిస్తూ రవాణా శాఖ అధికారులతో కూడిన కమిటీ చేసిన సిఫార్సులను ప్రభు త్వం వెంటనే ఆమోదించి, అమలు చేయాలని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి కె.నళినీకాంత్ డిమాండ్ చేశారు. గుంటూరు నగర ఆటోడ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమ వారం ఆర్టీఏ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భారీగా పెంచిన ఫీజులు, పెనాల్టీల పెంపుపై రవాణాశాఖ అధికారులతో రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేసిందని, ఆ కమిటీ ఫీజులను, పెనాల్టీలను తగ్గిస్తూ సిఫార్సులు చేసిందని తెలిపారు. ప్రభుత్వం సత్వరమే కమిటీ చేసిన సిఫార్సులను ఆమోదించి డ్రైవర్లకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం రోడ్డు రవాణ శాఖ జిల్లా అధికారి రామ స్వామికి వినతిపత్రం అందించారు. నగర ఆటోడ్రైవర్స్ యూనియన్ నాయకులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

కొడుకే గెంటేస్తే బతికేదెలా?

- కని, పెంచినందుకు కాటేస్తున్నారు
- న్యాయం చేయాలంటూ పోలీసు కార్యాలయాన్ని ఆశ్రయించిన వృద్ధులు
- వృద్ధుల చెంతకే వచ్చిన రూరల్ ఎస్పీ
- ఫిర్యాదుల స్వీకరణ, చర్యలకు ఆదేశం





వృద్ధుల వద్దకు వచ్చి ఫిర్యాదులు తీసుకుంటున్న రూరల్ ఎస్పీ అప్పలనాయుడు. తన గోడు వెళ్ళబోసుకుంటున్న వృద్ధుడు

గుంటూరు: రూరల్ జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన వృద్ధ దంపతులు తమకు న్యాయం చేయాలంటూ సోమవారం రూరల్ ఎస్పీని ఆశ్రయించారు. పెద్ద సంఖ్యలో వృద్ధులు రూరల్ ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. వారు మెట్లు ఎక్కి రావడం ఇబ్బంది అవుతుందని భావించి వారందరినీ కిందనే కూర్చోబెట్టి రూరల్ ఎస్పీ సీహెచ్ వెంకట అప్పలనాయుడు వారి వద్దకు వచ్చారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నేరుగా ఎస్పీ తమ వద్దకు రావడంతో బాధితులు హర్షం వ్యక్తం చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.

ఆస్తి కోసం కొడుకు వేధిస్తున్నాడు
- నాగేశ్వరరావు, సీతారావమ్మ, అరవపల్లి

ఆస్తి కోసం తమను రెండో కుమారుడు శివకాకాని వేధిస్తున్నాడని రేపల్లె మండలం చిన్న అరవపల్లి గ్రామానికి చెందిన నాగిశెట్టి నాగేశ్వరరావు, సీతారావమ్మ దంపతులు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. అదేమిటని అడిగిన పెద్ద కుమారుడిపై కత్తితో దాడి చేశాడన్నారు. తమను పొలంలోకి కూడా వెళ్ళనివ్వడం లేదని వాపోయారు. తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

కొడుకు తరిమేస్తే అడుక్కు తింటున్నా
-పులుసు పెద్దిరెడ్డి, పాల్వాయి

ఒక్కగానొక్క కుమారుడు తనను ఇంటి నుంచి గెంటేయడంతో భిక్షాటన చేసుకుని బతుకుతున్నానని రెంటచింతల మండలం పాల్వాయికి చెందిన పులుసు పెద్దిరెడ్డి రూరల్ ఎస్పీ ఎదుట వాపోయారు. తన కుమారుడు లింగారెడ్డి ఆర్థిక లావాదేవీల దృష్ట్యా తనను ఇంటి నుంచి తరిమివేశాడన్నారు. తాను రెంటచింతలలో బిచ్చమెత్తుకుని బతుకుతున్నానని, తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు.

కనికరం లేకుండా గెంటేశాడు
- కూసంపూడి సరస్వతి, అలకాపురం

కన్న కొడుకే తనను, దివ్యాంగురాలైన తన కూతురిని ఇంటి నుంచి గెంటి వేసి తాళాలు వేసుకున్నాడని పిట్టలవానిపాలెం మండలం అలకాపురానికి చెందిన కూసంపూడి సరస్వతి ఫిర్యాదు చేశారు. భర్త లేడనీ, పోలియోతో బాధపడుతున్న తన కుమార్తె హరికుమారితో కలిసి తాను జీవనం సాగిస్తున్నా న్నారు. పెద్ద కుమారుడు నాగరాజు తమ ఇద్దరినీ ఇంటి నుంచి గెంటి తాళం వేసుకున్నాడన్నారు. రెండో కుమారుడు చూస్తుంటే అతడిని కూడా రానివ్వడం లేదన్నారు. ఇద్దరు కుమారులకు చెరో 12 ఎకరాల పొలం పంపిణీ చేశానని తెలిపారు. తన పేరుతో ఇల్లు, ఏడెకరాల పొలం ఉందన్నారు. పోలియో వ్యాధి గ్రస్తురాలైన హరికుమారిని తాను చూసుకుంటుండగా ఈ ఆస్తిని ఆమె పేరుతో పెడతానని భావించి తామిద్దరినీ రోడ్డుపాలు చేశాడన్నారు.

పొలంలోకి వెళ్ళనివ్వడం లేదు
- కోటేశ్వరరావు, పద్మ

మొదటి భార్య పిల్లలు ఇంటి అద్దెలు వసూలు చేసుకోవడమేకాక తమన పొలంలోకి రానివ్వడం లేదని దాచేపల్లికి చెందిన ఉప్పు కోటేశ్వరరావు, పద్మ దంపతులు రూరల్ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. మొదటి భార్య చనిపోవడంతో రెండో పెళ్ళి చేసుకున్నట్లు కోటేశ్వరరావు తెలిపారు. ఈ క్రమంలో తమకు రూ.5 లక్షలు అప్పులు ఉన్నాయని, వాటిని తీర్చనివ్వకుండా తమ ఆస్తులు కాజేసేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు.

మనువడే గెంటేస్తున్నాడు
- మోదుగుల సీతారావమ్మ

చేరదీసినందుకు తన రెండోకుమార్తె కొడుకు వంగా రామిరెడ్డి తన ఆస్తి కాజేసి తనను ఇంటి నుంచి గెంటివేసే ప్రయత్నం చేస్తున్నాడని తుళ్ళూరు మండలం పెదపరిమికి చెందిన మోదుగుల సీతారావమ్మ రూరల్ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. తనకు ఇరువురు కుమారులు కాగా ఎవరి ఆస్తులు వారికి పంపిణీ చేసినట్లు తెలిపారు. రెండో కుమార్తె కొడుకు వంగా రామిరెడ్డి అప్పులపాలై ఇబ్బంది పడుతుంటే తాను చేరదీసి ఇంటికి తీసుకొచ్చి చూసుకున్నానన్నారు. తన పేరుతో ఉన్న 60 సెంట్ల పొలాన్ని తన తదనంతరం అని చెప్పి నేరుగా తన పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని సీతారావమ్మ పేర్కొన్నారు. అంతేకాక తన అకౌంట్‌లో ఉన్న రూ.5 లక్షలను ఏటీఎం కార్డు ద్వారా డ్రా చేసుకుని తనను ఇంటి నుంచి గెంటి వేసేందుకు ప్రయత్నిస్తున్నాడని వాపోయారు. ప్రతి రోజూ తనను తిడుతూ, కొడుతూ ఇబ్బంది పెడుతున్నాడని ఆవేదన వెళ్లబుచ్చారు. తనకు న్యాయం చేయాలనీ రూరల్ ఎస్పీని వేడుకున్నారు.

యార్డు అభివృద్ధిలో అధికారులదే కీలక పాత్ర

● మిర్చి యార్డు చైర్మన్ మన్నవ



పదవీ విరమణ చేస్తున్న తాడిబోయిన బాబురావును సత్కరిస్తున్న మన్నవ

ఆంధ్రజ్యోతి, గుంటూరు: యార్డు అభివృద్ధిలో అధికారులదే కీలక పాత్ర గుంటూరు మిర్చి యార్డు చైర్మన్ మన్నవ సుబ్బారావు పేర్కొన్నారు. మార్కెటింగ్ శాఖ జేఎంఎస్ తాడిబోయిన బాబురావు పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 4 దశాబ్దాలుగా మార్కెటింగ్ శాఖలో పనిచేసిన సౌమ్యుడు బాబురావు అని కొనియాడారు. యార్డులో అనేక సంస్కరణలు, మార్పులు తీసుకురావటానికి ఉద్యోగులపై కొంత ఒత్తిడి తెచ్చామని... ఉద్యోగులు అర్థం చేసుకుని అండగా నిలబడ్డారని కొనియాడారు. ఈ కార్యక్రమానికి యార్డు కార్యదర్శి ఎం. దివాకర్ అధ్యక్షత వహించగా రాష్ట్ర మార్కెటింగ్ శాఖ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు భాస్కరెడ్డి, తిరువూరు మాజీ శాసనసభ్యుడు స్వామిదాసు, యార్డు వైస్ చైర్మన్ కొత్తూరి వెంకట్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

వైసీపీ నాయకులకు మతిభ్రమించింది

● టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కనపర్తి వ్యాఖ్య

ఆంధ్రజ్యోతి, గుంటూరు: నానాటికీ దిగజారిపోతున్న వైసీపీ పరిస్థితి చూసి ఆ పార్టీ నాయకులకు మతిభ్రమించిందని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కనపర్తి శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన గుంటూరులో మాట్లాడుతూ ఉద్యోగుల వయో పరిమితిపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉద్యోగ సంఘ నాయకులు అశోక్‌బాబు, బొప్పరాజు వెంకటేశ్వర్లు స్పష్టత ఇచ్చినా ఉద్యోగులను రెచ్చగొడుతూ వారిలో అభద్రతాభావాన్ని కలగించటానికి వైసీపీ ప్రయత్నించటం సిగ్గు చేటన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఉద్యోగులకు 40 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చింది, రిటైర్మెంట్ వయసు 60 ఏళ్లకు పెంచింది ఒక్క టీడీపీ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. అసంఘటిత కార్మికులు సహజ మరణానికి గురైతే వారి కుటుంబానికి రెండు లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారనీ, త్వరలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ప్రభుత్వం ఇవ్వనుందనీ కనపర్తి తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను రెచ్చగొడుతూ రాజకీయ లబ్ధి పొందాలనుకోవటం వైసీపీ నాయకుల అవివేకమని, ఇది ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమం టీడీపీతోనే సాధ్యం



శిక్షణ శిబిరం ప్రారంభానికి ముందు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న రాజామాస్టారు

ఆంధ్రజ్యోతి, గుంటూరు: రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాసరి రాజా మాస్టారు చెప్పారు. సోమవారం గుంటూరులో టీడీపీ రాష్ట్రస్థాయి నాయకత్వ శిక్షణా శిబిరం 7వ బ్యాచ్ ప్రారంభమైంది. ఈ సందర్భగా రాజా మాస్టారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీల అభివృద్ధికి 10 బీసీ ఫెడరేషన్ల ఏర్పాటు చేయడంతో పాటు, బడ్జెట్‌లో దాదాపు రూ.200 కోట్లు కేటాయించిందని తెలిపారు. ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం, ఎన్టీఆర్ విదేశీ విద్య దీవెన తదితర పథకాల ద్వారా ఉన్నత విద్య అభ్యసించే వారికీ ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. మైనారిటీల కోసం హజ్ భవనాల నిర్మాణం, చేనేతలకు రుణమాఫీ వంటి ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని చెప్పారు. శిక్షణా శిబిరానికి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ, మండల స్థాయి నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కందుకూరు జడ్పీటీసీ కంచర్ల శ్రీకాంత్, కోఆర్డినేటర్ కాకర్ల మల్లికార్జున్, శిక్షకులు పసుపులేటి పాపారావు, కృష్ణ భరత్, జే. చైతన్యలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్

- నేడు లాంగ్వేజ్ పండిట్స్, పీడీలకు కౌన్సెలింగ్
- సీరియల్ నంబర్ 1801 నుంచి 2600 వరకు



కౌన్సెలింగ్‌ను పరిశీలిస్తున్న ఆర్జేడీ శ్రీనివాసులురెడ్డి

గుంటూరు(విద్య): ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్ కొనసాగుతోంది.పాత బస్టాండు వద్ద ఉన్న పరీక్షా భవన్‌లో సోమవారం సీరియల్ నంబర్ 1000 నుంచి 1800 వరకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆయా క్యాడర్స్‌లో దాదాపు వెయ్యి మంది ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు కౌన్సెలింగ్‌కు హాజరయ్యారు.

నేడు భాషా ఉపాధ్యాయులకు...

ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్ భాగంగా నేడు ఎస్‌జీటీ (సెకండరీ గ్రేడ్ టీచర్స్) క్యాడర్ లోఉన్న బాషా ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ (సీరియల్ నం. 1801 నుంచి 2600) నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జ్ డీఈవో ఎన్ రఘుకుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఎస్‌జీటీ తెలుగు, ఉర్దూ, హెడ్మాస్టర్స్ హెడ్‌హక్ ప్రమోటీలకు, స్కూల్ అసిస్టెంట్, తెలుగు, హిందీ, ఉర్దూ, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఉదయం 9 గంటలకు ఆయా క్యాడర్ల ఉపాధ్యాయులు కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని సూచించారు. ఫ్రిఫరెన్షియల్ కేటగిరీ ఉపాధ్యాయులు అవసరమైన సర్టిఫికెట్లు తీసుకుని రావాలని సూచించారు. కౌన్సెలింగ్‌ను ఆర్జేడీ కెవి శ్రీనివాసులురెడ్డి, ఇన్‌చార్జ్ డీఈవో రఘుకుమార్, డిప్యూటీ డీఈవో పిల్ల రమేష్ పర్యవేక్షించారు.

ఆంధ్రజ్యోతి 7 రాజధాని

నిన్న పంటపొలం.. నేడు ప్రఖ్యాత విద్యాకేంద్రం!

అమరావతిలో తరగతులు ప్రారంభించిన 'విట్'




విట్ యూనివర్సిటీ అమరావతి క్యాంపస్‌లో జరుగుతున్న తరగతులు

(ఆంధ్రజ్యోతి, అమరావతి)

అవి నిన్నమొన్నటి వరకూ పంటభూములు.. మరి నేడో!? విజ్ఞానకాంతులు వెదజల్లే ప్రఖ్యాత విశ్వవిద్యాలయానికి నెలవులు! ప్రజా రాజధానిగా రూపొందుతున్న అమరావతిలోని ఐనవోలు వద్ద నిర్మాణంలో ఉన్న విట్ యూనివర్సిటీ క్యాంపస్‌లో కొద్ది రోజుల క్రితమే తరగతులు ప్రారంభమై, నవ్యాంధ్రప్రదేశ్ రాజధానిలో విద్యాబోధన మొదలుపెట్టిన తొట్టతొలి ప్రైవేట్ విశ్వవిద్యాలయంగా నిలిచింది. తమిళనాడులోని వెల్లూరు ప్రధాన కేంద్రంగా, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో తన క్యాంపస్‌లను కలిగి ఉన్న ఈ విఖ్యాత యూనివర్సిటీ తరగతుల ప్రారంభంతో అమరావతిలో విద్యాపరిమళాలు గుబాళించడం మొదలైంది!

అమరావతిని ప్రపంచంలోనే పేరొందిన విద్యాకేంద్రంగా మలచాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాన్ని సాకారం చేసే క్రమంలో భాగంగా అందులో దేశ, విదేశాలకు చెందిన పలు సుప్రసిద్ధ యూనివర్సిటీలు, విద్యాసంస్థలు తమ క్యాంపస్‌లను నెలకొల్పేందుకు ముందుకు వస్తున్నాయి. అయితే మిగిలిన అన్ని ప్రైవేట్ విశ్వవిద్యాలయాల కంటే ముందుగా విట్, ఎస్.ఆర్.ఎం. యూనివర్సిటీలు తమ క్యాంపస్‌లను చకచకా నిర్మింపజేస్తూ, ఈ విద్యాసంవత్సరం నుంచే వాటిల్లో తరగతుల ప్రారంభానికి చర్యలు తీసుకున్నాయి. ఇప్పటికే లాంఛనప్రాయంగా ప్రారంభోత్సవం జరుపుకున్న ఎస్.ఆర్.ఎం.లో తరగతులు ఆగస్టులో మొదలవబోతుండగా, విట్ తరగతులు మాత్రం గత వారంలో ప్రారంభమయ్యాయి. విట్ క్యాంపస్ ప్రారంభోత్సవాన్ని ఈ ఏడాది సెప్టెంబరులో నిర్వహించనున్నట్లు ఆ యూనివర్సిటీ వర్గాల ద్వారా తెలిసింది.

ఇంజినీరింగ్‌లో 670 మంది.. పీహెచ్‌డీలో 30 మంది..!

రాజధానిలోని వెలగపూడి తాత్కాలిక సచివాలయ సముదాయానికి సుమారు 2 కిలోమీటర్ల దూరంలో ఐనవోలు శివార్లలో నిర్మాణం జరుపుకుంటున్న విట్ ఏపీ విశ్వవిద్యాలయంలో తరగతుల ప్రారంభంతో ఆ ప్రాంతం విద్యార్థినీ విద్యార్థులతో కళకళలాడుతోంది. రెండేళ్ల క్రితం వరకూ పంటలతో కనిపించిన భూముల్లో అతి స్వల్పకాలంలోనే రూపుదిద్దుకుంటున్న ఈ విద్యాలయం పలువురి దృష్టిని విశేషంగా ఆకర్షిస్తోంది.

విట్ అమరావతి క్యాంపస్‌లో తొలి విద్యా సంవత్సరంలో ఇంజినీరింగ్‌లో 670 మంది ప్రవేశాలు పొందగా, పీహెచ్‌డీలో 30 మంది చేరారు. బీటెక్‌లో సీఎస్ఈ, ఈసీఈ, ఈఈఈ, మెకానికల్, డేటా అనలిటిక్స్ స్పెషలైజేషన్‌తో సీఎస్ఈ, నెట్‌వర్క్ సెక్యూరిటీ స్పెషలైజేషన్‌తో సీఎస్ఈ, 5 సంవత్సరాల ఇంటెగ్రేటెడ్ ఎంటెక్ సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్‌తోపాటు ఇంజినీరింగ్, సైన్స్, హ్యూమానిటీస్, మేనేజ్‌మెంట్ విభాగాల్లో పీహెచ్‌డీ కోర్సులను ప్రస్తుతం ప్రారంభించారు. తమ క్యాంపస్‌లో చదువుతున్న డే స్కాలర్లతోపాటు గుంటూరులోని వసతిగృహాల్లో ఉండే విద్యార్థుల సౌకర్యార్థం విజయవాడ, గుంటూరుల నుంచి 16 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు విట్ ఏపీ రిజిస్ట్రార్ డాక్టర్ సీఎల్వీ శివకుమార్ తెలిపారు. అత్యాధునిక తరగతి గదులతోపాటు అంతర్జాతీయ ప్రమాణాలున్న విద్యను సముపార్జించేందుకు విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులనూ తమ క్యాంపస్‌లో కల్పిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి చేతులమీదుగా సెప్టెంబరులో క్యాంపస్‌ను ప్రారంభింపజేసేందుకు విట్ ఏపీ ఛాన్సలర్ డాక్టర్ జి.విశ్వనాథన్ ఆధ్వర్యంలో సన్నాహాలు జరుగుతున్నాయన్నారు.

నవ్యాంధ్ర అభ్యున్నతికి 'నాటా'

- అమరావతిలో పరిశ్రమల స్థాపనకు ఆస్ట్రేలియాలోని ప్రవాసాంధ్రులు సుముఖం
- ఏపీ ఎన్ఆర్‌టీతో చర్చలు
- ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో త్వరలో భేటీ
- వెల్లడించిన నాటా ఆస్ట్రేలియా అధ్యక్షుడు డాక్టర్ తిపిర్నేని ప్రసాద్



నవ్యాంధ్ర తెలుగు అసోసియేషన్ కార్యవర్గ సభ్యులతో ప్రొఫెషనల్ ఫైనాన్షియల్ ప్లానర్ ఇమ్రాన్ అమ్జాద్

నాటా లోగో

ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్ : ఆస్ట్రేలియాలో నివసిస్తున్న తెలుగు విద్యార్థులు, వృత్తి నిపుణుల సమస్యల పరిష్కారానికి నవ్యాంధ్ర తెలుగు అసోసియేషన్(నాటా) గత రెండేళ్లుగా పని చేస్తోంది. ఆస్ట్రేలియా రాజధాని కాన్‌బెర్రా కేంద్రంగా పనిచేసే ఈ సంస్థ అక్కడి తెలుగు వారికి ఇండియన్ హై కమిషన్(ఇండియన్ ఎంబసీ)కి వారధిగా ఉంటోంది. కాన్‌బెర్రాలో మే, 2015లో ప్రారంభమైన ఈ సంస్థ ప్రస్తుతం ఆస్ట్రేలియాలోని ప్రముఖ నగరాలైన మెల్‌బోర్న్, పెర్త్, అడిలైడ్, డార్విన్, హోబర్ట్‌లలో గత ఏడాది తన అనుబంధ సంస్థలను ఏర్పాటు చేసుకుంది. ఆస్ట్రేలియాలో సుమారు ఐదు లక్షలమంది భారతీయ సంతతికి చెందిన వారు ఉంటే వారిలో 1.5 లక్షల మంది ఒక్క నవ్యాంధ్ర నుంచే ఉన్నారని సంస్థ అధ్యక్షుడు తిపిర్నేని ప్రసాద్ ఆంధ్రజ్యోతితో ఫోన్‌లో మాట్లాడుతూ తెలిపారు. గత మూడేళ్లుగా ఉగాది సంబరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఏపీ ఎన్ఆర్‌టీ అధ్యక్షుడు వేమూరి రవి కుమార్ ఆధ్వర్యంలో నవ్యాంధ్రలో పారిశ్రామికాభివృద్ధికి ఆస్ట్రేలియాలో స్థిరపడిన ప్రవాసాంధ్రులతో ప్రత్యేక డ్రైవ్‌లు ఏర్పాటు చేశామని వివరించారు. అమరావతిలో పరిశ్రమల స్థాపనకు త్వరలో సీఎం చంద్రబాబునాయుడు సమక్షంలో ఎంవోయులు కుదుర్చుకుని పెట్టుబడులు పెట్టనున్నట్లు వెల్లడించారు. ఫేస్‌బుక్, వాట్సాప్‌ల ద్వారా తమను సంప్రదించిన తెలుగు వారి బాగోగులకు తమ సంస్థ బాధ్యత వహిస్తోందని తెలిపారు.

ఆస్ట్రేలియాలోని తెలుగువారికి ఆర్థిక సలహాలు

ఈ క్రమంలోనే నవ్యాంధ్ర తెలుగు అసోసియేషన్ జాతీయ కార్యవర్గం ఆధ్వర్యంలో ఆస్ట్రేలియా రాజధాని కాన్‌బెర్రా నగరంలోని గుంగాలిన్ లైబ్రరీ కాన్ఫెరెన్స్ హాల్‌లో ప్రొఫెషనల్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ నిపుణులతో సోమవారం ఆర్థిక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియాలోని ప్రముఖ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సంస్థ ఫ్రీడమ్ ఫైనాన్స్‌కు చెందిన ప్రొఫెషనల్ ఫైనాన్షియల్ ప్లానర్ ఇమ్రాన్ అమ్జాద్ మాట్లాడుతూ ఆస్ట్రేలియాలో కాస్ట్‌ఆఫ్ లివింగ్ పెరిగిన వైనాన్ని గణాంకాలతో కళ్లకు కట్టారు. భవిష్యత్తు అవసరాలకు డబ్బును పొదుపు చేసుకునే మార్గాలను విశదీకరించారు. నాటా సభ్యులకు రాయితీపై తన సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఎ.ఎన్.జ్ మార్ట్గేజ్ లెండర్ సంస్థకు చెందిన సైరా ఫరాజ్ మాట్లాడుతూ మార్ట్గేజ్ రుణాలపై రాయితీ పథకాలపై నాటా సభ్యులకు అవగాహన కల్పించారు. రెడ్‌బ్రిక్ ప్రాపర్టీ గ్రూప్‌కు చెందిన నిపుణులు నళిన్ రత్నాయకే, అనిష్ సెబాస్టియన్‌లు మట్లాడుతూ ఆస్ట్రేలియాలో ఆస్తుల అమ్మకాలు, కొనుగోళ్లపై అవగాహన కల్పించారు. నాటా సభ్యులకు రాయితీలతో కూడిన సేవలు అందిచండానికి తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. నాటా అధ్యక్షుడు తిపిర్నేని ప్రసాద్ అధ్యక్షోపన్యాసం చేస్తూ ఆస్ట్రేలియాలో తెలుగు వారినందరినీ ఒకతాటి మీదకు తీసుకువచ్చామని, వారి ఆర్థిక, సామాజిక భద్రతకు తాము పనిచేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాటా ఉపాధ్యక్షురాలు శిరీష.పి, నాటా కార్యదర్శి కొమ్మన కళ్యాణ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు అనిల్‌కుమార్ కొర్నెపాటి తదితరులు పాల్గొన్నారు.

లాం నుంచే పాలన

- అగ్రి వర్సిటీ.. గుంటూరు నుంచి లాంకు తరలింపు



ఆంధ్రజ్యోతి, అమరావతి: ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ పరిపాలన విభాగం లాంలో కొలువు తీరుతోంది. ప్రస్తుతం గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డులోని పరిపాలన విభాగాన్ని లాంఫాంలో కొత్తగా నిర్మించిన ఫ్యాకల్టీ భవనంలోకి తరలిస్తున్నారు. గురువారం నుంచి లాంలోనే పాలన అందించాలని వర్సిటీ అధికారులు నిర్ణయించారు. తొలి విడతగా వీసీ, రిజిస్ట్రార్‌తో పాటు పది మంది ముఖ్య అధికారులు లాంలోని ఫ్యాకల్టీ భవనంలోకి తరలివెళ్లనున్నారు. ఇందుకోసం లాంలోని ఫ్యాకల్టీ భవనంలో ఏర్పాట్లు చేస్తున్నారు. వీసీ, రిజిస్ట్రార్ ఛాంబర్లు, కాన్ఫరెన్స్ హాలులో ఫర్నిచర్ సిద్ధం చేశారు. వీసీ, రిజిస్ట్రార్‌తో పాటు డీన్ ఆఫ్ అగ్రికల్చర్, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్‌టెక్షన్, కంప్ట్రోలర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, డీన్ ఆఫ్ పీజీ స్టడీస్, పాలిటెక్నిక్ కోఆర్డినేటర్, డీన్ కమ్యూనిటీ సైన్స్, డైరెక్టర్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎఫైర్స్ ఆయా విభాగాలు తొలివిడత లాంకు తరలిస్తున్నారు. తర్వాత ఇతర విభాగాలను తరలించనున్నట్లు చెప్తున్నారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని వర్సిటీ ప్రధాన కార్యాలయం, పరిపాలన విభాగాలను 2015 ఫిబ్రవరిలో గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డులోని విజయదుర్గా అపార్ట్‌మెంట్‌కు తరలించారు. ఏపీలో వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థాపనకు రాజధాని సమీపంలోని లాంఫాంలో దాదాపు 900 ఎకరాలు సిద్ధం చేశారు. లాంలో వర్సిటీ నిర్మాణానికి 2015 నవంబరులో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి రాధామోహన్‌సింగ్ శంకుస్థాపన చేశారు. జాతీయ ప్రయోజనాలతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించతలపెట్టిన ఈ విశ్వవిద్యాలయ మాస్టర్ ప్లాన్ రాకలో జాప్యం వల్ల పనులు చేపట్టలేదు. ముందుగా 2016లో ఫ్యాకల్టీ భవనాన్ని నిర్మించారు. ఇప్పుడు ఇందులోనే వర్సిటీ పరిపాలన యంత్రాంగం కొలువు తీరుతోంది.

పెచ్చుమీరుతున్న ఆర్ఎస్ఎస్ దాడులు

- బీజేపీ, ఆర్ఎస్ఎస్ కాళ్లపై పడిన అధికార, ప్రతిపక్షాలు
- గుజరాత్ కేంద్రంగా దేశంలో రెచ్చిపోతున్న మాఫియాలు
- జిల్లాకు చేరుకున్న ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ లాంగ్ మార్చ్
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీపీఐ నారాయణ



లాంగ్ మార్చ్ సందర్భంగా గుంటూరు నగరంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ కార్యకర్తల ర్యాలీ



మాట్లాడుతున్న సీపీఐ నారాయణ



చిలకలూరిపేటలో ప్రసంగిస్తున్న అపరంజిత్

గుంటూరు (సంగడిగుంట): తెలుగు రాష్ట్రాల్లో అధికార, ప్రతిపక్షాలు సిగ్గువిడిచి కాషాయీకరణ కాళ్లపై పడ్డాయని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ విమర్శించారు. కేరళ వంటి చిన్న రాష్ట్రంలో జరిగిన ఒక్క సంఘటనకే కేంద్ర హోం మంత్రి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారని, దేశంలో భజరంగ్‌దళ్, ఆర్ఎస్ఎస్ నాయకులు రోజు చేసే దాడులకు కేంద్రం ఎందుకు స్పందించడం లేదన్నారు. జూలై 15వ తేదీ కన్యాకుమారి నుంచి ప్రారంభమైన ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ లాంగ్‌మార్చ్ సోమవారం జిల్లాకు చేరుకుంది. ఈ సందర్భంగా గుంటూరు మహిమా గార్డెన్స్‌లో ఏర్పాటుచేసిన సభలో నారాయణ ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. గుజరాత్ కేంద్రంగా ఆర్థిక దోపిడీ జరుగుతోందన్నారు. డ్రగ్స్ మాఫియాలు దేశంపై దాడి చేస్తున్నాయన్నారు. రాజ్యాంగబద్ధమైన రెండు అత్యున్నత పదవులు ఆర్ఎస్ఎస్ నాయకులు చేపట్టటంతో లౌకికవ్యవస్థకే ప్రమాదం ఏర్పడిందన్నారు. గుజరాత్‌కు చెందిన మాంసం ఎగుమతిదారులు డబ్బులిస్తే అడ్డంకులు చెప్పడం లేదని, ఇవ్వనివారిపై కేసులు నమోదు చేస్తున్నారన్నారు.

పవన్ సీఎంను కలిస్తే అభ్యంతరం ఏముంది..

జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌ను కలవడం తమకు అభ్యంతరం లేదన్నారు. కేవలం ప్రజా సమస్యలపై ముఖ్యమంత్రిని ఎవరైనా కలవవచ్చుని, తాము కూడా చాలాసార్లు కలిశామన్నారు. వెంకయ్యనాయుడికి శేషజీవితం ప్రశాంతంగా గడుపుకొనేందుకు ఉపరాష్ట్రపతి పదవిని ఇచ్చారన్నారు. కేటీఆర్, లోకేష్‌లు కొత్త బిచ్చగాళ్ల మాదిరిగా వ్యవహరిస్తున్నారన్నారు.

ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు కావాలి ..

ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు కావాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి విశ్వజిత్ అన్నారు. ఇప్పటికే ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగాలు కుదించుపోతుండగా ప్రైవేటు రంగంలో అవకాశాలు రాక ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు నిరాశలో మునిగిపోతున్నారన్నారు. ర్యాలీ గుంటూరు చేరిన సందర్భంగా స్థానిక సీపీఐ నేతలు జంగాల అజయ్‌కుమార్, కోటా మాల్యాద్రి, ప్రజానాట్య మండలి సభ్యులు స్వాగతం పలికి చుట్టుగుంట సెంటర్ నుంచి మహిమా గార్డెన్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, జేఎన్‌యూ విద్యార్థి నాయకురాలు అఫాయిసా, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యను ప్రాథమిక హక్కుగా చట్టబద్ధం చేయాలి : అపరంజిత్ రాజా

చిలకలూరిపేట అర్బన్ : ఎల్‌కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తూ విద్యను ప్రాథమిక హక్కుగా ప్రభుత్వం చట్టబద్ధం చేయాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ నాయకురాలు అపరంజిత్‌రాజా డిమాండ్ చేశారు. లాంగ్‌మార్చ్ చిలకలూరిపేటకు చేరిన సందర్భంగా మాట్లాడుతూ స్వదేశీ విద్యాలయాలను బలోపేతం చేయడంతోపాటు పరిశోధన రంగానికి నిధులు కేటాయించాలన్నారు. ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శి తిరుమలైరామన్, ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు వలిఉల్లాఖాద్రి ప్రసంగించారు. లాంగ్‌మార్చ్‌కు వచ్చిన జాతీయ నాయకులను చిలకలూరిపేట ఏఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి షేక్ సుభాని సత్కరించారు. రాష్ట్ర కార్యదర్శి లెనిన్, అఫ్సర్, సీపీఐ నాయకులు సీఆర్ మోహన్, వెంకటేశ్వరరావు, రామారావు, రామసుబ్బాయమ్మ, నిర్మల పాల్గొన్నారు.

సచివాలయం ఉద్యోగుల కోసం.. నేడు, రేపు ఉచిత వైద్య శిబిరం

ఆంధ్రజ్యోతి, అమరావతి: సచివాలయ ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఆగస్టు 1, 2 తేదీల్లో రెండు రోజులపాటు వెలగపూడి సచివాలయంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వైద్యారోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏపీ సెక్రటేరియట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళ, బుధవారాల్లో (ఈనెల ఒకటి, రెండు తేదీల్లో) ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నారన్నారు. కార్డియాలజీ, గైనకాలజీ, యూరాలజీ, థైరాయిడ్ సమస్యలపై ఈ వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. విజయవాడకు చెందిన ఆంధ్రా హాస్పిటల్స్ సౌజన్యంతో నిర్వహించనున్న ఈ వైద్య శిబిరాన్ని సచివాలయంలోని మూడో బ్లాక్‌లో ఉన్న ఉద్యోగుల అసోసియేషన్ హాలులో మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సదవకాశాన్ని ఉద్యోగులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

సీఆర్‌డీఏ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

ఆంధ్రజ్యోతి, అమరావతి: విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయ కమ్యూనికేషన్స్ విభాగంలో నూతనంగా భర్తీ చేయనున్న మేనేజర్ (మీడియా రిలేషన్స్), వెబ్ డిజైనర్ పోస్టుల కోసం సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఉద్యోగాల కోసం వరుసగా 8, 9 మంది చొప్పున హాజరయ్యారు. వీరిని సీఆర్డీయే అడిషనల్ కమిషనర్ వి.రామమనోహరరావు సారథ్యంలోని ఆరుగురితో కూడిన బృందం ఇంటర్వ్యూ చేసింది. ఫలితాలు వారం, 10 రోజుల్లో వెలువడతాయని తెలుస్తోంది. కొద్ది వారాల క్రితం నోటిఫికేషన్ ఇవ్వగా, పలువురు దరఖాస్తు చేసుకున్నారు. ప్రాథమిక వడపోత అనంతరం ఈ 2 పోస్టులకు కలిపి మొత్తం 17 మందికి ఇంటర్వ్యూ లేఖలు పంపగా, వారందరినీ సోమవారం ఇంటర్వ్యూలు చేశారు. కాగా.. ఈ పోస్టుల్లో ఎలాగైనా నియమితులవ్వాలని భావిస్తున్న కొందరు అభ్యర్థులు వివిధ మార్గాల ద్వారా తమ ప్రయత్నాలు సాగిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. వీరిలో కొందరు రాజకీయ పలుకుబడి కలిగిన వారిని ఆశ్రయించగా, ఇంకొందరు అధికార వర్గాలతో తమకున్న పరిచయాలను ఉపయోగించుకుని, ఎంపికయ్యేందుకు యత్నిస్తున్నట్లు సమాచారం.

చారిత్రక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళిక

- రాష్ట్ర పర్యాటకశాఖ ముఖ్య కార్యదర్శి ఎంకే మీనా
- కొండవీడు అభివృద్ధికి నాలుగు నెలల్లో మాస్టర్‌ప్లాన్



ఘాట్‌రోడ్డును పరిశీలిస్తున్న ముఖ్య కార్యదర్శి ఎంకె మీనా

యడ్లపాడు : రాష్ట్రంలోని చారిత్రక ప్రాంతాలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా పేర్కొన్నారు. సోమవారం మండలంలోని చారిత్రక కొండవీడుకోట ప్రాంతాన్ని ఆయన తన బృందంతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అటవీ, పురావస్తు శాఖలతో కలసి కొండవీడుకోట అభివృద్ధికి సంబంధించిన మాస్టర్‌ప్లాన్‌ను నాలుగు నెలల్లో రూపొందించి ముఖ్యమంత్రికి అందజేయనున్నట్లు చెప్పారు. కొత్తపాలెం వైపు నుంచి కొండలపైకి 5.1 కి.మీల ఘాట్‌రోడ్డును, కోట వైపు నుంచి మెట్ల మార్గాల నిర్మాణంపై పర్యాటకశాఖ దృష్టి పెట్టిందన్నారు. కొండవీడు కొండలన్నీ అటవీశాఖ ఆధ్వర్యంలో ఉన్నాయని సాధారణ ప్రదేశంలో మాదిరిగా అటవీ భూములలో నిర్మాణాలు సాధ్యం కాదన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధికి అటవీశాఖ, పురావస్తు శాఖల అనుమతులు, చట్టాలకు లోబడి పనులు చేయాల్సి ఉందన్నారు. ఘాట్ రోడ్డు పూర్తయిన తరువాత దేవాలయాలను, పురాతన కట్టడాలను అభివృద్ధి చేయడంతోపాటు వాటిని కలుపుతూ రహదారులను నిర్మించాల్సి ఉందన్నారు.

కొండపల్లి అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్ సిద్ధం

కొండపల్లి కోట అభివృద్ధికి సంబంధించి మాస్టర్‌ప్లాన్ సిద్ధమైందన్నారు. అభివృద్ధి కోసం గతంలో రూ.3.5కోట్లు కేటాయించారని, ప్రస్తుతం మరో రూ.4కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఏడాదిలోగా కొండపల్లి కోటను గోల్కొండ కోట లాగా తీర్చిదిద్ది పర్యాటకులకు అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. ఆయన వెంట పర్యాటకశాఖ జాయింట్ డైరెక్టర్, అన్నపురెడ్డి విజయ్, కె.లోకేష్, సాగర్‌బాబు, విజయబాబు తదితరులు ఉన్నారు.

వచన కవిత్వ మార్గదర్శి కుందుర్తి

- డాక్టర్ పాపినేని శివశంకర్

గుంటూరు(సాంస్కృతికం): వచన కవిత్వ మార్గదర్శి కుందుర్తి ఆంజనేయులని కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ పేర్కొన్నారు. స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం, అన్నమయ్య కళావేదికపై కేంద్ర సాహిత్య అకాడమి, అమరావతి సాహితీ మిత్రుల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం కుందుర్తి సాహిత్య సమాలోచన సభా కార్యక్రమం జరిగింది. సభకు ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ రావి రంగారావు అధ్యక్షత వహించారు. తొలుత ఆలయ కమిటీ అధ్యక్షుడు సీహెచ్ మస్తానయ్య జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ పాపినేని శివశంకర్ మాట్లాడుతూ భాష, భావం, శిల్పంలోనూ కుందుర్తి దేశీయ కవి అని, వ్యవహారిక భాషలో వచన కవిత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఎంతగానో కృషి చేశారన్నారు. డాక్టర్ రావి రంగారావు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి కవిత్వం రాయాలని ప్రోత్సహించిన కవి కుందుర్తి అన్నారు. వచన కవితా పితామహుడుగా మన్ననలు అందుకున్నారన్నారు. కృష్ణా జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ జీవీ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ వచన కవిత్వ రచన సంవిధాలను యువకుల్లో ప్రచారం చేసిన కవి కుందుర్తి అన్నారు. కుందిర్తి కవిత్వంలో రూప చిత్రాలు, ప్రజలందరికీ బాగా పరిచయమైనవి కావడంతో వచన కవిత్వానికి ప్రజా కవిత్వం పర్యాయ పదంగా నిలిచిందన్నారు. సాహితీవేత్త శైలజా మిత్ర మాట్లాడుతూ కవిత్వం సమాజాన్ని మార్చి తీరుతుందని నమ్మి కవిత్వం రాసిన చిత్తశుద్ధి కలిగిన కవి కుందుర్తి అన్నారు. డాక్టర్ గొట్టిముక్కల స్వర్ణలత వచనా కవితా ఉద్యమం గురించి, డాక్టర్ గోటేటి లలితా శేఖర్ కుందుర్తి రాసిన నగరంలో వాన గురించి వివరించారు.



సభలో ప్రసంగిస్తున్న డాక్టర్ పాపినేని శివశంకర్

సి కేటగిరి ఎంబీబీఎస్ సీట్లకు ఫీజు భారం

ఆంధ్రజ్యోతి, విజయవాడ: ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లోని ఎంబీబీఎస్, బీడీఎస్ సీ కేటగిరీ సీట్లకు ఫీజు భారం పడింది. ఈ కారణంగా ఎంబీబీఎస్‌లో సి కేటగిరీలో 222 సీట్లు మిగిలిపోయాయి. ఆదివారం రాత్రి 11 గంటలకు బి, సి కేటగిరి సీట్లకు హెల్త్ యూనివర్సిటీలో కౌన్సెలింగ్ ముగిసింది. బీ కేటగిరీలో 730 సీట్లు ఉండగా, అన్నీ భర్తీ అయ్యాయి, సి కేటగిరీలో 343 సీట్లు ఉంటే వాటిలో 121 సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. సి కేటగిరీ సీట్లకు ఏడాదికి రూ.30లక్షలు ఫీజు చెల్లించాల్సి రావడంతో చాలామంది వెనుకంజ వేసినట్లుగా సమాచారం. అయితే ఆగస్టు మూడోవారంలో రెండో కౌన్సెలింగ్‌లో ఎన్ని సీట్లు భర్తీ అవుతాయన్నది వేచి చూడాల్సి ఉందని చెబుతున్నారు. బిడీఎస్‌లో బి కేటగిరిసీట్లు 136, సి కేటగిరి సీట్లు 166 మిగిలాయి.

ప్లాట్ల కొలతలు కచ్చితంగా ఉండాలి

ల్యాండ్స్ డైరెక్టర్ చెన్నకేశవరావు

తుళ్లూరు: రైతులకు ఇచ్చిన ప్లాట్ల కొలతలు కచ్చితంగా ఉండాలని సీఆర్‌డీఏ భూవ్యవహారాల డైరెక్టర్ చెన్నకేశవరావు సర్వేయర్లకు సూచించారు. సోమవారం తుళ్లూరు సీఆర్‌డీఏ కార్యాలయంలో సర్వేయర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. రైతులు కోరుకున్న సైజుల ప్రకారం ప్లాట్ల కొలతలు ఉండాలని, అందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని సూచించారు. ప్లాట్ల రిజిస్ట్రేషన్లు జరుగుతున్న నేపథ్యంలో ఎక్కడా లోపం జరగకుండా పెగ్‌మార్కింగ్ ఉండాలన్నారు. గ్రీవెన్స్ సందర్భంగా రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులను చెన్నకేశవరావు స్వీకరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న చెన్నకేశవరావు

మంత్రి లోకేష్ సూచనతో

పార్టీ అభివృద్ధికి కృషి

టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మస్తాన్‌వలి

మేడికొండూరు: రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సూచన మేరకు తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంపికైన షేక్ మస్తాన్‌వలి చెప్పారు. బాధ్యతలు తీసుకున్న అనంతరం మస్తాన్‌వలి సోమవారం సచివాలయంలో డొక్కా మాణిక్య వరప్రసాద్‌తో పాటు మంత్రి లోకేష్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు అందేలా కృషి చేయాలని, ముఖ్యంగా మైనారిటీలకు చేరువ చేయాలని లోకేష్ సూచించారన్నారు.



రాష్ట్ర మంత్రి లోకేష్‌ను కలసి కృతజ్ఞతలు తెలియజేస్తున్న మస్తాన్‌వలి

ప్రజావాణిపై.. ప్రత్యేక దృష్టి

● కలెక్టర్‌కు సమస్యలు తెలిపేందుకు బాధితుల క్యూ

గుంటూరు(పాతగుంటూరు): జడ్పీలో ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్‌పై కలెక్టర్ కోన శశిధర్ ప్రత్యేక దృష్టి సారించారు. మండలాల వారీగా ఆన్‌లైన్‌లో మోనటరింగ్ చేస్తూ ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం ప్రజావాణికి బాధితులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఫిర్యాదుదారుల నుంచి కలెక్టర్ కోన శశిధర్, ట్రైనీ కలెక్టర్ స్వప్నిక్, డీఆర్వో నాగబాబు, జడ్పీ సీఈవో వెంకటసుబ్బయ్యలు అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులకు ఆయా సమస్యలపై ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేశారు. చిన్నప్పటి నుంచి పోలియోతో బాధపడుతున్న గుంటూరు కంకరగుంట గేటు వద్ద అంకమ్మనగర్‌కు చెందిన జీరంగి శ్రీనివాసరావు పింఛన్ ఇప్పించాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. పదిహేనేళ్ల క్రితం తాడికొండ మండలంలోని తాడికొండ అడ్డరోడ్డులో సర్వే నెం. లేఅవుట్ 99/1లో 350మందికి ప్రభుత్వం పాట్లు కేటాయించి వెనక్కి తీసుకుందని, వాటిని తిరిగి తమకు కేటాయించాలని షేక్.రిజ్వానా, పి.సామ్రాజ్యం, పి.జాన్సీ, షేక్.గౌసియా, మార్టిన్ తదితరులు కోరారు. మద్యం దుకాణాల లైసెన్సులు రద్దుచేయాలని పాతగుంటూరు సుద్దపల్లిడొంక ప్రాంతవాసులు గ్రీవెన్స్‌లో కోరారు. నెలరోజుల నుంచి అనేక రకాలుగా నిరసనలు, ఆందోళనలు చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడంలేదని కలెక్టర్ ఎదుట వాపోయారు. కనీస వేతనాలు అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ చంద్రన్న సంచార చికిత్స(104)లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు కోరారు.



బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ కోన శశిధర్

నేటి నుంచి జిల్లాలో ఎంఆర్ వ్యాక్సినేషన్

● 10.41 లక్షల మంది పిల్లలు లక్ష్యం ● డీఎంహెచ్‌వో డాక్టర్ శ్యామల వెల్లడి

గుంటూరు (మెడికల్): జిల్లావ్యాప్తంగా మంగళవారం నుంచి మీజిల్స్ రూబెల్లా టీకాల కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రెడ్డి శ్యామల తెలిపారు. ఇప్పటికే వ్యాక్సినేషన్‌కు సంబంధించి సర్వం సిద్ధం చేసినట్లు ఆమె వివరించారు. సోమవారం వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల వయస్సు కలిగిన 10 లక్షల 40 వేల 555 మంది బాల, బాలికలకు ఎంఆర్ వ్యాక్సిన్ ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు డాక్టర్ శ్యామల వివరించారు. ఇందుకోసం 4891 పాఠశాలల్లో చదివే 6 లక్షల 40 వేల 200 మంది విద్యార్థులతో పాటు మరో 4 లక్షల 355 మంది ఔట్‌రీచ్ పిల్లలకు వ్యాక్సినేషన్



ఎంఆర్ వ్యాక్సినేషన్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న డాక్టర్ శ్యామల, డాక్టర్ సుహాసిని

చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు ఆమె తెలిపారు. మంగళవారం ఉదయం గుంటూరు ఏటీ అగ్రహారంలోని ఎస్‌కేబీఎం పాఠశాలలో స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు, కలెక్టర్ కోన శశిధర్, ఇతర ప్రజాప్రతినిధులు ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభిస్తారని డాక్టర్ శ్యామల తెలిపారు. జిల్లాలో ఇతర ప్రాంతాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. ఈ బృహత్తర కార్యక్రమంలో 3238 మంది ఆశాలు, 1080 ఎంపీహెచ్‌ఏ (ఫీమేల్), 483 మంది పర్యవేక్షకులు తమ సేవలు అందిస్తారన్నారు. వీరితోపాటు లయన్స్ క్లబ్ తదితర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొంటారని వివరించారు. శిక్షణ పొందిన మహిళా ఆరోగ్య కార్యకర్తలు పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ ఇంజెక్షన్లు చేస్తారని, వ్యాక్సిన్ పూర్తి సురక్షితమని పేర్కొన్నారు.

గతంలో వ్యాక్సిన్ వేయించినా...

పిల్లలకు గతంలో ప్రైవేటు ఆసుపత్రుల్లో మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ వేయించినా మంగళవారం నుంచి ప్రారంభిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాల్లో మరోసారి వ్యాక్సిన్ వేయించాలని, దీనివల్ల ఎటువంటి ఇబ్బంది లేదని డీఎంహెచ్‌వో డాక్టర్ రెడ్డి శ్యామల తెలిపారు. ఆగస్టు ఒకటి నుంచి సెప్టెంబర్ 8 వరకు నిర్వహించే ఎంఆర్ వ్యాక్సిన్ శిబిరాల సందర్భంగా ఈ 40 రోజులు తమ ఆసుపత్రుల్లో ఈ వ్యాక్సిన్‌లను వేయబోమని ప్రైవేటు డాక్టర్లు అంగీకరించినట్లు చెప్పారు. ప్రతి పాఠశాలలో ఆరోగ్య సిబ్బంది ఎంఆర్ వ్యాక్సిన్ పిల్లలకు ఇస్తారన్నారు. వ్యాక్సిన్ వేసిన ప్రతి పిల్లవాడి చేతిపై వయెలెట్ జంక్షన్‌తో సిరా గుర్తు వేస్తామన్నారు. స్వల్ప అనారోగ్యంతో బాధపడే పిల్లలకు వ్యాక్సిన్ వేయవద్దని ఆదేశాలు ఇచ్చామని, వారికి అనారోగ్యం తగ్గిన తర్వాత వ్యాక్సిన్‌లు ఇస్తామని డాక్టర్ శ్యామల తెలిపారు. ప్రతి రోజూ సాయంత్రం నాలుగు గంటలకు ఎంత మంది పిల్లలకు వ్యాక్సిన్ వేశారో ఆ వివరాలను పీహెచ్‌సీ వైద్యాధికారులకు డీఎంహెచ్‌వో కార్యాలయానికి తెలియజేయాలని ఆమె ఆదేశించారు. వ్యాక్సిన్ వేసిన తర్వాత ప్రతి పిల్లవాడికి టీకా మందు వేసినట్లు ధ్రువీకరణ పత్రం అందజేస్తామని డాక్టర్ రెడ్డి శ్యామల తెలిపారు. ఈ సందర్భంగా ఎంఆర్ వ్యాక్సిన్‌కు సంబంధించిన పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. సమావేశంలో డీఐవో డాక్టర్ ఎం సుహాసిని, పీవో డీటీటీ డాక్టర్ అర్జునరావు, యూనిసెఫ్ ప్రతినిధి డాక్టర్ ముఖేష్‌కుమార్ ఝా, డీటీఈవో డాక్టర్ టీ రమేష్, ఆర్‌బీఎస్‌కే జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్, గణాంకాధికారి నరసింహులు, డెమో అధికారి రాజేశ్వరి, డిప్యూటీ డెమో జీ రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు పాఠశాలల్లో వ్యాక్సిన్ వేయించండి..

జిల్లావ్యాప్తంగా వైద్యఆరోగ్యశాఖ చేపట్టే మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ శిబిరాల సందర్భంగా తల్లిదండ్రులు సమీపంలో ఉన్న పాఠశాలకు తమ బిడ్డలను తీసుకువెళ్లి ఎంఆర్ వ్యాక్సినేషన్ వేయించాలని కలెక్టర్ కోన శశిధర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. 9 నెలల నుంచి 15 ఏళ్ల వయసు గల తమ బిడ్డలను మంగళవారం తమ సమీపంలో ఉన్న పాఠశాలలకు తీసుకెళ్లి ఎంఆర్ టీకా మందు ఇప్పించాలని ఆయన కోరారు.



మునగోడులో కృష్ణానది గర్భంలో అడ్డంగా ఇసుక లారీలు, యంత్రాల రాకపోకల కోసం అక్రమంగా నిర్మించిన రోడ్డు

కృష్ణమ్మను కుళ్లబొడుస్తున్నారు

- కృష్ణానదిని చెర పట్టిన ఇసుక మాఫియా
- నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఉత్తర్వులు బేఖాతర్
- నది గర్భంలోనే యంత్రాలు, లారీల రాకపోకలకు రోడ్డు నిర్మాణం
- ప్రేక్షకపాత్ర వహిస్తున్న మైనింగ్, కృష్ణా రివర్ కన్జర్వేటర్ అధికారులు

ఆంధ్రజ్యోతి - గుంటూరు: కృష్ణానదిలో ఇసుక పూడిక తొలగింపుపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ జారీ చేసిన ఉత్తర్వులను మాఫియా డ్రెడ్జర్లతో తొక్కేసింది. మాకు అడ్డే లేద న్నట్లుగా కృష్ణానదిని చెరబట్టింది. నది లోకి ఏకంగా రోడ్లను నిర్మించి గర్భంలోకి ఎక్స్‌కవేటర్లు, లారీలు, డ్రెడ్జర్లను పంపించి ఇసుకను తోడేస్తోన్నది. పది టన్నుల సామర్థ్యం కలిగిన టిప్పర్లను లోపలికి పంపించి యంత్రాలతో ఇసుకను లోడింగ్ చేసి బయ టకు తీసుకొచ్చి నిత్యం రూ.లక్షల్లో ఆదాయం వెనకేసు కుంటున్నది. కృష్ణానదిని కంటికి రెప్పలా కాపాడా ల్సిన కృష్ణా రివర్ కన్జర్వేటర్, ఇసుక అక్రమ తవ్వకాలు జరగకుండా నిరోధించాల్సిన మైనింగ్ శాఖ అధికారులు ప్రేక్షకపాత్రకు పరిమిత మయ్యారు. ఇసుకని ఉచితం చేస్తూ ముఖ్య మంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకు న్నా జిల్లాలో అది ఏ కోశాన అమలు కాక పోతుం డటం అటు ప్రభుత్వానికి, ఇటు తెలుగుదేశం పార్టీకి ప్రయోజనం కంటే అప్రతిష్ఠ కలిగిస్తున్నది.

అచ్చంపేట మండలంలోని కోనూరు, కస్తల, చామ ర్రు, అమరావతి మండలంలోని మునుగోడు, వైకుంఠపురం, తుళ్లూరు, తాడేపల్లి, మంగళగిరి, దుగ్గిరాల మండలాల్లో ఇసుక అక్రమ తవ్వకాలు పెద్దఎత్తున జరుగుతోన్నాయి. మాఫియా బరి తెగించింది. నెలవారీ మామూళ్లతో కొన్ని ప్రభుత్వ శాఖల అధికారుల కళ్లకు గంతలు కట్టేసింది. ఇసుక పూడిక తొలగింపుపై జాతీయ హరిత ట్రిబ్యూనల్‌లో దాఖలైన కేసుపై ఇంకా తీర్పు వెలువడాల్సి ఉన్నది. అప్పటివరకు పూడిక తొలగింపు చేపట్టొద్దని ట్రిబ్యూనల్ ఆదేశాలు కూడా ఇచ్చి ఉంది. ఈ నేపథ్యంలో పట్టాభూముల్లో ఇసుక మేటల తొలగింపునకు మైనింగ్ శాఖ అనుమతి ఇచ్చి ఇసుక కొరత ప్రభావం ప్రజలపై పడకుండా చూసింది. అయితే పూడిక తొలగింపు క్వారీలపై పూర్తిగా నిఘాని వివిధ శాఖలు సడలించాయి. ఇదే అదనుగా మాఫియా అందినకాడికి దోచుకోవడం ప్రారంభించింది. మునగోడులో అయితే ఏకంగా నది గర్భంలోకి రోడ్డు నిర్మించింది. ప్రస్తుతం అక్కడ కృష్ణానది ప్రవాహానికి ఈ రోడ్డు ఆటంకం కలిగిస్తున్నది. ఎగువ నుంచి వరద నీరు వచ్చినా దిగువకు రాని పరిస్థితి నెలకుంది. నది గర్భంలో బహిరంగంగా ఇలాంటి అక్రమాలు జరుగుతున్నా కేసీ కెనాల్ డివిజన్ అధికారులు ఎందుకు చర్యలు చేపట్టడం లేదోనని పలువురు విమర్శిస్తున్నారు. గతంలో అమరావతి వద్ద ఇలానే ఇవతలి నుంచి అవతలి వైపునకు రోడ్డు నిర్మించిన ఉదంతంలో ఏకంగా అప్పటి మైనింగ్ ఏడీని ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఈ విషయం తెలిసి కూడా ప్రస్తుత మైనింగ్ అధికారులు పట్టించుకోక పోతుండటం పలు అనుమానాలకు తావిస్తున్నది.

ఎక్కడికక్కడ మాఫియా మనుషులు

ఇసుక తవ్వకాలు జరుపుతున్న మాఫియా ఎక్కడికక్కడ తన మనుషులను పెట్టింది. కొత్తగా ఎవరైనా వచ్చినా, అధికారులు అటువైపుగా వస్తున్నా సెకన్ల వ్యవధిలో ఆ సమాచారం క్వారీలో ఉన్న వాళ్లకు చేరిపోతున్నది. దాంతో వెంటనే యంత్రాల డ్రైవర్లు అప్రమత్తమై లారీలు, ఎక్స్‌కవేటర్లను చెట్ల పొదల్లో దాచేస్తున్నారు. అదేమని ఎవరైనా ప్రశ్నిస్తే చెట్లు కూల్చడానికి వాటిని తెచ్చామంటున్నారు. ఇసుక నేటికీ మాఫియా కనుసన్నల్లోనే ఉన్నందున ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తుందన్న విషయాన్ని ఎవరూ నమ్మడం లేదు. దీనికి కారణం గతంలో ఎంతైతే వెచ్చించి ఇసుకని కొనుగోలు చేశారో నేడు కూడా ప్రజలు అంతే నగదును ఇసుకకు చెల్లించాల్సి వస్తున్నది.

జిల్లా స్థాయి ఇసుక కమిటీ ఏమి చేస్తోన్నట్లు ?

ఉచిత ఇసుక విధానాన్ని పటిష్ఠంగా అమలు చేసేం దుకు కలెక్టర్ అధ్యక్షతన జాయింట్ కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులు, మైనింగ్, రెవెన్యూ, పంచాయతీ, డ్వామా, రవాణా తదితర శాఖల అధికారులతో ఒక కమిటీని ప్రభుత్వం నియమించింది. ఈ కమిటీ ప్రతీ నెలా ఒక పర్యాయం సమావేశమై జిల్లాలో నెలకొని ఉ న్న స్థితిగతులపై చర్చించి ప్రజలకు ఉచితంగా ఇసుక అందేలా చూడాలి. అలానే లోడింగ్, రవాణ ఖర్చులు కూడా నామమాత్రంగానే ఉండేలా పర్యవే క్షించాలి. ఎంతో కీలకమైన అధికారాలు, బాధ్యతలు కలిగిన ఈ కమిటీ కేవలం నిర్ణయాలకే పరిమితమౌతోందన్న విమ ర్శలు గత కొంతకాలం వినిపిస్తున్నాయి. సమావేశంలో చర్చించిన దానికి క్షేత్రస్థాయిలో జరుగుతోన్న ఇసుక తవ్వకాలకు పొంతనే ఉండటం లేదు.

మేం మారుతున్నాం... మరి మీరు?

- హెల్మెట్ ధరించండి.. ప్రాణాలు కాపాడండి
- సరికొత్త నినాదంతో ప్రజల్లోకి రూరల్ పోలీసులు
- నేటి నుంచి రూరల్ పోలీసులకు హెల్మెట్ తప్పనిసరి
- రూరల్ ఎస్పీ అప్పలనాయుడు ఆదేశాలు

హెల్మెట్ ధరించండి.. ప్రాణాలు కాపాడండి.. అనే సరికొత్త నినాదంతో రూరల్ జిల్లా పోలీసులు ప్రజల్లోకి వెళ్తున్నారు. ఇప్పటి వరకు హెల్మెట్ తప్పనిసరిగా అమలు చేయడంపై పోలీసులు అనేక సార్లు ప్రయత్నించినా మూడునాళ్ళ ముచ్చటగానే మారింది. ఈ క్రమంలో హెల్మెట్ తప్పని సరిని అమలు చేసే ముందుగా పోలీసులు పాటించిన తరువాతే ప్రజల విషయానికి వెళ్ళాలని రూరల్ ఎస్పీ అప్పలనాయుడు నిర్ణయించారు. మేం మారుతున్నాం... మరి మీరు? అనే నినాదంతో ప్రజల ముందుకు ప్రత్యేకంగా వెళ్తున్నారు.

గుంటూరు: హెల్మెట్ ధరించండి.. ప్రాణాలు కాపాడండి.. అనే సరికొత్త నినాదంతో రూరల్ జిల్లా పోలీసులు ప్రజల్లోకి వెళ్తున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ, రహదారి భద్రతలో భాగంగా రూరల్ ఎస్పీ అప్పలనాయుడు హెల్మెట్ తప్పని సరి చేయాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా హెల్మెట్ తప్పని సరిని అమలు చేసే ముందుగా పోలీసులు పాటించిన తరువాతే ప్రజల విషయానికి వెళ్ళాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా వారం రోజులుగా సమావేశాలు ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆగస్టు 1 నుంచి రూరల్ జిల్లా పరిధిలో ద్విచక్ర వాహనం నడిపే ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది తప్పని సరిగా హెల్మెట్ ధరించాలనే నిబంధన విధించారు. డీఎస్పీలు, సీఐలు అందుకు అనుగుణంగా చర్యలు తీసుకున్నారు. హెల్మెట్ కొనుగోలు చేసిన కానిస్టేబుళ్ళు, సిబ్బంది వాటితో తమ స్టేషన్ల పరిధిలో ప్రచారం చేస్తూ ప్రజల్లోకి వెళుతున్నారు. మేం మారుతున్నాం... మరి మీరు..? అంటూ ప్రజలను ప్రశ్నిస్తూ ఫ్లెక్సీలతో రోడ్డుపై ప్రదర్శన చేస్తున్నారు. అంతిమంగా పోలీసులతో పాటు ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని సూచిస్తున్నారు. కొద్ది రోజులు ఈ విధంగా ప్రజల్లో అవగాహన కల్పించి ఆ తరువాత నిబంధనలకు అనుగుణంగా జరిమానాలు వసూలు చేయడం, తగుచర్యలు తీసుకోవడం ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ క్రమంలో మంగళవారం నుంచి రూరల్ జిల్లా పరిధిలో ప్రతి పోలీసు హెల్మెట్‌తోనే ద్విచక్ర వాహనంపై ప్రత్యక్షం కానున్నారు. ఇందుకు గాను సోమవారం జిల్లా వ్యాప్తంగా ఆయా సబ్‌డివిజన్లలో, పోలీస్‌స్టేషన్ల పరిధిలో పోలీసులు హెల్మెట్ల ప్రచారాన్ని ప్రారంభించారు. దీనిలో భాగంగా రూరల్ ఎస్పీ సోమవారం తన కార్యాలయంలో రూరల్ పరిధిలోని ట్రాఫిక్ పోలీసు అధికారులు, సిబ్బందితో సమావేశమై హెల్మెట్‌కు సంబంధించిన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దీనితో పాటు ఆయా పట్టణాల్లో ట్రాఫిక్ సమస్యలపై తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.



సత్తెనపల్లిలో హెల్మెట్ ధరించి ప్రచారంలో పాల్గొన్న ఏఆర్ పోలీసు బృందాలు



హెల్మెట్‌పై పొన్నూరు రూరల్ పోలీసుల ప్రచారం

అమ్మ పాలు.. అమృతమే



ఆధునిక సమాజంలో చాలామంది బిడ్డకు తల్లిపాలు పట్టటం లేదు. శారీరక సౌందర్యం తగ్గుతుందనే అపోహ... ఉద్యోగాలు, బిజీ లైఫ్, వెరసి రకరకాల కారణాలతో పిల్లలకు తల్లిపాలకు బదులు డబ్బాపాలు, పౌడర్ పాలను అలవాటు చేస్తున్నారు. ఇది శిశువుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఈ పరిస్థితుల్లో శిశువుకు తల్లి పాలు పట్టాల్సిన ఆవశ్యకత, దానివల్ల కలిగే ప్రయోజనాలపై ప్రతిఒక్కరికి అవగాహన కలిగించేందుకు తల్లిపాల వారోత్సవాలను ప్రతి సంవత్సరం ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తుంది. మంగళవారం నుంచి తల్లిపాల వారోత్సవాలు నిర్వహించనున్నారు.

- డబ్బా, పౌడర్ పాలతో శిశువులకు అనారోగ్యం
- తొలి గంటలో పట్టే తల్లి పాలతో వ్యాధి నిరోధకశక్తి
- నేటి నుంచి అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు

సత్తెనపల్లి/బాపట్ల: మనిషి వందేళ్ళ జీవితంలో ఒక ఏడాది కాలంలో మూడు రేట్లు ఎదిగేది కేవలం పుట్టిన మొదటి సంవత్సరం మాత్రమే. జీవిత తొలిదశలో పోషణ విషయంలో జరిగే పొరపాట్లు, లోటుపాట్లు వారి జీవితాంతం వెంటాడుతాయి. మనదేశంలో 50 శాతం మంది పిల్లలు రక్తహీనతకు గురవుతున్నారు. 50 శాతం మంది పొట్టిగా బరువు తక్కువగా ఉంటున్నారు. శిశుమరణాలకు కారణం పోషకాహార లోపమేనని చెప్పవచ్చు. పుట్టిన ప్రతి 100 మంది శిశువుల్లో చాలా వరకు మొదటి పుట్టిన రోజు వరకు బతకటంలేదు. 10 శాతం మంది పిల్లలు అధిక బరువుతో అనారోగ్య వంతులవుతున్నారు.



నాలుగు గంటల్లోపే ఇవ్వాలి..

బిడ్డ పుట్టిన తొలి అరగంటలోనే తల్లిపాలు పట్టడం ప్రారంభించాల్సిందే. తల్లి ఆపరేషన్ మత్తులో ఉంటే బిడ్డ పుట్టిన నాలుగు గంటల లోపు తల్లిపాలు తాగించటం ప్రారంభించాలి. తల్లి పాలు మాత్రమే బిడ్డకు తొలి ఆహారంగా ఇవ్వాలి. ఇది బిడ్డ ఆరోగ్యానికి, ఎదుగుదలకు ఎంతో శ్రేయస్కరం. తొలి గంటలో పట్టే తల్లి పాలు అద్భుతమైన వ్యాధి నిరోధకశక్తిని కలిగి ఉంటాయి. తల్లిపాలే తొలి టీకాగా మనం తెలుసుకోవాలి.

అవగాహన కల్పించాలి..

ప్రతి గర్భిణీకి వైద్యులు పురిటికి చాలా ముందుగానే తల్లి పాల గురించి, శిశు సంరక్షణ గురించి అవగాహన కల్పించాలి. సుమారు 6 మాసాల గర్భిణీ సమయంలోనే స్త్రీ తన వైద్యునితో రొమ్ములు తనిఖీ చేయించుకోవాలి. ఒకవేళ చనుమొనలు లోనికి కూరుకు పోయినట్లైతే 6, 7 నెలల నుంచి వేళ్ళతో నొక్కటం ద్వారా చనుమొనల లోపాన్ని నివారించుకోవాలి. తల్లిపాలు సమృద్ధిగా ఉండాలంటే పోషకాహారం తీసుకోవటంపై అవగాహన ఉండాలి. పాలిచ్చే తల్లి రోజూ అర లీటర్ నుంచి లీటర్ వరకు పాలు తాగాలి. పళ్ళు, ఆకుకూరలు, కూరగాయలు, క్యారెట్లు, పప్పులు, మాంసం, గుడ్లు లాంటి బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలి. సాధారణ సమయంలో తినే తిండి కంటే గర్భిణీ సమయంలో రెండింతలు తిరిగి గర్భిణీలు తీసుకోవటం మంచిది. తల్లి ఆనందంగా ప్రేమతో, ఆత్మ విశ్వాసంతో బిడ్డకు విధిగా పాలు ఇవ్వాలి. అవసరమైన భయాలకు, అనుమానాలకు దూరంగా ఉండాలి. తనకున్న అనుమానాలను తమ వైద్యుడికి వివరించి నివృత్తి చేసుకోవటం మరువకూడదు. పోతపాలు బిడ్డ ఎదుగుదలను అడ్డుకుంటాయి.

ఇలా పాటిస్తే మేలు

బిడ్డకు తల్లి ఎన్ని ఎక్కువసార్లు పాలు ఇవ్వాలి. రాత్రివేళ కూడా తరచూ పాలు ఇస్తుండాలి. తల్లి కాన్పు అయిన తర్వాత మూడు నుంచి 6 మాసాల వరకు డాక్టర్ సలహా మేరకు ఐరన్, కాల్షియం లాంటి మందులను తప్పక తీసుకోవాలి. బిడ్డకు పాలు ఇస్తే వారికి మంచినీరు కూడా అవసరం ఉండదు. మూడు నెలలు నిండే వరకు పాలు ఇవ్వాలి. మూడు నెలల తర్వాత శిశువు అవసరాన్ని బట్టి పాలు ఇవ్వాలి. 3 గంటలకు ఒకసారి పాలు తాగించాలి. బిడ్డకు రెండేళ్ళు నిండేదాకా తల్లిపాలు తాగించాలి. ఆరో నెల నుంచి ఘన పదార్థం ఇవ్వాలి. బిడ్డ బాగా ఒళ్ళు చేయాలంటే ఒక్కొక్క రొమ్ము దగ్గర 10 నుంచి 20 నిమిషాల వరకు అంటే రొమ్ము ఖాళీ అయ్యేదాకా బిడ్డకు పాలు తాగించాలి. అప్పుడే పాలల్లోని మాంసకృతులు, కొవ్వు పదార్థాలు బిడ్డకు పుష్కలంగా లభిస్తాయి.

నవ్వుల్ నవ్వుల్



మిస్టర్ మేధావి : అరేయ్! ఈ రోజు టీవీలో 30 అడుగుల పామును చూపిస్తా రట! కానీ ఏం లాభం నేను మాత్రం కేవలం తోకనే చూడగలను.
నిరంజన్ : అలా ఎందుకు రా?
మిస్టర్ మేధావి : మా టీవీ 24 అంగుళాలదే రా!
నిరంజన్ : !!!!!!!!!!!!!

ఔనా !



ఉత్తరంపై అడ్రస్ రాస్తేనే.. గమ్యస్థానానికి చేరవేస్తార నేది అందరికీ తెలిసిన విషయం. కానీ ఐస్‌లాండ్‌లో అడ్రస్ రాయక పోయినా.. గమ్యం తాలూకు మ్యాప్ గీస్తే సరిపోతుంది.

మీకు తెలుసా?



మనిషి మెదడు పెరుగుదల... 18 ఏళ్లకు ఆగిపోతుంది.

చెప్పగలరా?

సరుకులో ఉన్నా గానీ ఉరుకులో లేను
మరుపులో ఉన్నా గానీ మెరుపులో లేను
గాయంలో ఉన్నా గానీ గానంలో లేను
అయితే ఇంతకీ నేనెవరో చెప్పగలరా?





చిట్టి హృదయాలు

పదకొండు ఫేస్‌బుక్ పోస్టులు.. యాభై ఏడు ఈ-మెయిల్స్.. వంద ఫోన్ కాల్స్.. రెండొందల వాట్సాప్ మెసేజ్‌లు.. మూడొందల ఎస్ఎమ్ఎస్‌లు... ఐదుగురికి ప్రాణం పోశాయి. ఎలా?

* * *

అందరూ స్కూలు విద్యార్థులే. కానీ అందరిలోనూ ఏదో చేయాలనే ఆరాటమే. వాళ్ల ముందున్నది.. కొండంత లక్ష్యం అయినా అధైర్యపడకుండా అడుగు ముందుకు వేశారు. హృదయ సంబంధ లోపంతో బాధపడుతున్న 41 మంది చిన్నారుల బతుకుల్లో నవ్వుల వెలుగులు పూయించారు.

అద్భుతం చేశాయ్!

కాంజెన్షియన్ హార్ట్ డిసీజ్(సీహెచ్‌డీ).. అంటే హృదయాకార లోపంతో పుట్టడం. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. మన దేశంలో ఏటా 1.6 లక్షల పిల్లలు.. హృదయ సంబంధ లోపాలతో పుడుతున్నారు. వారిలో దాదాపు 78 వేల మంది చనిపోతున్నారు. 33 శాతం మంది మాత్రమే ఈ వ్యాధికి చికిత్స చేయిస్తున్నారు. పేదలు, దిగువ మధ్యతరగతి కుటుంబాలు మాత్రం తమ పిల్లలకు ప్రాణాంతక వ్యాధి ఉందని తెలిసినా.. నయం చేయించడానికి తగినంత డబ్బులు లేక వారిని కోల్పోతున్నారు. ఎంతో తీవ్ర సమస్యగా పరిణమిస్తున్న దీని గురించి తెలుసుకున్న 'ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బెంగళూరు నార్త్' (డీపీఎస్‌బీఎన్) విద్యార్థులు తమ వంతుగా ఏమైనా చేయాలని భావించారు. అందుకోసం 60 రోజుల్లో 20 లక్షల రూపాయల విరాళాలు సేకరించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. సీహెచ్‌డీతో బాధపడే పేద చిన్నారులకు గుండె ఆపరేషన్ చేయించే ఉద్దేశంతో 'డీపీఎస్ బిగ్ హార్ట్స్' పేరుతో ఆన్‌లైన్ క్యాంపెయిన్‌కు శ్రీకారం చుట్టారు. 'ఫ్యుయల్ ఏ డ్రీమ్' ఆన్‌లైన్ క్రౌడ్ ఫండింగ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్యాంపెయిన్‌ను ముందుకు నడిపించారు.

ఇంటింటికీ వెళ్లి విరాళాలు సేకరించాలంటే.. ఎంతో సమయం వృథా అవుతుంది. అందుకే విద్యార్థులంతా ఆన్‌లైన్ మార్గాన్ని ఎంచుకున్నారు. విద్యార్థులు తమ కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్న వాళ్ల అందరికీ మెసేజ్‌ల రూపంలో తమ సందేశాన్ని పంపించారు. ఫేస్‌బుక్, యూట్యూబ్, వాట్సాప్, ఈ-మెయిల్.. ఇలా ప్రతి మాధ్యమాన్నీ వాడుకున్నారు.

- ఒక పిల్లోడికి 'గుండె ఆపరేషన్' చేయించాలంటే.. కనిష్ఠంగా 40 వేల రూపాయలు ఖర్చవుతుంది.
- 'డీపీఎస్‌బీఎన్'లో చదువుతున్న యాభై మంది విద్యార్థులు స్వచ్ఛందంగా ఈ క్యాంపెయిన్‌లో పాల్గొన్నారు.
- ఒక్కో విద్యార్థి విరాళాల ద్వారా మినిమమ్ 40 వేల రూపాయల సేకరించాలి.
- ఈ క్యాంపెయిన్ ద్వారా విద్యార్థులు 17 లక్షల రూపాయలను సేకరించారు. దాదాపు 41 మంది పేద చిన్నారులకు ఆయువు పోశారు.

'రెండు నెలల్లోనే.. మా విద్యార్థులు 41మంది చిన్నారుల జీవితాలను కాపాడారంటే. ఒక్కసారి ఊహించండి.. మనం తలుచుకుంటే ఎంతోమంది జీవితాన్నివ్వగలం. సంతోషాలను పంచగలం. మంచి కోసం సమయాన్ని కేటాయించండి. వీలైనంత సాయం చేయండి. అందుకోసం టెక్నాలజీని వాడుకోండి'
- డీపీఎస్‌బీఎన్ ప్రిన్సిపాల్



'24 గంటల్లోనే నేను అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నాను. 40 వేలు పోగయ్యాయి. నాకు డబ్బులు ఇచ్చిన వాళ్లంతా సాయం చేయలేదు. ఓ ప్రాణాన్ని కాపాడారు. కేవలం ఒకే ఒక్క రోజులో.. ఓ ప్రాణం నిలబడింది. అప్పుడే నాకో ఆలోచన మొదలైంది. ఎంతోమంది మనసున్నవారున్నారు. సాయం చేయడానికి ముందుకు వస్తున్నారు. ఇక్కడితో ఆగిపోకూడదని అనుకున్నాను. ఐదు వారాలు నిరంతరాయంగా ఫోన్‌కాల్స్, మేసేజెస్, ఈమెయిల్స్ చేస్తూనే ఉన్నాను. నా ప్రయత్నం ఫలించింది. మొత్తంగా 2 లక్షల ఐదు వందల రూపాయల విరాళాలు సేకరించాను. ఐదుగురు చిన్నారుల ప్రాణం కాపాడాను. ఈ ఆనందాన్ని మాటల్లో చెప్పలేకపోతున్నాను'


- క్రిష్ చెంగప్ప

పదవినోదం

ఆధారాలకు సరైన ఆంగ్లపదాలను గడుల్లో రాయండి

1. మంచు			W
2. తక్కువ			W
3. విల్లు			W
4. ఆవు			W
5. వరుస			W

బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. సపంమీ ▸ ....
2. జబులు ▸ ....
3. వుకొలు ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. CWRO ▸ ....
2. CERA ▸ ....
3. DWIN ▸ ....

- పత్తిపాక అంకిత, హైదరాబాద్

దారి కనుక్కోండి



చుక్కలు కలపండి



జవాబులు

చెప్పగలరా? : సమయం జంబ్లింగ్ వర్డ్స్ : 1.CROW 2.RACE 3.WIND
జంతర్‌మంతర్ : 1. సమీపం 2. జలుబు 3. కొలువు పదవినోదం : 1.dew 2.low 3.bow 4.cow 5.row 6.new

స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

ఉష్ణం

1. **ఆర్‌సిసి రూఫ్‌లో స్టీలు కడ్డీలను వాడడానికి కారణం?**
ఎ) కాంక్రీటులోకి స్టీలు వ్యాపనం
బి) స్టీలు, కాంక్రీటు వ్యాకోచ గుణకాలు సమానం
సి) స్టీలు వ్యాకోచ గుణకం, కాంక్రీటు వ్యాకోచ గుణకం కంటే చాలా తక్కువ
డి) స్టీలు, కాంక్రీటు మధ్య ససంజన బలం, అసంజన బలం ఏర్పడేందుకు
2. **పరమ శూన్య ఉష్ణోగ్రతలను కొలిచేందుకు ఉపయోగించే ఉష్ణమాపకం?**
ఎ) వికిరణ ఉష్ణమాపకం
బి) పైరో హీలియో ఉష్ణమాపకం
సి) అయస్కాంత ఉష్ణమాపకం
డి) సీబెక్ ఉష్ణమాపకం
3. **ఒక లోహపు పలకలో వృత్తాకార రంధ్రం ఉన్న పలకను వేడిచేస్తే రంధ్రం వ్యాసం?**
ఎ) పెరుగుతుంది బి) మారదు
సి) తగ్గుతుంది డి) పైవేవీకావు
4. **కిందివాటిలో ఉష్ణోగ్రత మారినపుడు స్థితిస్థాపకత స్థిరత్వం కల్గిన పదార్థం?**
ఎ) ద్విలోహ పలక బి) ఎలిన్ వాక్
సి) ఇన్‌వార్ స్టీల్ డి) ఆల్‌నికో
5. **ఘనపరిమాణ వ్యాకోచ గుణకం?**
ఎ) దైర్ఘ్య వ్యాకోచ గుణకం కంటే తక్కువ
బి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి రెట్టింపు
సి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి సమానం
డి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి మూడు రెట్లు
6. **కింది వానిలో సరైన దానిని గుర్తించండి**
ఎ) $1^0C < 1^0F$ బి) $1^0C > 1^0F$
సి) $1\ ^0C \leq 1\ ^0F$ డి) $1^0C \geq 1\ ^0F$
7. **ఒక కెలోరి/ గ్రా. సెంటిగ్రేడ్ = -------- జౌల్/ కిగ్రా. కెల్విన్**
ఎ) 10^3 బి) 4.186 సి) 4.2×10^3 డి) 4.186×10^2
8. **ఒక స్టీలు కడ్డీ ఉష్ణోగ్రత 330K. దాని ఉష్ణోగ్రత సెంటీగ్రేడ్స్‌లో**
ఎ) 55 బి) 57 సి) 59 డి) 63
9. **బాహ్య పీడనం పెరిగితే**
ఎ) నీరు మరిగే ఉష్ణోగ్రత పెరుగుతుంది
బి) మంచు ద్రవీభవన ఉష్ణోగ్రత పెరుగుతుంది
సి) రెండూ పెరుగుతాయి డి) రెండూ తగ్గుతాయి
10. **విశిష్టోష్ణం--------- పై ఆధారపడుతుంది**
ఎ) పదార్థ ఉనికి బి) పదార్థ తొలి ఉష్ణోగ్రత
సి) పదార్థ తుది ఉష్ణోగ్రత డి) పదార్థ ద్రవ్యరాశి
11. **α, β, γ మధ్య సంబంధం?**
ఎ) 2:3:1 బి) 1:2:3 సి) 2:1:3 డి) 3:2:1
12. **పైరో హీలియో మీటర్‌ను దేనిని కొలవడానికి ఉపయోగిస్తారు?**
ఎ) అల్ప ఉష్ణోగ్రత బి) అధిక ఉష్ణోగ్రత
సి) సౌర స్థిరాంకం డి) శోషణ సామర్థ్యం
13. **సూర్యుని ఉపరితల ఉష్ణోగ్రతను ఏ సూత్రం నుంచి అంచనా వేయవచ్చు?**
ఎ) న్యూటన్ శీతలీకరణ సూత్రం
బి) కిర్కాఫ్ సూత్రం సి) జౌల్ సూత్రం
డి) స్టీఫెన్ సూత్రం
14. **అధమ ఉష్ణ శోషకాలు?**
ఎ) అధమ ఉద్గారిణులు
బి) ఉత్తమ ఉద్గారిణులు
సి) ఎక్కువ పాలిష్‌తో ఉంటాయి
డి) ఉద్గారాలు కావు
15. **వికిరణ శక్తిని కొలవడానికి ఉపయోగపడని పరికరం**
ఎ) పైరోమీటర్ బి) బారోమీటర్
సి) కెలోరిమీటర్ డి) రేడియో మైకోర మీటర్
16. **సూర్యుని నుంచి వచ్చే ఉష్ణం భూమికి ఎలా చేరుతుంది?**
ఎ) వహనం బి) సంవహనం
సి) కణ పుంజం డి) వికిరణం

గ్రూప్స్ ప్రత్యేకం - జనరల్ స్టడీస్ - ఫిజిక్స్

17. **ఏ ఉష్ణోగ్రత వద్ద వస్తువు వికిరణాన్ని ఉద్గారించదు?**
ఎ) 0^0C బి) -273^0C సి) 100^0C డి) 273^0C
18. **మానవ శరీర ఉష్ణోగ్రత?**
ఎ) $37^\circ C$ బి) $98.4^\circ F$ సి) $36.9^\circ C$ డి) ఎ, బి
19. **ప్రెషర్ కుక్కర్‌లో ఎంత వరకు ఉష్ణోగ్రత పెరుగుతుంది?**
ఎ) $110^\circ C$ బి) $120^\circ C$ సి) $130^\circ C$ డి) $150^\circ C$
20. **$10^\circ C$ గల A అనే వస్తువుకు 10K వద్ద B వస్తువుతో ఉష్ణీయ స్పర్శలో ఉంచితే ఉష్ణం ప్రవహించే దిశ?**
ఎ) B నుంచి A బి) B నుంచి B
సి) A నుంచి B డి) A నుంచి A
21. **సురక్షిత అగ్గిపుల్ల తల భాగంలో ----- ఉంటుంది?**
ఎ) ఆంటిమొని ట్రై సల్ఫైడ్
బి) ఆంటిమొని డై సల్ఫైడ్
సి) ఆంటిమొని ట్రై సల్ఫేట్
డి) ఆంటిమొని డై సల్ఫేట్
22. **సురక్షిత అగ్గి పెట్టె పక్క తలంలో ------ ఉంటుంది?**
ఎ) తెల్ల పాస్ఫరస్ బి) ఎర్ర పాస్ఫరస్
సి) పిండి డి) బంకమన్ను
13. **వేసవి రోజుల్లో ఉక్కపోతకు కారణం?**
ఎ) అధిక బాష్పీభవనం బి) అధిక ఉష్ణోగ్రత
సి) కరెంట్ కోత డి) సాంద్రీకరణం
24. **ఊర్ధ్వ స్థిర స్థానాన్ని గుర్తించేందుకు వాడే సాధనం?**
ఎ) ఆల్టిమీటర్ బి) హైగ్రో మీటర్
సి) హైడ్రో మీటర్ డి) హిప్సా మీటర్
25. **ఒక పదార్థ విశిష్టోష్ణం, దాని కెలోరిఫిక్ విలువలు సాధారణంగా**
ఎ) సమానం బి) అసమానం
సి) పోల్చలేం డి) పైవేవీకావు
26. **తాపన నియంత్రకాల్లో ఉపయోగించేది?**
ఎ) స్విచ్ బి) డయోడ్
సి) ద్విలోహ పట్టీ డి) ట్రయోడ్
27. **నీటి విశిష్టోష్ణం --------- cal/gr°C**
ఎ) 1 బి) 0.94 సి) 0.03 డి) 0.52
28. **స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?**
ఎ) పీడనం ఎక్కువైతే ద్రవీభవన స్థానం తగ్గుతుంది
బి) పీడనం ఎక్కువైతే నీరు మరిగే స్థానం పెరుగుతుంది
సి) పీడనం తక్కువైతే మంచు ద్రవీభవన స్థానం తగ్గుతుంది
డి) పీడనం తక్కువైతే నీరు మరిగే స్థానం తగ్గుతుంది
29. **అధిక దైర్ఘ్య వ్యాకోచ గుణకం గల పదార్థం?**
ఎ) అల్యూమినియం బి) రాగి సి) మంచు డి) సీసం
30. **ఉష్ణగతిక శాస్త్ర మొదటి నియమం?**
ఎ) $du = dq + dw$ బి) $dw = dq + dv$
సి) $dq = du + pdv$ డి) $dw = dq + pdv$
31. **అత్యధిక విశిష్టోష్ణం గల పదార్థం?**
ఎ) పాదరసం బి) నీరు సి) ఇనుము డి) వజ్రం
32. **ఏ ఉష్ణోగ్రత వద్ద సెంటీగ్రేడ్, ఫారన్‌హీట్ కొలతలు సమానంగా ఉంటాయి?**
ఎ) $0^\circ C$ బి) $32^\circ C$ సి) $-40^\circ C$ డి) $40^\circ F$
33. **ఏ ఉష్ణోగ్రత వద్ద వాయు ఘనపరిమాణం సున్న అవుతుంది?**
ఎ) $0^\circ C$ బి) $273^\circ C$ సి) $-273^\circ C$ డి) $546^\circ C$
34. **ఎస్‌టిపి వద్ద 1 మోల్ వాయువు ఘనపరిమాణం విలువ లీటర్లలో**
ఎ) 11.2 బి) 22.4 సి) 5.2 డి) 18.6
35. **$pv = nRT$ సమీకరణంలో n అనేది?**
ఎ) అవగాడ్రో సంఖ్య బి) మోల్స్ సంఖ్య
సి) వాయు పరమాణువుల సంఖ్య
డి) వాయు భారం
36. **టార్ అనేది దేని ప్రమాణం?**
ఎ) పీడనం బి) ఘనపరిమాణం
సి) సాంద్రత డి) ఉష్ణోగ్రత
37. **వాయు ఘనపరిమాణం, పీడనానికి మధ్య సంబంధాన్ని తెలిపేది?**
ఎ) చార్లెస్ నియమం బి) గెలూసాక్ నియమం
సి) బాయిల్ నియమం డి) డాల్టన్ నియమం
38. **ఒకే వ్యాపన వేగం గల వాయువుల జంటను గుర్తించండి?**
ఎ) CO, NO బి) N_2O, CO_2
సి) N_2O, CO డి) CO_3, CO_2
39. **కింది వాటిలో శీతలీకరణ పదార్థం?**
ఎ) క్లోరిన్ ద్రవం బి) అమ్మోనియా ద్రవం
సి) సంపీడ్యత ఆక్సిజన్ డి) సంపీడ్యత హీలియం
40. **స్థిరోష్ణక ప్రక్రియలో వాయువు వ్యాకోచం చెందితే అది**
ఎ) చల్లగా మారుతుంది బి) వేడెక్కుతుంది
సి) చల్లగా మారదు, వేడెక్కదు డి) పైవేవీ కాదు
41. **వాయువుపై ----------పెంచి ద్రవీకరిస్తారు**
ఎ) ద్రవ్యరాశి బి) ఘనపరిమాణం
సి) పీడనం డి) ఉష్ణోగ్రత
42. **వాయువుల అణు సిద్ధాంతాన్ని మొదట ప్రతిపాదించింది?**
ఎ) న్యూటన్ బి) బాయిల్ సి) బెర్నౌలి డి) క్లాసియస్
43. **పీడనాన్ని పెంచి వాయు ఘనపరిమాణాన్ని తగ్గించే విధానాన్ని ఏమంటారు?**
ఎ) సంపీడ్యత బి) వ్యాపనం
సి) విసరణం డి) అధిశోషణం
44. **గ్రాహం విసరణ నియమాన్ని ఉపయోగించి బొగ్గు గనుల్లోని ఏ వాయువును గుర్తించవచ్చు?**
ఎ) ఆక్సిజన్ బి) మార్ష్ సి) హైడ్రోజన్ డి) క్లోరిన్
45. **O_2, N_2, H_2, CO_2 వంటి వాయువుల పీడనాన్ని దేని ద్వారా నిర్ణయిస్తారు?**
ఎ) బారోమీటర్ బి) మానోమీటర్
సి) స్టెరోమీటర్ డి) హైడ్రోమీటర్
46. **కింది వానిలో మంచి ఉష్ణ వాహకం?**
ఎ) గాజు బి) చెక్క సి) రాగి డి) కాగితం
47. **రసాయన శక్తిని ఉష్ణ శక్తిగా మార్చేది?**
ఎ) విద్యుత్ హీటర్ బి) టార్చిలైట్
సి) గ్యాస్ స్టవ్ డి) ఎలక్ట్రిక్ బల్బ్
48. **గాలిని ద్రవీకరించిన శాస్త్రవేత్త?**
ఎ) ఫారడే బి) లిండే
సి) దేవార్ డి) కామర్ లింగ్ ఓన్స్
49. **హైడ్రోజన్‌ను ద్రవీకరించిన మొదటి శాస్త్రవేత్త?**
ఎ) ఫారడే బి) లిడే సి) దేవార్ డి) కపిట్జా
50. **సీబెక్ ప్రభావానికి విపర్యం?**
ఎ) ఓమ్ నియమం బి) కిర్కాఫ్ నియమం
సి) జౌల్ నియమం డి) కూలోంబ్ నియమం

సమాధానాలు

1) బి	9) ఎ	17) బి	25) సి	34) బి	43) ఎ
2) సి	10) ఎ	18) డి	26) సి	35) బి	44) బి
3) ఎ	11) బి	19) బి	27) ఎ	36) ఎ	45) బి
4) బి	12) సి	20) సి	28) ఎ	37) సి	46) సి
5) డి	13) డి	21) ఎ	29) సి	38) బి	47) సి
6) బి	14) ఎ	22) బి	30) సి	39) బి	48) బి
7) సి	15) సి	23) ఎ	31) బి	40) ఎ	49) సి
8) బి	16) సి	24) డి	32) సి	41) సి	50) సి
			33) సి	42) సి	

అడ్మిషన్స్



బార్క్

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్(బార్క్) - **డిప్లొమా** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది ఏడాది వ్యవధి గల పోస్ట్ ఎమ్మెస్సీ ప్రోగ్రామ్.
విభాగం: రేడియోలాజికల్ ఫిజిక్స్
సీట్లు: 30(నాన్ స్పాన్సర్డ్ 25 కాగా స్పాన్సర్డ్ 5)
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(ఫిజిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 26 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నాన్ స్పాన్సర్డ్ అభ్యర్థులకు నెలకు రూ.9,300 ఇస్తారు
ఎంపిక: కామన్ ఎంట్రెన్స్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
కామన్ ఎంట్రెన్స్ టెస్ట్: సెప్టెంబరు 3
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 4 నుంచి 6 వరకు
పరీక్ష కేంద్రం & ఇంటర్వ్యూ వేదిక: New Training School Complex, Anushakti nagar, BARC, Trombay, Mumbai- 400094
అడ్మిషన్ ఫీజు: రూ.3000 **దరఖాస్తు ఫీజు:** రూ.200
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
వెబ్‌సైట్: recruit.barc.gov.in

క్యాట్ 2017

దేశంలోని పలు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) & ఇతర మేనేజ్‌మెంట్ సంస్థల్లో ప్రవేశానికి ఉద్దేశించిన **కామన్ అడ్మిషన్ టెస్ట్** (క్యాట్) 2017కు ప్రకటన విడుదలయింది.
అర్హత: ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
క్యాట్ 2017 స్కోర్ వ్యాలిడిటి: 2018 డిసెంబరు 31 వరకు
అభ్యర్థుల ఎంపిక: షార్ట్ లిస్ట్, రిటెన్ ఎబిలిటీ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
క్యాట్ 2017 జరుగు తేదీ: నవంబరు 26న
అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 18 నుంచి
దరఖాస్తు ఫీజు: రూ.1800(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.900)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం ప్రారంభం: ఆగస్టు 9 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
వెబ్‌సైట్: www.iimcat.ac.in

JOBS ఉద్యోగాలు

విశాఖ వైద్య విధాన పరిషత్

విశాఖపట్నంలోని ఏపీ వైద్య విధాన పరిషత్ - సంబంధిత ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 35
పోస్టులు - ఖాళీలు: గైనకాలజిస్ట్ 3, అనెస్థటిస్ట్ 5, పీడియాట్రీషియన్ 6, స్టాఫ్ నర్స్ 21
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణత + సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నర్స్ పోస్టులకు ఇంటర్ + డిప్లొమా(జనరల్ నర్సింగ్/ మిడ్ వైఫరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 5
చిరునామా: District Coordinator of Hospital Services, Peda Waltair, Opp. Govt. ENT Hospital, Dt. Cold Chain Complex Building, Visakhapatnam.

ఎన్ఐఆర్‌డిపిఆర్

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ & పంచాయితీ రాజ్ (ఎన్ఐఆర్‌డిపిఆర్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జాయింట్ డైరెక్టర్
విభాగం: ట్రైనింగ్ & డెవలప్‌మెంట్
అసిస్టెంట్ డైరెక్టర్ **ఖాళీలు:** 2
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
ప్రాజెక్ట్ ఆఫీసర్ **ఖాళీలు:** 5
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 12
వెబ్‌సైట్: www.nird.org.in, www.ddugky.info

At present member nations of NATO?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

FOR ALL COMPETITIVE EXAMS

1. **ICC Women's Cricket World Cup 2017 won by…**
   1) England 2) India
   3) South Africa 4) Australia
2. **105^{th} Indian Science Congress 2018 to be held in**
   1) Osmania University, Hyderabad
   2) S.V.University, Tirupati
   3) University of Mysore, Mysore
   4) University of Mumbai, Mumbai
3. **Find the wrong pair?**
   1) National Voters Day : January 25
   2) National Science Day : February 28
   3) National Mathematics Day : March 22
   4) National Civil Services Day : April 21
4. **Name the largest economy in the European Union (EU)?**
   1) United Kingdom 2) France
   3) Germany 4) None of these
5. **Which union ministry has launched an online complaint system "sexual harassment e-box" at workplace?**
   1) Ministry of Home Affairs
   2) Ministry of Law and Justice
   3) Ministry of Women and Child Development
   4) Ministry of Human Resource Development
6. **The United Nations declared 2017 as…..**
   1) International Year of Family Farming
   2) International Year of Soils
   3) International Year of Pulses
   4) International Year of Sustainable Tourism for Development
7. **Nobel Prizes are awarded every year in …..**
   1) 5 categories 2) 6 categories
   3) 7 categories 4) 8 categories
8. **Find the Indirect Tax?**
   1) Income Tax 2) Corporate Tax
   3) Gift Tax 4) Goods and Service Tax
9. **National Democratic Alliance (NDA) was founded in**
   1) 1998 2) 1999 3) 2000 4) None of these
10. **At present member nations of NATO?**
    1) 27 2) 28 3) 29 4) None of these
11. **Who is associated with Bachpan Bachao Andolan?**
    1) Medha Patkar 2) Anna Hazare
    3) Baba Amte 4) Kailash Satyarthi
12. **Income Tax Day observed every year in India on…..**
    1) June 29 2) July 24
    3) August 29 4) September 15
13. **Which country has recently declared total independence from IMF and World Bank (WB)?**
    1) North Korea 2) South Korea
    3) Bolivia 4) Myanmar
14. **Who is Takehiko Nakao?**
    1) The President of New Development Bank
    2) The President of Asian Development Bank
    3) The President of World Bank
    4) The President of Asian Infrastructure Investment Bank
15. **Who is the captain of Indian Cricket Team in ICC Women's World Cup 2017?**
    1) Harmanpreet Kaur 2) Poonam Raut
    3) Rajeshwari Gayakwad
    4) Mithali Raj
16. **Mossack Fonseca & Co., a law firm and corporate service provider, belongs to**
    1) Mauritius 2) Trinidad and Tobago
    3) Jamaica 4) Panama
17. **Ram Nath Kovind, the $14t^h$ President of India, assumed office on…..**
    1) 24 July 2017 2) 25 July 2017
    3) 26 July 2017 4) 27 July 2017
18. **Who was conferred with the Japan's imperial decoration 'Order of the Rising Sun' award for his contribution to fostering Japan-India ties?**
    1) Veerappa Moily 2) Shashi Tharoor
    3) Ashwani Kumar 4) None of these
19. **Rahul Chaudhari is associated with which sport?**
    1) Billiards 2) Hockey
    3) Shooting 4) Kabaddi
20. **Who among the following person is NOT associated with BRICS countries?**
    1) Mauricio Macri 2) Vladimir Putin
    3) Jacob Zuma 4) Xi Jinping
21. **Which of the following is correct regarding Grand Slim (Tennis) 2017?**
    1) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Australia Open 2017, by defeating Rafael Nadal (Spain).
    2) Rafael Nadal (Spain) is the winner of Men's Singles in French Open 2017, by defeating Stan Wawrinka (Switzerland).
    3) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Wimbledon Open 2017, by defeating Marin Cilic (Croatia).
    4) All of the above
22. **Who is the ambassador for Central Government's flagship Skill India campaign, with the National Skill Development Corporation?**



    1) Amitabh Bachchan
    2) Shah Rukh Khan
    3) Priyanka Chopra 4) None of these
23. **Match the following?**

Company	Chairman
A. Amazon.com	(i) Mary Barra
B. General Motors	(ii) Jeff Bezos
C. IBM	(iii) Larry Ellison
D. Orcale Corporation	(iv) Mark Zuckerberg
E. Facebook	(v) Ginni Rometty

	A	B	C	D	E
1)	(v)	(iv)	(iii)	(ii)	(i)
2)	(i)	(ii)	(iii)	(iv)	(v)
3)	(i)	(iii)	(v)	(ii)	(iv)
4)	(ii)	(i)	(v)	(iii)	(iv)

24. **Shikha Sharma is the MD & CEO of……**
    1) Kotak Mahindra 2) AXIS Bank
    3) HDFC Bank 4) ICICI Bank
25. **The Fiscal Responsibility and Budget Management (FRBM) Committee headed by...**
    1) Arvind Subramanian
    2) Arvind Panagariya
    3) Ajit Kumar Doval
    4) Nand Kishore Singh (N. K. Singh)
26. **The 18th Anniversary of 'Kargil Vijay Diwas' was observed recently on…..**
    1) 24 July 2) 25 July 3) 26 July 4) 27 July
27. **The Insurance Regulatory and Development Authority of India (IRDAI) is head quartered at..**
    1) New Delhi 2) Mumbai
    3) Chennai 4) Hyderabad
28. **Mayawati is resigned from Rajya Sabha recently. She is the national President of …..**
    1) Bahujan Samaj Party (BSP)
    2) Samajwadi Party (SP)
    3) Nationalist Congress Party (NCP)
    4) All India Trinamool Congress (AITC)
29. **The World Economic Outlook (WEO) is a survey conducted and published by…..**
    1) World Trade Organisation (WTO)
    2) World Economic Forum (WEF)
    3) International Monetary Fund (IMF)
    4) Organisation for Economic Co-operation and Development (OECD)
30. **Which of the following is a nodal statutory agency responsible for protecting and promoting public health in India through the regulation and supervision of food safety?**
    1) FICCI 2) FIPO
    3) FSSAI 4) None of these
31. **Which of these are payment banks in India?**
    1) Airtel Payments Bank
    2) Paytm Payments Bank
    3) India Post Payments Bank
    4) All of the above
32. **Global Conference on Cyber Space (GCCS) 2017, the world's largest conference on cyber space and related issues, will be held in November 2017 in..**
    1) New Delhi 2) Mumbai
    3) Bengaluru 4) Hyderabad
33. **What is the 'Malabar Exercise 2017'?**
    1) It is the naval exercise amongst USA, UK and India.
    2) It is the naval exercise amongst Russia, Japan and India.
    3) It is the naval exercise amongst USA, Japan and South Korea.
    4) It is the naval exercise amongst USA, India and Japan.
34. **Which country faced highest number of terrorist attacks in 2016? (According to the Country Report on Terrorism released by the US State Department)**
    1) Iraq 2) Afghanistan 3) India 4) Pakistan
35. **Tedros Adhanom Ghebreyesus (Ethiopia) is the Director General of………**
    1) WTO 2) WHO 3) ILO 4) WEF
36. **Find the correct statement?**
    1) The Cabinet Committee on Economic Affairs (CCEA) has approved sale of government's 51.11% stake along with management control in HPCL to ONGC.
    2) The Union Ministry of Rural Development launched Aarambh mobile app for performance based maintenance contracting and community contracting for maintenance of rural roads.
    3) The Union Ministry of Earth Science has launched Sagar Vani, an integrated information dissemination system that will serve the coastal community, especially the fishermen community with the advisories and alerts towards their livelihood as well as their safety at Sea.
    4) All of the above
37. **Name the trophies/Cups which are associated with Tennis?**
    1) Davis Cup 2) Hopman Cup
    3) Fed Cup 4) All of the above
38. **The current Central Vigilance Commissioner of India?**
    1) K.K.Venugopal 2) K.V.Chowdary
    3) Achal Kumar Jyoti 4) R.K.Mathur

Answers

		11) 4	18) 3	25) 4	32) 1
		12) 2	19)4	26) 3	33) 4
1) 1	6) 4	13) 3	20) 1	27) 4	34) 1
2) 1	7) 2	14) 2	21) 4	28) 1	35) 2
3) 3	8) 4	15) 4	22) 3	29) 3	36) 4
4) 3	9) 1	16) 4	23) 4	30) 3	37) 4
5) 3	10) 3	17) 2	24) 2	31) 4	38) 2

JOBS ఉద్యోగాలు

పవర్ గ్రిడ్

న్యూఢిల్లీలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్-నార్త్ ఈస్టరన్ రీజియన్ పవర్ సిస్టం ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్‌కోసం కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 382

పోస్టులు - ఖాళీలు: ఫీల్డ్ ఇంజనీర్(ఎలక్ట్రికల్ 80, సివిల్ 42), ఫీల్డ్ సూపర్‌వైజర్(ఎలక్ట్రికల్ 192, సివిల్ 63), ఫీల్డ్ ఆఫీసర్(ఎన్విరాన్‌మెంట్ & సోషల్ మేనేజ్‌మెంట్)5

కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు

అర్హత: 55 శాతం మార్కులతో ఇంజనీర్ పోస్టులకు (బిఇ/ బిటెక్)(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్)/ బిఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి. సూపర్‌వైజర్ పోస్టులకు సంబంధిత విభాగంలో 55 శాతం మార్కులతో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: 29 ఏళ్లు మించరాదు

ఎంపిక: ఇంజనీర్ పోస్టులకు అభ్యర్థులను రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు. సూపర్‌వైజర్ పోస్టులకు టెక్నికల్ నాలెడ్జ్ టెస్ట్, ఆప్టిట్యూడ్ టెస్ట్, డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ ద్వారా ఎంపిక ఉంటుంది.

ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3 నుంచి

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16

వెబ్‌సైట్: www.powergridindia.com

హెచ్‌సిఎల్

హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్(హెచ్‌సిఎల్)- ట్రేడ్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్‌కు దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 42

ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 20, ఎలక్ట్రీషియన్ 16, వెల్డర్ 3, మెషినిస్ట్ 1, టర్నర్ 2

అర్హత: పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు 60 శాతం మార్కులతో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి.

వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి.

ట్రైనింగ్ వ్యవధి: ఏడాది

స్టయిపెండ్: రెండేళ్ల ఐటిఐ అభ్యర్థులకు నెలకు రూ.5148 కాగా ఏడాది ఐటిఐ కోర్సు చేసిన అభ్యర్థులకు రూ.4576

ఎంపిక: రాత పరీక్ష ద్వారా

రాత పరీక్ష: సెప్టెంబరు 10న

దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 19

చిరునామా: Ch Mgr.(HR)R&E, Indian Copper Complex, PO- Moubhandar - 832103, East Singhbhum, Jharkhand

వెబ్‌సైట్: www.hindustancopper.com

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్(బిఇసిఐఎల్)- **ఆఫీస్ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

ఖాళీలు: 25

అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. అడ్మినిస్ట్రేషన్ రంగంలో మూడేళ్ల అనుభవం ఉండాలి.

వయసు: 21 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి

వేతనం: నెలకు రూ.21,000

ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటరాక్షన్/ డిస్కషన్ ద్వారా

పరీక్షల వివరాలు: జనరల్ అవేర్‌నెస్, ఇంగ్లీష్ గ్రామర్, ఇంగ్లీష్ రైటింగ్ అంశాలకు సంబంధించి రాత పరీక్ష ఉంటుంది. స్కిల్ టెస్ట్‌లో వర్డ్, ఎక్సెల్& పవర్ పాయింట్ అంశాలమీద కంప్యూటర్ నాలెడ్జ్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ఉంటాయి.

దరఖాస్తు ఫీజు: 300

ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.

దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 18

చిరునామా: Assistant General Manager (HR), Corporate Office , BECIL Bhawan, c - 56/ A-17, Sector - 62, Noida 201307

వెబ్‌సైట్: www.becil.com



విలేకరుల సమావేశంలో పవన్ కల్యాణ్

జనసేన జోష్

● గన్నవరం నుంచి సచివాలయం వరకు ర్యాలీ
● మార్గం మధ్యలో పవన్ అభివాదం
● ట్రాఫిక్ రద్దీతో వాహనాలను మళ్లించిన పోలీసులు

ఆంధ్రజ్యోతి, విజయవాడ: విజయవాడ నగరంలో జనసేన జోష్ కనిపించింది. ఉద్దానం కిడ్నీ బాధితుల సమస్యలపై సీఎంతో చర్చించడానికి ఆ పార్టీ నేత పవన్ కల్యాణ్ సోమవారం విజయవాడకు వచ్చారు. ఆయనకు అభిమానులు, జనసేన పార్టీ కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. గన్నవరం విమానాశ్రయం నుంచి వెలగపూడిలోని సచివాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కారులు, మోటారుసైకిళ్లపై పార్టీ జెండాలతో హడావుడి చేశారు. మార్గం మధ్యలో పవన్ వాహనంలో నుంచి బయటకు వచ్చి ప్రజలకు అభివాదం చేశారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్ రద్దీ పెరిగిపోవడంతో పోలీసులు ర్యాలీలోని కొన్ని వాహనాలను దారి మళ్లించారు. బైక్‌లను ఒక మార్గంలోకి, కారులను మరో మార్గంలోకి పంపించారు. బెంజ్ సర్కిల్ వద్దకు వచ్చే సరికి మోటారు బైక్‌లను ఎంజీ రోడ్డులోకి పంపించారు. ర్యాలీలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పవన్ బస చేసిన మురళీ ఫార్చ్యూన్ హోటల్ వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసిన వాహనాలను మళ్లించారు. పవన్‌ను చూడడానికి అభిమానులు భారీగా ఇక్కడికి తరలిరావడంతో కొంత అలజడి కనిపించింది.



విజయవాడ నగరంలో సందడిగా బైక్ ర్యాలీ చేస్తున్న పవన్ అభిమానులు





పవన్ కల్యాణ్‌ను చూసేందుకు వేచిఉన్న మహిళా కార్యకర్తలు, అభిమానులకు అభివాదం చేస్తున్న పవన్ కల్యాణ్

రూ.7.50 కోట్లతో మందడం ప్రధాన రహదారి అభివృద్ధి

ఆంధ్రజ్యోతి, అమరావతి: రాజధాని గ్రామాల్లో ఒకటైన మందడం నుంచి సాగే ప్రధాన రహదారిని రూ.7.50 కోట్లతో అభివృద్ధి పరచాలని సీఆర్డీయే నిర్ణయించింది. ఈ గ్రామం మీదుగా వెళ్లే మంగళగిరి-రాయపూడి రోడ్డును సుమారు 2 కిలోమీటర్ల మేర (మందడం గ్రామ హద్దులకు లోబడి) పూర్తి స్థాయిలో పటిష్టపరచడంతోపాటు అభివృద్ధి పరచేందుకు ఈ నిధులను వెచ్చించనున్నారు. రాజధానిగా అమరావతి ప్రకటన అనంతరం ఒక్కసారిగా వాహనాల రాకపోకలు పెరగడంతో ఆ ప్రాంతంలోని పెద్ద గ్రామాల్లో ఒకటైన మందడం వద్ద ట్రాఫిక్ చిక్కులు ఎక్కువయ్యాయి. వెలగపూడిలో తాత్కాలిక సచివాలయ సముదాయం ప్రారంభం అనంతరం ఈ గ్రామం మీదుగా ప్రయాణాలు సాగించే వాహనాల సంఖ్య మరింత పెరిగి, పరిస్థితి తీవ్రరూపం దాల్చింది. ఈ ఇక్కట్లను తొలగించేందుకు మందడం పరిధిలో ఈ రహదారికి ఇరువైపులా ఉన్న ఆక్రమణలను కొన్ని నెలల క్రితం తొలగించి, రోడ్డును విస్తరించారు. దీనివల్ల ఇబ్బందులు కొంత తగ్గినప్పటికీ పూర్తిగా మాత్రం తొలగలేదు. పైగా అతి త్వరలోనే రాజధానిలోని పరిపాలన, న్యాయనగరాలకు సంబంధించిన నిర్మాణ పనులు ప్రారంభం కాబోతున్నాయి. వీటికి అవసరమైన నిర్మాణ సామగ్రి, యంత్ర పరికరాల చేరవేతలో ఈ రోడ్డే కీలకం కానుంది. ఈ నేపథ్యంలో మందడం పరిధిలో ఈ రోడ్డును పటిష్టపరచేందుకు సీఆర్డీయే టెండర్లను పిలిచింది. వీటి సమర్పణకు ఆగస్టు 9వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు అవకాశమిచ్చింది.

రూ.3.80 కోట్లతో రోడ్డు నిర్మాణం..

వెలగపూడిలోని సెక్రటేరియట్‌కు ఉత్తరం వైపున ఉన్న ప్రహరీగోడ పక్కగా మల్కాపురం- ఐనవోలు ఆర్ అండ్ బీ రహదారిని కలిపే రోడ్డు నిర్మాణానికి కూడా సీఆర్డీయే బిడ్లను ఆహ్వానించింది. దీని అంచనా వ్యయం రూ.3.80 కోట్లు. దీని టెండర్ల స్వీకరణకు ఆగస్టు 8ని గడువుగా పేర్కొంది.

సుబ్బారావు సేవలు ఎనలేనివి

సీఆర్డీయే కమిషనర్ సీహెచ్ శ్రీధర్



సుబ్బారావును సత్కరిస్తున్న శ్రీధర్, రామమనోహరరావు

ఆంధ్రజ్యోతి, అమరావతి: సీఆర్డీయే ఫైనాన్స్ మేనేజర్‌గా అమరావతికి అవసరమయ్యే నిధుల సేకరణకు చెన్నుపాటి సుబ్బారావు ఎంతో కృషి చేశారని కమిషనర్ డాక్టర్ సీహెచ్ శ్రీధర్ కొనియాడారు. సోమవారం పదవీ విరమణచేసిన సుబ్బారావుకు విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన అభినందన సభలో శ్రీధర్ ప్రసంగించారు. అదనపు కమిషనర్ వి.రామమనోహరరావు, వివిధ విభాగాల అధికారులు తమ ప్రసంగాల్లో జన్మనిచ్చిన తల్లిదండ్రులు, భార్యాపిల్లల సమక్షంలో సుబ్బారావు పదవీవిరమణ సత్కారం అందుకోవడం ఎంతో అదృష్టమన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్, రామమనోహరరావు తదితరులు ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం సుబ్బారావు మాట్లాడుతూ తన ఉద్యోగ జీవితం ఎంతో సంతృప్తికరంగా సాగిందంటూ తనకు అడుగడుగునా సహకరించిన ఉన్నతాధికారులు, ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సీఆర్డీయే డైరెక్టర్లు కె.పాలేశ్వరరావు (అకౌంట్స్ అండ్ ఫైనాన్స్), ఆర్. రామకృష్ణారావు (ప్లానింగ్), వి.రాముడు (డెవలప్‌మెంట్ ప్రమోషన్), జేఎస్సార్కే శాస్త్రి (స్ట్రాటజీ), ప్రిన్సిపల్ ప్లానర్ ఎన్.ఆర్.అరవింద్, సీనియర్ ప్లానింగ్ ఆఫీసర్ జి.నాగేశ్వరరావు, ఆఫీస్ మేనేజ్‌మెంట్ జాయింట్ డైరెక్టర్ వి.శ్రీనివాసరావు, లీగల్ మేనేజర్ ఎం.రవి, అధికారులు, సుబ్బారావు కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జీవిత చరిత్రపై టెలి సీరియల్

● అంబేద్కర్‌గా వర్ల రామయ్య

విజయవాడ (కబేళా) : స్థానిక విద్యాధరపురంలో ఏపీ హౌసింగ్ బోర్డు ఛైర్మన్ వర్ల రామయ్య నివాసంలో ఏపీ సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితచరిత్రపై సోమవారం షూటింగ్ జరిగింది. ఇందులో సీరియల్ క్లైమాక్స్(చివరి)సన్నివేశాలను వర్ల రామయ్యపై దర్శకుడు దిలీప్ రాజా చిత్రీకరించారు. ఏపీ హౌసింగ్ బోర్డు ఛైర్మన్ వర్ల రామయ్య అంబేద్కర్ పాత్ర పోషిస్తున్నారు. పార్లమెంట్‌లో అంబేద్కర్ ఉపన్యాసం, న్యాయశాఖమంత్రిగా ప్రమాణ స్వీకారం, బుద్ధిజం తీసుకుంటున్న సన్నివేశాలను చిత్రీకరించినట్లు దర్శకుడు తెలిపారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు ప్రతిరోజు రాత్రి 7.30 గంటలకు దూరదర్శన్ సప్తగిరి చానెల్‌లో ఈ కార్యక్రమం ప్రసారమవుతుందని తెలిపారు. బాల్యంలో అంబేద్కర్ పాత్రను మాస్టర్ వార్షిక్ చేయగా, విద్యార్థి దశలో షణ్ముక, విదేశాల్లో చదుకునే పాత్రను గోవాడ వెంకట్, అంతిమ దశ పాత్రను వర్ల రామయ్యలు పోషించారన్నారు. లాలాల జపతిరాయ్ పాత్రను ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యరావు, దుర్గాబాయి దేశ్‌ముఖ్ పాత్రలో పాయకరావు పేట ఎమ్మెల్యే అనీత, భగత్‌సింగ్ మద్ధతుదారులైన ప్రీతిలత వాడేకర్ ప్రాతలో నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యలు నటించినట్లు తెలిపారు. గాంధీజీ పాత్రలో సోమేష్ గౌడ్, నెహ్రూగా అనేష్‌కుమార్‌రాజు, భగత్‌సింగ్‌గా చాణిక్య, అంబేద్కర్ గురువుగా సినీనటుడు నరసింహారావు, అంబేద్కర్ తల్లిదండ్రుల పాత్రల్లో బెజవాడ నాగమణి, బార్గవ్‌లు నటించారు. క్లైమాక్స్ చిత్రీకరణతో 100 భాగాల సీరియల్ నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు. ఈ బాధ్యతను తనకు అప్పగించిన సీఎం చంద్రబాబుకు, మంత్రి నక్కా ఆనంద్‌బాబుకు దర్శకుడు కృతజ్ఞతలు తెలిపారు.



అంబేద్కర్ పాత్రధారి వర్ల రామయ్యపై సన్నివేశం చిత్రీకరిస్తున్న దర్శకుడు

చిన్న పరిశ్రమలకు సహకారం అందించాలి

ఏపీ ఇండస్ట్రియల్ ఫెడరేషన్ అధ్యక్షుడు బీవీ రామారావు



బీవీ రామారావు

అమరావతి: రాష్ట్రంలో గ్రామ స్థాయి నుంచి చిన్న పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందించాలని ఏపీ ఇండస్ట్రియల్ ఫెడరేషన్ అధ్యక్షుడు బీవీ రామారావు కోరారు. సోమవారం అమరేశ్వరాలయం సందర్శించిన రామారావు స్వామివార్లను దర్శించుకుని అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పరిశ్రమల ఏర్పాటు, రుణ మంజూరులో సబ్సిడీలకు బదులుగా పరిశ్రమల తీరును బట్టి స్థలాలను, ఉచిత విద్యుత్‌ను ఇవ్వడం ద్వారా చిన్న పరిశ్రమలు దీర్ఘకాలిక మనుగడ సాగిస్తాయన్నారు. ఈ విషయమై జిల్లాల వారిగా బ్యాంక్ అధికారులు, పరిశ్రమల శాఖ అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు రెండవ తేదీన జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల వారితో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 9వ తేదీ తిరుపతిలో చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల పరిధిలో సమావేశం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో పరిశ్రమ ఔత్సాహకులు కూడా హాజరు కావచ్చునని తెలిపారు.

ఎస్సీ న్యాయవాదులకు వృత్తి శిక్షణ

దరఖాస్తులు ఆహ్వానిస్తున్న సాంఘిక సంక్షేమ శాఖ

గుంటూరు(విద్య): సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 2017-18 విద్యాసంవత్సరానికి ఎస్సీ న్యాయవాదులకు వృత్తి శిక్షణ, నైపుణ్యం పెంపుకోసం శిక్షణ ఇవ్వనున్నట్లు జేడీ ఆర్.మల్లికార్జునరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థుల వార్షిక ఆదాయం రూ.2లక్షల లోపు ఉండాలని, దరఖాస్తుదారులు న్యాయవాద పట్టభద్రులై ఉండాలని తెలిపారు. నెలకు రూ.1000 చొప్పున మూడేళ్లు శిక్షణ భృత్తి చెల్లిస్తామని పేర్కొన్నారు. శిక్షణా సమయంలో రూ.6000 విలువైన గ్రంథాలు, సామాగ్రి కొనుగోలు కోసం అందజేస్తామని వివరించారు. దరఖాస్తులు ఇతర వివరాల కోసం ఈనెల 7వ తేదీలోగా సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. అభ్యర్థులు నిర్ధేశించిన ధ్రువీకరణ పత్రాలు జతచేయాలని తెలిపారు.



హనుమయ్యనగర్ రెండో లైనులో సగంలోనే ఆగిన ఇంటి నిర్మాణం

ఇ(బి)ల్లెప్పుడు?

● ఎన్టీఆర్ గృహనిర్మాణానికి గ్రహణం ● లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులో జాప్యం

ఆన్‌లైన్ - న్యూస్ నెట్‌వర్కు : అందరికీ పక్కా ఇల్లు ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఎన్టీఆర్ గృహ నిర్మాణాలు చేపట్టింది. అయితే క్షేత్ర స్థాయిలో శాఖల నడుమ సమన్వయం కొరవడడంతో లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులో జాప్యం జరుగుతోంది. బేస్‌మెంట్, లింటల్, రూఫ్, శ్లాబ్ స్థాయిలో బిల్లులు మంజూరు చేయాల్సిన గృహనిర్మాణ సంస్థ ఏవేవో కారణాలు పేర్కొంటూ జాప్యం చేస్తున్నది. దీంతో మధ్యలో పనులు ఆపలేక లబ్ధిదారలు అప్పులు చేయాల్సి వస్తున్నది. నగరంలో మొత్తం 10 వేల ఇళ్లు మంజూరు కాగా ఇప్పటివరకు 3,015 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమై వివిధ దశల్లో ఉన్నాయి. ప్రభుత్వం ఒక్కో గృహ నిర్మాణానకి రూ.2.50 లక్షలను వివిధ దశల్లో మంజూరు చేస్తుంది. లబ్ధిదారుల్లో ఎక్కువమందికి జన్‌ధన్ ఖాతాలు ఉండటంతో ప్రభుత్వం తొలుత ఆయా ఖాతాల్లో నగదు జమ చేసింది. అయితే ఆ ఖాతాల్లో నెలకు రూ.10 వేలకు మించి తీసుకోకూడదు. రూ.50 వేలకు మించి లావాదేవీలు జరపడానికి వీలు పడదు. దీంతో లబ్ధిదారులు ఖాతాల్లో పడిన నగదు తీసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. పొజిషన్ సర్టిఫికెట్ల జారీ విషయంలో కలెక్టర్ ఉత్తర్వులను ఆయా శాఖల అధికారులు పట్టించుకోవడంలేదు. పొజిషన్ సర్టిఫికెట్లు లేక అనేకమందికి బిల్లులు నిలిపేశారు. బిల్లులు చెల్లింపుల్లో ఆన్‌లైన్ సమస్యలు కూడా ఎదురవుతున్నాయి. ప్రతి లబ్ధిదారుడు తన ఆధార్‌తో నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో అనుసంధానం చేయాల్సి ఉంది. ఈ ప్రక్రియ ముందుకు సాగడం లేదు. ఆన్‌లైన్‌పై అవగాహన లేక లబ్ధిదారుడు బిల్లులు పొందలేక పోతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బిల్టప్ ఏరియా 400 చదరపు అడుగుల వరకు ఉండాలి. ఒకవేళ కింద అంత బిల్టప్ ఏరియా రాకపోతే మొదటి అంతస్తు నిర్మించాలి.



కృష్ణబాబుకాలనీ రెండో లైనులో ఇంటి నిర్మాణం పూర్తయినా నేటికీ బిల్లులు విడుదల కాలేదు

అప్పటికీ సరిపోకపోతే రెండో అంతస్తు నిర్మించాలి. అప్పుడే బిల్లులు విడుదలౌతాయని అధికారులు చెప్పారు. దీంతో లబ్ధిదారులు చాలా చోట్ల జీ+1, జీ+2 భవనాలు నిర్మించారు. బ్రాడీపేట శివారు ప్రాంతంలో 30 చదరపు గజాలు మాత్రమే ఉండటంతో ఆ ప్రాంత లబ్ధిదారులు జీ+2 నిర్మించాల్సి వచ్చింది. అంతస్తు పెరగడంతో ప్రభుత్వం మంజూరు చేసిన మొత్తం సరిపోక అప్పులు తెచ్చి కడుతున్నారు. కొంతమంది ఇల్లు మంజూరు కావడంతో ఉన్న ఇంటిని కూల్చేశారు. అద్దె ఇంట్లో ఉంటూ ప్రభుత్వం నుంచి బిల్లులు వస్తాయన్న ఆశతో అప్పులు తెచ్చి పక్కా ఇంటిని నిర్మించుకుంటున్నారు. అయితే రూఫ్ లెవల్ వరకు నిర్మాణం పూర్తి చేసుకున్నా లబ్ధిదారులకు బిల్లుల విషయంలో రెవెన్యూ, హౌసింగ్ అధికారులు చుక్కలు చూపిస్తున్నారు. లంచాల కోసం నిబంధనల ముసుగులో వేధిస్తున్నారని లబ్ధిదారులు వాపోతున్నారు.

అప్పుల ఊబిలోకి



బిబిఖాతూన్, బ్రాడీపేట 4/21వ లైను

మాకు 65 చదరపు గజాల స్థలం ఉంది. ఈ సంవత్సరం జనవరిలో జన్మభూమి గ్రామ సభలో ఎన్‌టీఆర్ గృహనిర్మాణానికి దరఖాస్తు పెట్టుకోగా మంజూరు చేశారు. దీంతో అప్పులు తీసుకొచ్చి ఇంటి నిర్మాణం ప్రారంభించాం. హౌసింగ్, కార్పొరేషన్ అధికారులు నాలుగైదు సార్లు వచ్చి చూశారే తప్ప బిల్లు మంజూరు చేయలేదు. అదేమంటే మీది బీ-ఫారం పొజిషన్ సర్టిఫికేట్ కావాలి, ఇప్పిస్తామన్నారు. దీంతో ఇప్పటివరకు రూ.4 లక్షలు ఖర్చు పెట్టి శ్లాబు దశని కూడా పూర్తి చేశాం. ఒక్క సిమెంట్ కట్ట కాని ఒక్క రూపాయి నగదు కాని విడుదల కాలేదు. బిల్లులు విడుదల చేయకపోతే కుటుంబం అప్పుల ఊబిలో కూరుకుపోవాల్సి వస్తుంది.

అన్నీ ఉన్నా బిల్లులు విడుదల చేయడం లేదు



జీ కొండయ్య, బ్రాడీపేట 6/18

బ్రాడీపేట శివారులో 35 చదరపు గజాల స్థలంలో ఏప్రిల్‌లో ఇంటి నిర్మాణం ప్రారంభించాను. అధికారులు వచ్చి చూసి బేస్‌మెంట్, లెంటల్, శ్లాబు దశలో బిల్లులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటివరకు రూ.2.20 లక్షలు అప్పు తీసుకొచ్చి శ్లాబు పూర్తి చేశాను. అన్ని డాక్యుమెంట్‌లు ఉన్నా ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా చెల్లించలేదు. ఆటోడ్రైవర్‌గా పని చేసే నేను స్తోమత మేరకు అప్పులు తీసుకురాగలిగాను. ఇకపై రూపాయి బయట నుంచి తీసుకురాలేని పరిస్థితి.

ఉన్న ఇల్లూ పాయే



షేక్ బీబీ (కృష్ణబాబుకాలనీ రెండో లేన్)

ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద ఇల్లు నిర్మించి బిల్లులు రాక అప్పులలో కూరుకుపోయాం. పథకం మంజూరుతో రేకుల ఇంటిని పడేసి కొత్త ఇంటి నిర్మాణం చేపట్టాను. ఇల్లు మంజూరైన కొన్ని రోజులకు 20 కట్టలు సిమెంటు ఇచ్చారు. నేటి వరకు ఒక్క బిల్లు కూడా ఇవ్వలేదు. అప్పులు తీర్చలేక కుమారుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఉన్న ఇంటిని తొలగించి ప్రస్తుతం అద్దెకు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

బిల్లు అడిగితే షరతులు



రాణి(పాత గుంటూరు, శివాలయం వెనుక వీధి)

గత ఏడాది డిసెంబర్‌లో ఇల్లు మంజూరైంది. దీంతో అప్పటి వరకు ఉన్న పూరింటిని కూల్చివేసి అద్దింట్లోకి వెళ్ళాం. రూ.3.5 లక్షలు వెచ్చించి రూఫ్ లెవల్ వరకు నిర్మాణం చేపట్టాను. మొదటి బిల్ ఇవ్వాలని వెళ్తే ప్లాన్ కావాలని, అది తెస్తే పొజిషన్ సర్టిఫికేట్ కావాలని హౌసింగ్ షరతులు విధించారు. పొజిషన్ సర్టిఫికేట్ కోసం రెవెన్యూ అధికారులను అడిగితే వారసత్వంగా వచ్చిన బీ ఫారానికి పొజిషన్ సర్టిఫికెట్ అవసరంలేదన్నారు. నీవు రామయ్య వారసులేనని గ్యారంటీ ఏమిటని హౌసింగ్ అధికారులు ప్రశ్నించగా డెత్ సర్టిఫికెట్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, బీపారం, ప్లాను, ఇంటిపన్ను, కరెంటు బిల్లులను చూపినా ససేమిరా అన్నారు. దీంతో మూడు నెలలుగా ఇంటి నిర్మాణం ఆగిపోయింది.

8 నెలలుగా ఎదురు చూపులు



బడుగు అన్నపూర్ణమ్మ (హనుమయ్యనగర్ రెండో లేను)

అధికారులు ఎన్టీఆర్ ఇల్లు మంజూరు చేస్తున్నట్లు ధ్రువ పత్రం ఇచ్చారు. దీంతో అప్పులు చేసి లింటల్ వరకు భవనాన్ని నిర్మించాను. ఎనిమిది నెలలుగా గృహ రుణం అందలేదు. దీంతో ఇంటి నిర్మాణం సగంలోనే ఆగిపోయింది.

బిల్లులు మంజూరు బ్రేక్



కుర్రా లక్ష్మీపద్మావతి (పాతగుంటూరు, పొత్తూరు వారి వీధి)

ఎన్టీఆర్ గృహానికి దరఖాస్తు చేసుకోగా వర్క్ఆర్డర్ ఇచ్చారు. 2017 జనవరిలో స్లాబ్ వేశాను. సుమారు రూ.3 లక్షలు వరకు ఇంటికి ఖర్చు చేశాను. అదేనెల్లో బిల్లుకు దరఖాస్తు చేసుకోగా ఇంత వరకు ఒక్క రూపాయి కూడా రాలేదు. దీంతో ఇంటి నిర్మాణం ముందుకు జరగక మధ్యలోనే నిలిచిపోయింది.

విశ్రాంత ఉద్యోగులను ఆదర్శంగా తీసుకోండి

● వీసీ ఆచార్య రాజేంద్ర ప్రసాద్

ఏఎన్‌యూ : వర్సిటీ పరిధిలో వివిధ విభాగాల్లో అవిరళ కృషి సల్పిన విశ్రాంత ఉపాధ్యాయులను నేటి తరం ఉద్యోగులు ఆదర్శంగా తీసుకోవాలని వీసీ ఆచార్య ఏ.రాజేంద్ర ప్రసాద్ అన్నారు. సోమవారం డైక్‌మెన్ ఆడిటోరియంలో వికాస ఆధ్వర్యంలో ఉద్యోగుల పదవీ విరమణ సభ జరిగింది. డిప్యూటీ రిజిస్ట్రార్ డి.సత్యనారాయణ, సూపరింటెండెంట్ బి.నాగేశ్వరరావులు ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కేఆర్‌ఎస్ సాంబశివారవు, మాజీ వీసీ ఆచార్య కె.వియన్నారావు, వికాస అధ్యక్ష, కార్యదర్శులు బి.పుల్లారావు, ఎన్.నాగేశ్వరరావు, కో శాధికారి కె.యేషయ్య, సంయుక్త కార్యదర్శిలు జె.శ్రీనివాసరావు, కె.భానుప్రసాద్, కార్యవర్గ సభ్యులు రెడ్డి ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రీ పీహెచ్‌డీ ఫలితాలు విడుదల..

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిశోధన విభాగం ఆధ్వర్యంలో జనవరిలో నిర్వహించిన ఎంఫిల్, ప్రీ పీహెచ్‌డీ పార్ట్ -1 పరీక్ష ఫలితాలను వీసీ ఆచార్య ఎ.రాజేంద్ర ప్రసాద్ సోమవారం విడుదల చేశారు. వీసీ కార్యాలయంలో ఫలితాల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వీసీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ యూజీసీ 2016 నిబంధనల మేరకు త్వరలో పరిశోధన కోర్సుల ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ చేస్తామన్నారు. ఈ విషయంపై వర్సిటీ ఓఎస్‌డీ ఆచార్య ఏవీప దత్తాత్రేయరావు, అకడమిక్ విభాగం జేఆర్ ముత్తయ్యలను కమిటీగా ఏర్పాటు చేశామన్నారు. యూజీసీ 2016 నిబంధనలను త్వరలో జరిగే అకడమిక్ సెనేట్‌లో చర్చించి ఆమోదించాల్సి ఉందన్నారు. జనవరిలో జరిగిన ఫలితాల్లో 869 మందికి 758 పరిశోధకులు ఉత్తీర్ణత సాధించారన్నారు. ఫలితాలను వర్సిటీ వెబ్‌సైట్ నుంచి పొందవచ్చన్నారు. కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ఆచార్య కేఆర్‌ఎస్ సాంబశివరావు, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య విక్టర్‌బాబు, పరిశోధన విభాగం కోఆర్డినేటర్ ఆచార్య రత్నషీలామణి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ అంజిరెడ్డి, సూపరింటెండెంట్ సబిత, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



డిప్యూటీ రిజిస్ట్రార్ సత్యనారాయణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న వీసీ ఆచార్య రాజేంద్రప్రసాద్

ఎకనామిక్స్ విభాగాన్ని సందర్శించిన ఫిన్‌లాండ్ బృందం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలోని ఎకనామిక్స్ విభాగాన్ని ఫిన్‌లాండ్ బృందం సోమవారం సందర్శించింది. ఫిన్‌లాండ్‌లోని బయో అకాడమీ సీఈవో డాక్టర్ లీసా బృందం ఎకనామిక్స్ విభాగాన్ని సందర్శించింది. ఎకనమిక్స్ విభాగాధిపతి డాక్టర్ కె.మధుబాబుతో పోస్ట్ డాక్టరల్ ఫెలోషిప్‌పై ఫిన్‌లాండ్ బృందం చర్చించింది. త్వరలో ఎకనామిక్స్ విభాగంతో బయో అకాడమీ ఫిన్‌లాండ్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకునే అవకాశం ఉంది. ఈ విభాగంలో జరుగుతున్న వివిధ పరిశోధనాంశాలు.. ప్రధానంగా పర్యావరణ అర్ధశాస్త్రం, వ్యవసాయ రంగం వంటి పరిశోధనలపై ఫిన్‌లాండ్ బృందం ఆసక్తి కనబర్చినట్లు విభాగాధిపతి డాక్టర్ కె.మధుబాబు తెలిపారు. విద్యా, పరిశోధన అంశాలపై ఫిన్‌లాండ్ బృందం ఎకనామిక్స్ విభాగంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకునే అవకాశం ఉంది.

విద్యారంగంలో ఈ - లెర్నింగ్ పాత్ర కీలకం..

ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యారంగంలో ఈ-లెర్నింగ్ పాత్ర కీలకమని ఏపీ ఐఎస్‌సీ కమిషనర్ డాక్టర్ బి.సుందర్ బాలకృష్ణ అన్నారు. విశ్వవిద్యాలయం కామర్స్ విభాగం ఆధ్వర్యంలో గ్రీన్ బిజినెస్ డెవలప్‌మెంట్ ఫండ్ అంశంపై కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుందర్ బాలకృష్ణ మాట్లాడుతూ డిజిటలైజేషన్‌లో మార్పులు, ఈ - లెర్నింగ్, ఈ కామర్స్, మీ సేవ వంటి సదుపాయాలు, వినియోగదారుల సంతృప్తి వంటి అంశాలపై వివరించారు. ఫిన్‌లాండ్ బయో అకాడమీ సీఈవో డాక్టర్ లీసా మాట్లాడుతూ వన నిర్మూలనతో పర్యావరణంలో జరిగే మార్పులు దుష్పరిమాణాలపై వివరించారు. ప్రిన్సిపాల్ ఆచార్య అబ్దుల్ నూర్‌బాషా మాట్లాడుతూ జీవావరణం, పర్యావరణం పరిరక్షణలో విద్యార్థుల పాత్ర కీలమన్నారు. భవిష్యత్తులో కాలుష్య రహిత ఉపాధి అవకాశాలను అందుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఆచార్య చంద్రశేఖరరావు, ఆచార్య చలం, డాక్టర్ ఆర్ శివరామ ప్రసాద్, డాక్టర్ కనకదుర్గా, డాక్టర్ ఎన్ రత్న కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాలలో రూ.75 వేల అదనపు రుణం

అమరావతి: మండల పరిధిలోని మూడు సహకార సంఘాలలో గతంలో రుణం తీసుకున్న సభ్యులకు ఒక్కొక్కరికి రూ.75 వేలు వ్యవసాయ అనుబంధ ఖర్చుల నిమిత్తం ఋణం మంజూరు చేయడం జరుగుతుందని మునగోడు పీఏసీఎస్ అధ్యక్షుడు చిరుమామిళ్ల శౌరయ్య తెలిపారు. ఆదివారం రాత్రి అత్తలూరులో ఏర్పాటు చేసిన మునగోడు సహకార సంఘ సభ్యుల సమావేశంలో శౌరయ్య అధ్యక్షత వహించి మాట్లాడారు. 13 శాతం వడ్డీతో ఈ ఋణం అందజేయడం జరుగుతుందన్నారు.

అంతేగాక సంఘ పరిధిలో సురక్షిత మంచినీటి ప్లాంట్ ఏర్పాటు చేసి నామమాత్రపు ధరకు మంచినీరు అందించడం జరుగుతుందన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అదజేసి సమస్యలను వివరిస్తున్న ఎంపీపీ షేక్ రిజ్వానా

పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించరూ..

● ఎంపీపీ షేక్ రిజ్వానా

తాడికొండ: తాడికొండ గ్రామంలో సొంత ఇల్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని సోమవారం ఎంపీపీ షేక్ రిజ్వానా, గ్రామస్థులతో కలిసి తహసీల్దార్ జి అనిల్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. అర్హత కలిగిన పేదలకు గతంలో పదెకరాల స్థలంలో ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేసింది. కొంతమంది వారికిచ్చిన స్థలాల్లో రేకల షెడ్లు, పాకలు వేసుకున్నారు. సరైన వసతులు లేక గాలివానలకు పాకలు, రేకుల షెడ్డు కూలిపోవడంతో అక్కడ ఎవరూ నివాసం ఉండడం లేదు. తరువాత అందులో ఐదెకరాలు ఎస్సీ గురుకుల పాఠశాల నిర్మించడానికి అప్పగించారు. ప్రస్తుతం కొంత స్థలం ఖాళీగా ఉంది. అందులో ఇళ్లు లేని వారికి ఎన్టీఆర్ గృహ పథకం కింద ఇళ్లు నిర్మించి ఇవ్వాలని గ్రామస్థులు తహసీల్దార్‌ను కోరారు.

తహసీల్దార్‌కు వినతి పత్రం అందించిన వారిలో నాలుగో వార్డు మెంబర్ నల్లమోతు మార్టిన్, వి కోటిరెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



మహిళలతో మాట్లాడుతున్న ఎస్ఐ వీరానాయక్

మద్యం దుకాణం ఏర్పాటును నిరసిస్తూ రాస్తారోకో

తాడికొండ: గ్రామంలోని పరిమిరోడ్డులో మద్యం దుకాణం ఏర్పాటును వ్యతిరేకిస్తూ స్థానిక మహిళలు రాస్తారోకో చేశారు. మద్యం దుకాణం ఏర్పాటు చేయడం వలన మహిళలు తీవ్ర ఇబ్బందులు పడతారని, పొలం పనులకు వెళ్లే మార్గం ఇదేనని వారు తెలిపారు. దాదాపు అరగంట సేపు పరిమి రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. దీనితో వాహన రాకపోకలకు అంతరాయం కలిగింది.

తాడికొండ ఎస్ఐ వీరా నాయక్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి నిరసన తెలుపుతున్న మహిళలకు నచ్చజెప్పి వారిని పంపేశారు.

సినిమా డైరెక్టర్‌నంటూ మోసం

గుంటూరు: నటీనటులు కావాలని కొన్నిరోజులుగా పత్రికల్లో ప్రకటనలు ఇచ్చాడు. పైగా ఇంటర్వ్యూలు నిర్వహిస్తూ మోసానికి పాల్పడుతున్నాడు. ఆఖరికి కటకటాల పాలయ్యాడు. ఆ వివరాలు.. విజయవాడ కృష్ణలంకకు చెందినవాడు బి మూర్తి. తాను బ్లేడ్ బ్యాచ్, శివంగి సినిమాలకు డైరెక్టర్‌గా చేసినట్లు ప్రతి ఆదివారమూ క్లాసిఫైడ్‌లో ప్రకటనలు ఇస్తున్నాడు. ఈ క్రమంలో నాజ్ సెంటర్‌లోని ఓ లాడ్జిలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నాడు. పెద్ద సంఖ్యలో మహిళలు లాడ్జికి వచ్చి వెళ్తున్నారు. పోలీసులకు అనుమానం వచ్చి తనిఖీలు చేయగా నిందితుడి మోసం వెలుగులోకి వచ్చింది. ఇంతవరకు సినిమాలు తీయలేదని, ప్రస్తుతం సినిమాలు తీసే స్థాయి కూడా లేదని పోలీసులు తేల్చారు. ఇంటర్వ్యూ అని పిలిచి అభ్యర్థి నుంచి రూ. 100 నుంచి 200 ఎంట్రీ ఫీజు వసూలు చేస్తున్నట్లు గుర్తించారు. ఇలాంటి వారి మాటలు నమ్మి మోసపోవద్దని పోలీసులు కోరారు.

సినిమా గైడ్

వీఎం (తాడికొండ)	గౌతంనందా
సంధ్య (అమరావతి)	శమంతకమణి
ఆనందమహల్ (లెమల్లె)	శమంతకమణి

గ్యాస్ సమాచారం

కామాక్షి గ్యాస్ ఏజెన్సీ, తాడికొండ

బుకింగ్ తేది	డెలివరీ తేది
31-7-2017	1-8-2017

ద్విచక్ర వాహన చోదకులు

సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ ధరించాలి

అమరావతి: ద్విచక్ర వాహనదారులు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం ద్వారా ప్రయాణం సురక్షితంగా ఉంటుందని సీఐ మురళీకృష్ణ అన్నారు. సోమవారం స్టేషన్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది విజయవాడ రోడ్ సెంటర్‌లో హెల్మెట్ ధరించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భముగా సీఐ మాట్లాడుతూ ప్రమాదాలు ఎక్కువ శాతం తలకు గాయాలై మృత్యువాత పడటం జరుగుతుందని హెల్మెట్ వాడకం ద్వారా ప్రాణహాని నుంచి బయట పడవచ్చునని అన్నారు. హెల్మెట్ ధరించడం ఎవరికి వారే తమ కర్తవ్యంగా బావించాలన్నారు. జిల్లా అధికారుల అదేశాల మేరకు సీఐతోపాటు ఎస్ఐలు రహంతుల్లా, నరసింహారావు, ఏఎస్ఐ, పీసీలు కార్యక్రమంలో పాల్గొన్నారు.



హెల్మెట్ ధరించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

వనమాకు ఘన సత్కారం....

పెదకాకాని: జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శిగా విశిష్టమైన సేవలు అందిస్తున్న వనమా వేణుగోపాలరావును ఏపీ ఆర్యవైశ్య మహాసభ అధికార ప్రతినిధి బత్తుల మురళీ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మురళి వనమా ఆర్యవైశ్య సంఘానికి అందిస్తున్న సేవలను కొనియాడారు.

నేటి నుంచి బయోమెట్రిక్ ద్వారా ఎరువులు

అమరావతి: రైతులు తమ అవసరాలకు వినియోగించే ఎరువులను కొనుగోలు చేసేందుకు ఆగస్టు 1 నుంచి బయోమెట్రిక్ విధానం ద్వారా కొనుగోలు చేయాల్సి ఉంటుందని ఏవో లావణ్య తెలిపారు. మండల పరిధిలోని మూడు సహకార సంఘాలు, ఎరువుల దుకాణాలలో ఈ మిషన్‌లు అందుబాటులో ఉంటాయని రైతు ఆధార్‌కార్డు తీసుకుని ఎరువులను కొనుగోలు చేయాల్సి ఉంటుందన్నారు.

సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన

తాడికొండ: మండల పరిధిలోని కంతేరు గ్రామంలో జమ్మిచెట్టు సెంటర్ నుంచి శ్మశానం వరకు వేస్తున్న సిమెంట్ రోడ్డుకు సర్పంచ్ శ్రీలత సోమవారం శంకుస్థాపన చేశారు. రూ. 6 లక్షల ఎమ్మెల్యే నిధులతో పనులు ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి జయరామయ్య, కర్రి పాల్, బ్రహ్మనాయుడు, పంచాయతీ కార్యదర్శి శోభన్‌బాబుపాల్గొన్నారు.

భర్త వేధింపులు తాళలేక భార్య ఆత్మహత్య

గుంటూరు: స్థానిక పట్టాభిపురం స్టేషన్ పరిధిలోని ఎస్‌వీఎన్ కాలనీ ఎక్స్‌టెన్షన్ నేతాజీ నగర్‌కు చెందిన నడిబోయిన శివకోటేశ్వరి (40) సోమవారం ఆత్మహత్యకు పాల్పడింది. ఐరన్ షాపులో పని చేసే భర్త మద్యానికి బానిసై ఏడాదిగా భార్యను తీవ్రస్థాయిలో వేధిస్తున్నాడు. కుమారు రాజేష్ హైదరాబాద్‌లో ఉంటుండగా కుమార్తె వివాహం చేసుకొని వెళ్లిపోయింది. ఈ క్రమంలో భర్త వేధింపులు అధికం కావడంతో శివకోటేశ్వరి సోమవారం ఇంట్లోనే ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. భర్తను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

ఐటీసీ అకాడమితో కళ్లం కళాశాల అవగాహనా ఒప్పందం

గుంటూరు(విద్య): ప్రముఖ కార్పొరేట్ సంస్థ ఐటీసీ అకాడమితో కళ్లం ఇంజనీరింగ్ కళాశాల అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు డైరెక్టర్ ఎం.ఉమాశంకరరెడ్డి సోమవారం ఒక ప్రకనటలో పేర్కొన్నారు. సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను విద్యార్థులకు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులకు ఉపయోగ పడేలా ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో, ప్రాజెక్టుల తయారీలో పరస్పరం సహకరించుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బీఎన్‌బీ రెడ్డి, ఐటీసీ అకాడమి ప్రతినిధి నరేష్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఆచార్య బి సత్యనారాయణరెడ్డి, ఉపాధి కల్పనాధికారి పీఎల్ మాధవరావు పాల్గొన్నారు.

కౌశిక్‌కు అభినందన

గుంటూరు(విద్య): స్థానిక కేఎల్‌పీ స్కూల్లో ఇంటర్ వరకు చదివి, నీట్‌లో గుంటూరు మెడికల్ కళాశాలలో సీటు సాధించిన కె. కౌశిక్‌ను డాక్టర్ కొండబోలు బసవపున్నయ్య సోమవారం అభినందించారు. భవిష్యత్తులో మెడిసిన్ చదివి వైద్యుడిగా ఖ్యాతి గడించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ వై రధినిచౌదరి, ఏవో వెంకట్రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్యం దుకాణం ఏర్పాటును వ్యతిరేకిస్తూ

పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం

తుళ్లూరు: పాఠశాలకు దగ్గర్లో బ్రాందీ షాపు వద్దని రెండు రోజుల క్రితం మండల అధికారులకు విన్నవించిన తుళ్ళూరు మేరీమాత ప్రైవేటు స్కూల్ యాజమాన్యం సోమవారం విద్యార్థుల తల్లిదండ్రులతో ఆ విషయంపై సమావేశం నిర్వహించింది. వారి అభిప్రాయాలను తెలుసుకోవటానికి పాఠశాల యాజమాన్యం ఈ సమావేశం నిర్వహించింది. పాఠశాలకు సమీపంలో షాపువద్దని తల్లిదండ్రులు సమావేశంలో తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా బ్రాందీ షాపు ఏర్పాటు చేస్తే అడ్డుకుందామని సమావేశంలో అభిప్రాయం పడ్డారు. అయితే పాఠశాలలో చదువునభ్యసించే విద్యార్థుల తల్లిదండ్రులందరికీ ఈ విషయంపై యాజమాన్యం సమాచారం ఇచ్చినప్పటికీ పదిశాతం మంది మాత్రమే సమావేశానికి హాజరయ్యారు.

నంబూరు ఎంపీటీసీ షానా మృతి

పెదకాకాని: నంబూరు ఎంపీటీసీ షేక్ షానా (40) మృతి చెందింది. గత కొంత కాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతున్నారు. సోమవారం ఆరోగ్యం క్షీణించి మృతి చెందారు. నంబూరులో ఆమె మృతదేహాన్ని వైసీపీ నాయకులు ఉయ్యూరు సతీష్‌రెడ్డి, దండిబాబు, బీమవరపు కృష్ణారెడ్డి, పెదకాకాని సర్పంచ్ ఆళ్ల వీర రాఘవమ్మ, నంబూరు సర్పంచ్ షేక్ ఖాశీంబీ, పెదకాకాని సొసైటీ అధ్యక్షురాలు జొన్నల ఉషారాణి, తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహనా కార్యక్రమం

తుళ్లూరు: చిన్నపిల్లలకు సంభవించే తట్టు, పొంగు రెండు వ్యాధులు రాకుండా ముందుస్తు జాగ్రత్త కోసం ఆరోగ్య శాఖ ప్రవేశపెట్టిన ఎంఆర్ వ్యాక్సిన్‌పై సోమవారం తుళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రమాదేవి ఆశావర్కర్లు, ఆరోగ్య సిబ్బందికి అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆగస్టు ఒకటి నుంచి చిన్నారులకు టీకాలు వేస్తున్నట్లు పేర్కొన్నారు. 9 నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు ఈ టీకాలు వేయాల్సి ఉందన్నారు. అందుకు ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది ఆ వయస్సు పిల్లల్ని గుర్తించాలన్నారు. మొదటి వారం పాఠశాలల విద్యార్థులకు, రెండవవారం అంగన్‌వాడీ, ఇంటి వద్ద ఉండే పిల్లలకు టీకాలను వేయాల్సి ఉందన్నారు. సెప్టెంబరు 8వ తేదీ వరకు ఎంఆర్ వ్యాక్సిన్‌లు వేసే కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్‌లు తప్పక వేయించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, హెల్త్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్యురాలు రమాదేవి

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతములు కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.

మిథునరాశి:(మే21-జూన్21): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితుల ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధు మిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.

కన్యారాశి: (ఆగస్ట24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాల తీసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరుతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గన్నవరం విమాన సమాచారం

ఎయిర్ పోర్టు ఫోన్ నెంబర్: 0866- 2846729

- **హైదరాబాద్** : ఉదయం 9:35, సాయంత్రం 5:20, 5:35, రాత్రి 9:55 (ప్రతి రోజు), మధ్యాహ్నం 1:20 (బుధవారం మినహా)
- **విశాఖపట్నం** : ఉదయం 10:55 (బుధవారం మినహా), మధ్యాహ్నం 3:35 (బుధవారం మాత్రమే)
- **బెంగళూరు** : ఉదయం 7:45, రాత్రి 8:00 (ప్రతిరోజు), మధ్యాహ్నం 2:00 (మంగళవారం మినహా)
- **ఢిల్లీ** : ఉదయం 9:05, సాయంత్రం 5:20 (హైదరాబాద్ మీదుగా), రాత్రి 8:40 (ప్రతిరోజు)
- **చెన్నై** : ఉదయం 7:55, సాయంత్రం 5:20 (ప్రతిరోజు)
- **తిరుపతి** : ఉదయం 7:55 (బుధవారం మినహా)

జూలైలో ఒక శాతం అధిక వర్షపాతం

● 10 మండలాల్లో తక్కువ వర్షాలు

ఆంధ్రజ్యోతి - గుంటూరు: జిల్లా వ్యాప్తంగా జూలైలో ఒక శాతం అధిక వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. నెలాఖరు వరకు 142.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా ఈ నెల 31 సోమవారం ఉదయం 8 గంటల వరకు 143.2 మిల్లీమీటర్లు కురిసి ఒక శాతం ఎక్కువగా ఉంది. జిల్లాలోని 10 మండలాల్లో జూలైలో తక్కువ వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. కాకుమాను, చిలకలూరిపేట, బాపట్ల, యడ్లపాడు, నూజెండ్ల, భట్టిప్రోలు, కారంపూడి, మాచవరం, తాడేపల్లి, వినుకొండ మండలాల్లో వర్షపాతం తక్కువగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలోని పిట్టలవానిపాలెం మండలంలో 91 శాతం అధిక వర్షపాతం నమోదైంది. మొత్తం మీద జూలైలో అధిక వర్షపాతం నమోదు కావడంతో వ్యవసాయ శాఖ అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

ఆన్‌లైన్‌లోనే మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు

గుంటూరు (మెడికల్): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షన్‌దారులు తమ మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లోనే పంపాలని ఎన్టీఆర్ వైద్యసేవ ముఖ్య కార్యనిర్వాహణాధికారి డాక్టర్ రవిశంకర్ అయ్యన్నార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ పద్ధతిలో కాకుండా మరే విధమైన విధానంలో బిల్లులు స్వీకరించడం జరగదని ఆయన స్పష్టం చేశారు. దీనికి సంబంధించి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షన్‌దారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన వివరించారు. ఆన్‌లైన్ పద్ధతిలో బిల్లులు పంపించే విధానం ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ లో డెమో వీడియోను తిలకించవచ్చని డాక్టర్ రవిశంకర్ అయ్యన్నార్ తెలిపారు.

ప్రభుత్వాస్పత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ ఖాళీలు

● దరఖాస్తుల సమర్పణకు 5న ఆఖరు తేదీ

గుంటూరు (మెడికల్): గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రి రక్తనిధి కేంద్రంలో ఖాళీగా ఉన్న రెండు కాంపొనెంట్ ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీ కోసం అర్హులైన అభ్యర్థులనుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అడిషనల్ డీఎంహెచ్‌వో (లెప్రసీ/ఎయిడ్స్) డాక్టర్ సరసిజాక్షి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు పోస్టులు అందుబాట్లో ఉన్నాయని, జీతం రూ.10,350గా తెలిపారు. బీఎస్సీ ఎంఎల్‌టీ పూర్తి చేసిన వారు దరఖాస్తు చేయవచ్చన్నారు. ఏదైనా రక్తనిధి కేంద్రంలో పని చేసిన అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆగస్టు ఐదో తేదీ సాయంత్రం ఐదు గంటల్లోపు అభ్యర్థులు తమ దరఖాస్తులను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలోని రెండో అంతస్తులో గల జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగంలో అందజేయాలని ఆమె కోరారు. దరఖాస్తు ఫారాలు కూడా ఇదే కార్యాలయంలో లభిస్తాయన్నారు. ఎంపికైన అభ్యర్థులు ఏడాది పాటు కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేయాల్సి ఉంటుందని డాక్టర్ సరసిజాక్షి తెలిపారు.

ఉద్దానం అనాథలను
దత్తత తీసుకుంటాం

మాచర్ల: శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలో కిడ్నీ వ్యాధుల బారినపడి మృతిచెందిన కుటుంబాలలో అనాథలైన పిల్లలను దత్తత తీసుకునేందుకు స్వామి వివేకానంద స్టూడెంట్ నిర్వాహకుడు మెట్టు గోవిందరెడ్డి ముందుకు వచ్చారు. పల్నాడులో పలువురు అనాథలను తాము చేరదీసి ఉచిత విద్య, వసతి కల్పిస్తూ సేవలందిస్తున్నామన్నారు. ఉద్దానంలో కిడ్నీ బాధితుల వ్యథ కలిచివేసిందన్నారు. పది మంది పిల్లల వరకు దత్తత తీసుకునేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. మరిన్ని వివరాలకు సెల్ 94400 06813ను సంప్రదించాలన్నారు.



మెట్టు గోవిందరెడ్డి

బ్రాయిలర్ ధరలు


అమరావతి

బ్రాయిలర్ బర్డ్	69.00,75.00,84.00
చికెన్ విత్ స్కిన్	136.00
చికెన్ స్కిన్‌లెస్	146.00

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్

రైతు ధర	66.00
రిటైల్ లైవ్	80.00
విత్‌స్కిన్	112.00
స్కిన్‌లెస్	132.00



జిల్లాలో నేటి వాతావరణం

గుంటూరు : జిల్లాలో మంగళవారం ఉష్ణోగ్రతలు ఈ విధంగా ఉండవచ్చు. గుంటూరులో పగలు అత్యధికంగా 37 డిగ్రీల సెల్సియస్, రాత్రి అత్యల్పంగా 28 డిగ్రీల సెల్సియస్. జిల్లాలో కొన్ని ముఖ్య ప్రాంతాల్లో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు. జంగమహేశ్వరపురం 37-27, తెనాలి 37-28, మాచర్ల 36-25, బాపట్ల 37-28, నరసరావుపేట 37-28 డిగ్రీల సెల్సియస్ ఉండవచ్చు.

సాగర్‌లో 500.70 అడుగుల నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ నీటి మట్టం సోమవారం నాటికి 500.70 అడుగులుంది. ఇది 116.41 టీఎంసీలకు సమానం. ఎస్‌ఎల్‌బీసీ ద్వారా 400 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 400 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నీటిమట్టం 777.80 అడుగులుంది. ఇది 19.50 టీఎంసీలకు సమానం.

సత్రశాల టెయిల్ పాండ్ సమాచారం

రెంటచింతల: సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో 4.7 టీఎంసీల నీరు నిల్వ వున్నట్లు ప్రాజెక్టు ఎస్ఈ శేషారెడ్డి తెలిపారు. దిగువకు నీటి విడుదలను నిలిపివేశామన్నారు.

పులిచింతలలో 3.22 టీఎంసీలు..

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టులో సోమవారం 3.22 టీఎంసీల నీటినిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్టు డీఈఈ రఘునాథ్ తెలిపారు. స్లూయిజ్‌లను మూసివేసి దిగువకృష్ణకు నీటిని నిలిపివేశామన్నారు.

పశ్చిమ డెల్టాకు 3007 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల: కృష్ణాపశ్చిమడెల్టాకు విజయవాడ ప్రకాశం బ్యారేజ్ నుంచి 3007 క్యూసెక్కులనీరు సోమవారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజివద్ద ప్రస్తుతం 9.8 అడుగు నీటిమట్టం ఉంది. దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి హైలెవెల్‌చానల్‌కు 120 క్యూసెక్కులనీరు, తూర్పుకాల్వకు 368 క్యూసెక్కులనీరు, పశ్చిమకాల్వకు 214 క్యూసెక్కులనీరు, నిజాంపట్నం కాల్వకు 270 క్యూసెక్కులనీరు, రేపల్లె కాల్వకు 962 క్యూసెక్కులనీరు, కొమ్మమూరుకాల్వకు 720 క్యూసెక్కులనీరు విడుదల చేశారు.

323 బస్తాల పసుపు విక్రయం

దుగ్గిరాల: స్థానిక పసుపు మార్కెట్‌యార్డులో సోమవారం ఈ-నామ్‌ద్వారా 323 బస్తాల పసుపును రైతులు వ్యాపారులకు విక్రయించారు. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్ఠధర రూ. 2250, గరిష్ఠ ధర రూ. 6600, మోడల్ ధర రూ. 6600 పలికింది. కాయ క్వింటాల్‌కు కనిష్ఠధర రూ. 2050, గరిష్ఠ ధర రూ. 6600, మోడల్ ధర రూ. 4150 పలికింది.

74,519 టిక్కీల మిర్చి విక్రయం

ఆంధ్రజ్యోతి, గుంటూరు: గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి సోమవారం 77,659 మిర్చి టిక్కీలను రైతులు విక్రయానికి తీసుకొచ్చినట్లు యార్డు ఉన్నతశ్రేణి ఎంపికార్ తెలిపారు. యార్డులో నిల్వవున్న వాటితో కలుపుకొని 74,519 టిక్కీలు విక్రయం జరగగా, ఇంకా 29,519 టిక్కీలు నిల్వ ఉన్నట్లు వెల్లడించారు. యార్డులో సోమవారం నాన్ ఏసీ కామన్ వెరైటీ రకం క్వింటాల్ ధర కనిష్ఠంగా రూ. 1,000, గరిష్ఠంగా రూ. 7,500, నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ రకం రూ. 2,000, రూ. 8,200, తెల్లకాయలు రూ. 500, రూ. 4,000, ఏసీ కామన్ వెరైటీ రూ. 2,400, రూ. 8,200, ఏసీ స్పెషల్ వెరైటీ రూ. 3,500, రూ. 13,000, ఏసీ తెల్లకాయలు రూ. 1,800, రూ. 3,500 ధర లభించినట్లు తెలిపారు.

రాయపూడి మార్కెట్‌లో నిమ్మ ధరలు

తుళ్ళూరు: రాయపూడి నిమ్మకాయల మార్కెట్‌లో సోమవారం జరిగిన లావాదేవీలు ఈ విధంగా ఉన్నాయి. పచ్చికాయ లావు రకం టిక్కీ రూ. 400 నుంచి రూ.550, పండు కాయ, సన్న రకం రూ. 300 నుంచి రూ. 400 ధరలు పలికాయి.

6న పత్తి, మిరప సాగుపై శిక్షణ

ఆంధ్రజ్యోతి - గుంటూరు: ప్రకృతి వ్యవసాయ విధానంలో ఈ నెల 6న మిరప, పత్తి సాగుపై శిక్షణ ఇస్తున్నట్లు రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. వట్టిచెరుకూరు మండలం కొర్నెపాడులోని రైతు నేస్తం ఫౌండేషన్ సంస్థలో దీనిని ఏర్పాటు చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన లావణ్య, ధర్మారం బాజీలు శిక్షణ ఇస్తారు. శిక్షణలో పాల్గొనే రైతులు 0863 - 2286255, 97053 83666, 96767 97777కు ఫోన్ చేసి తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

పురపాలక సంఘం	మంజూరైన పనులు	పనుల విలువ (రూ.కోట్లలో)	పూర్తయిన పనులు
బాపట్ల	133	7.19	123
చిలకలూరిపేట	83	6.91	61
గుంటూరు(కార్పొరేషన్)	1032	1451	754
మంగళగిరి	69	4.77	62
నరసరావుపేట	140	74.21	57
పిడుగురాళ్ళ	142	9.18	22
పొన్నూరు	51	3.98	35
రేపల్లె	87	9.69	80
సత్తెనపల్లి	60	5.66	29
తాడేపల్లి	106	6.51	51
తెనాలి	102	14.77	70
వినుకొండ	120	3.52	82
మాచర్ల	20	4.08	10
మొత్తం	2145	1601.85	1436

ప్రగతి.. పడక

- పట్టణాలలో అభివృద్ధి నత్తనడక
- రెండేళ్ళుగా సా...గుతున్న పనులు
- 2,145 పనులకు 1436 మాత్రమే పూర్తి
- నాలుగు పురపాలక సంఘాలలో మరీ అధ్వానం



నరసరావుపేట ప్రకాష్ నగర్‌లో నిర్మిస్తున్న వరద నీటి కాలువ

నరసరావుపేట: పురపాలక సంఘాలలో ప్రగతి పనులు నత్తనడకన సాగుతున్నాయి. రెండేళ్ళ క్రితం టెండర్లు పిలిచిన పనులు నేటికి కొనసాగుతున్నాయి. గుంటూరు కార్పొరేషన్ సహా 12 పురపాలక సంఘాలలో వివిధ నిధులు రూ.1601.85 కోట్ల వ్యయంతో 2,145 అభివృద్ధి పనులు చేపట్టారు. వీటిలో ఇప్పటికీ 1436 పనులు మాత్రమే పూర్తయ్యాయి. నాలుగు పురపాలక సంఘాలలో ప్రగతి పడకేసింది. పిడుగురాళ్ళ మునిసిపాలిటీ అభివృద్ధి పనులు చేపట్టడంలో జిల్లాలోనే చివరి స్థానంలో నిలిచింది. బాపట్ల పురపాలక సంఘంలో చేపట్టిన పనుల్లో 92.48 శాతం పూర్తి చేసి ప్రథమ స్థానంలో నిలిచింది. పురపాలకుల పర్యవేక్షణ కొరవడటంతో అభివృద్ధి పనులు అస్తవ్యస్తంగా సాగుతున్నాయి. తాగునీటి పథకాలు, రహదారులు, మురుగు కాలువలు, కమ్యూనిటీ హాల్స్ తదితర పనులను వివిధ పథకాల కింద చేపట్టారు. నరసరావుపేట, చిలకలూరిపేట, తెనాలి పురపాలక సంఘాలకు అమృత్ పథకం కింద కూడా నిధులు మంజూరయ్యాయి. ఈ పనులు మంజూరై రెండేళ్ళుగా గడుస్తున్నా ఆయా పురపాలక సంఘాలలో పనులు పూర్తిలో పురోగతి లేదు. అమృత్ పథకం కింద ఈ మూడు పట్టణాలలో తాగు నీటి పథకాలు విస్తరణ, పార్కుల అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయి. ఆయా మునిసిపాలిటీలు అమృత్ వాటాధనం చెల్లించలేక సతమత మవుతున్నాయి. దీంతో అమృత్ పనులు ఇప్పట్లో పూర్తయ్యే పరిస్థితులు కన్పించటం లేదు.

గుంటూరు కార్పొరేషన్ సహా అన్ని పురపాలక సంఘాలలో 13, 14 ఆర్థిక సంఘం నిధులు నాన్ ప్లాన్ గ్రాంట్స్, జనరల్ ఫండ్స్ ఇలా వివిధ పథకాలకు నిధులు పుష్కలంగా మంజూరయ్యాయి. మొత్తం పనుల్లో 622 పనులు రెండేళ్ళు గడుస్తున్నా ప్రారంభం కాలేదు. మునిసిపాలిటీలలో ప్రగతి పనులు ఎప్పటికి పూర్తవుతాయో తెలియని దుస్థితి నెలకుంది. పురపాలకులు పనులపై పర్యవేక్షణ కొరవడటంతో అధికార యంత్రాంగం పనులు పూర్తి చేయటంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నది. ఇసుక సమస్య పరిష్కారమైనా కూడా పనులు వేగవంతం కాక పోవటం గమనార్హం. పిడుగురాళ్ళ పురపాలక సంఘం 142 పనులు చేపట్టగా కేవలం 22 పనులు మాత్రమే పూర్తయ్యాయి. సత్తెనపల్లి, తాడేపల్లి, నరసరావుపేట పురపాలక సంఘాలలో కూడా చేపట్టిన అభివృద్ధి పనుల్లో 48 శాతం లోపే పూర్తయ్యాయి. ప్రభుత్వం నెలవారి లక్ష్యాలను ప్రగతి పనులకు నిర్దేశిస్తున్నా ఆశించిన ఫలితాలను రాబట్టలేక పోతున్నది. కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు చెల్లించక పోవటంతో కొన్ని పురపాలక సంఘాలలో పనులు ముందుకు సాగటం లేదని ప్రచారం జరుగుతున్నది. పనుల నాణ్యతపై కూడా ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడింది. దీంతో ఇష్టారాజ్యంగా పనులు కాంట్రాక్టర్లు నిర్వహిస్తున్నారు.

నగరంలో లాడ్జీలపై దాడులు

● రామిరెడ్డి తోటలో ఇంటింటి వివరాలు సేకరణ ● వ్యభిచార నిర్వాహకులకు కౌన్సెలింగ్

గుంటూరు: లాడ్జిలపై నిఘా నిల్ అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి అర్బన్ ఎస్పీ విజయరావు స్పందించారు. ఈ క్రమంలో నిరంతరం లాడ్జీలపై నిఘా కొనసాగిస్తూ దాడులు నిర్వహించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. పాతగుంటూరు ఎస్ఐ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటైన బృందం సోమవారం కొత్తపేట స్టేషన్ పరిధిలోని 15 లాడ్జీలపై విస్తృతంగా దాడులు నిర్వహించింది. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి వివాహేతర సంబంధాల నేపథ్యంలో వచ్చిన వారిని అదుపులోకి తీసుకున్నారు. అందుకు సహకరించిన సాయిచందన లాడ్జి మేనేజర్ కర్రా శ్రీనివాసరావు, మేఘనా లాడ్జి మేనేజర్ నారిశెట్టి నగేష్‌కుమార్, హిమగిరి లాడ్జి మేనేజర్ సానికొమ్ము చంద్రశేఖరరెడ్డిలను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన బృందాలు లాడ్జిలపై నిఘా ఏర్పాటు చేయడమే కాక ఆకస్మిక దాడులు చేస్తాయని అర్బన్ ఎస్పీ తెలిపారు ఇదిలా ఉంటే ఈస్ట్ డిఎస్పీ కండె శ్రీనివాసులు ఆధ్వర్యంలో కొత్తపేట సిఐ శ్రీకాంత్‌బాబు రామిరెడ్డి తోటలోని గృహాల్లో తనిఖీలు నిర్వహించారు. ఒక్కో ఇంట్లో ఎంత మంది ఉంటున్నారు. వారి పేర్లు వివరాలు నమోదు చేసుకున్నారు

అమరావతి పంచాయతీకి తుపాను రక్షిత పడవ



అమరావతి: కృష్ణానదిలో భారీ వర్షాల ప్రభావంతో కాని ఎగువ ప్రాంతం నుంచి వచ్చే వరదల వల్ల కానీ సంభవించే ప్రమాదాలలో చిక్కుకున్న బాదితులను రక్షించేందుకు మత్యశాఖ రక్షిత పడవను అమరావతి పంచాయతీకి కేటాయించింది. ఫైబర్‌తో చేసిన ఈ పడవను సోమవారం అమరావతి పంచాయతీ కార్యాలయం వద్దకు తీసుకువచ్చారు. వాగులు పొంగినపుడు లోతట్టు ప్రాంతాలలో చిక్కుకున్న ప్రజలను రక్షించేందుకు అందుబాటులో ఉండేలా దీనిని సిద్ధం చేస్తున్నారు.

అడవితక్కెళ్ళపాడులో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ

- సంస్థకు లీజు పద్ధతిన అర ఎకరం స్థలం కేటాయింపు
- ఆంధ్రాబ్యాంక్ గ్రామీణాభివృద్ధి సంస్థ సారధ్యంలో కార్యక్రమాలు



టైలరింగ్‌లో శిక్షణ పొందుతున్న యువతులు

ఆంధ్రజ్యోతి – గుంటూరు: గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇచ్చి బ్యాంక్‌ల ద్వారా రుణ సదుపాయం కల్పించేందుకు ఆంధ్రాబ్యాంక్ గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థకు త్వరలో సొంత భవనం సమకూరనున్నది. ప్రస్తుతం ఈ సంస్థ కార్యకలాపాలు కొత్తపేటలోని ఓ అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంత యువత భవితకు బాటలు వేస్తున్న ఈ సంస్థకు సొంత భవనం సమకూర్చాలనే తలంపుతో ప్రభుత్వం అడవితక్కెళ్ళపాడులో అర ఎకరం (సర్వే నెంబర్ 605..3ఎలో 50సెంట్లు) స్థలాన్ని కేటాయిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటువంటి సంస్థలకు ఉచితంగా లేదా నామమాత్రపు అద్దెతో 33 ఏళ్ల నుంచి 99 ఏళ్ల లోపు కాలం వర్తించే విధంగా కేటాయించే నిబంధనలకు అనుగుణంగా ఈ స్థలాన్ని ఇవ్వటం జరిగింది. ఎకరం రూ.1000 లెక్కన అద్దె నిర్ణయించి అర ఎకరాన్ని రూ.500లకు 33 ఏళ్ల కాలపరిమితి పెడుతూ స్థలాన్ని కేటాయించారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ (రూరల్ సెల్ఫ్ ఎంప్లామెంట్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్) ప్రాజెక్టు డైరెక్టర్ పేరుతో ఈ స్థలాన్ని కేటాయించారు. ఈ సంస్థ తన సొంత నిధులతో త్వరలో నిర్మాణ కార్యక్రమం చేపట్టనుంది. ఇక్కడ నిర్మించే భవనంలో 18 ఏళ్ల నుంచి 35 ఏళ్ల వయసు ఉన్న యువతి, యువకులకు స్వయం ఉపాధి ఏర్పర్చుకునేందుకు అవసరమైన శిక్షణను ఇస్తారు. మహిళలకు టైలరింగ్, ఫ్యాషన్‌డిజైనింగ్, బ్యూటీషియన్, మగ్గం, మహేందీ, యువకులకు కార్ డ్రైవింగ్, సెల్, ఏసీ, ఎలక్ట్రికల్ రిపేరింగ్ వంటి వాటిలో శిక్షణ ఇస్తారు.

గురుతే బ్రహ్మ, గురుతే దైవం

సత్కార సభలో సినీ దర్శకుడు విశ్వనాథ్

గుంటూరు(సాంస్కృతికం): గురుబ్రహ్మ, గురు విష్ణుః అనే సూత్రాన్ని విద్యార్థులందరూ ఆచరించినప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరగలమని హిందూ కళాశాల పూర్వ విద్యార్థి, సినీ దర్శకుడు, కళాతపస్వి, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, పద్మశ్రీ డాక్టర్ కే విశ్వనాథ్ తెలిపారు. హిందూ కళాశాల ప్రాంగణం ఏకా దండయ్యపంతులు హాలులో సోమవారం దొరుకునా ఇటువంటి సేవ పేరుతో డాక్టర్ విశ్వనాథ్ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విశ్వనాథ్ మాట్లాడుతూ మన సంస్కృతి, వేదాలు ఏ ఒక్క మతానికి, కులానికి సంబంధించినవి కావని అవి మన భారత జాతి మూలాలన్నారు. ప్రతి విద్యార్థి గురువుల పట్ల గౌరవం, ప్రేమ, భక్తి కలిగి ఉండాలని వివరించారు. కౌన్సిల్ కార్యదర్శి జీవైఎన్ బాబు మాట్లాడుతూ డాక్టర్ విశ్వనాథ్ నిర్మించిన చిత్రాల్లో ఒక్కో వ్యవస్థను హీరోగా నిలుపుతారని తెలిపారు. సన్నాయి, ఫ్లూట్, నృత్యం లాంటివి హీరోలన్నారు. కౌన్సిల్ చైర్మన్ గబ్బిట శివరామకృష్ణ మాట్లాడుతూ విశ్వనాథ్ నిర్మించిన ప్రతి సినిమా తెలుగు సినీ ప్రస్థానంలో ఒక మైలురాయిలా నిలిచిందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గౌరీశంకర్ మాట్లాడుతూ మన ప్రాచీన కళలను సంస్కృతిని, ధర్మాన్ని కాపాడాలన్న తపన విశ్వనాథ్ నిర్మించిన ప్రతి చిత్రంలోనూ కనిపిస్తుందన్నారు. పూర్వ విద్యార్థి సంఘ సభ్యులు మాజేటి సోమశేఖర్, డాక్టర్ మన్నవ రాధాకృష్ణమూర్తి, జూపూడి రంగరాజు, జీఎస్ రామారావు, శ్రీనివాసమూర్తి, జాన్‌మోహన్, ప్రసాద్, రవికుమార్, దుర్గాప్రసాద్, పీవీ రాము, భారతి తదితరులు విశ్వనాథ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల పూర్వ విద్యార్థి బుడంపాటి శ్రీనివాస్ కళాశాలకు కెమెరాలు బహూకరించారు. గాయకుడు అమ్మపండు బృందం ఆలపించిన పలు గీతాలు ప్రేక్షకులను అలరించాయి.



సత్కారం అందుకుంటున్న సినీ దర్శకుడు విశ్వనాథ్

కిటకిట

○ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రద్దీ ○ చివరి రోజున రాత్రి వరకు రిజిస్ట్రేషన్లు

○ ఒక్కో కార్యాలయంలో 70కు పైగా డాక్యుమెంట్లు

○ నేటి నుంచి అమల్లోకి కొత్త చార్జీలు



కలెక్టరేట్‌లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద రిజిస్ట్రేషన్ సందడి

గుంటూరు: భూముల విలువ పెంపు ద్వారా రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడంతో చివరి రోజున రిజిస్ట్రార్ కార్యాలయాలు కిటకిటలాడాయి. రాత్రి వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగింది. పెద్ద సంఖ్యలో జనం కార్యాలయాల్లో బారులు తీరారు. సాయంత్రం ఐదు గంటల వరకే రిజిస్ట్రేషన్లకు సమయం ఉండడంతో ముందుగానే ఆయా డాక్యుమెంట్లను అందజేసి టోకెన్లు పుచ్చుకున్నారు. గుంటూరుతో పాటు జిల్లాలోని పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రాత్రి పది వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ సాగింది. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో ప్రజలు రిజిస్ట్రేషన్ల కోసం కార్యాలయాల్లో బారులు తీరారు. మంగళవారం నుంచి కొత్త చార్జీలు అమల్లోకి రానుండడంతో చివరి రోజున ఆయా కార్యాలయాల్లో సందడి నెలకుంది. గుంటూరు, తెనాలి, నరసరావుపేట డీఆర్ కార్యాలయాల పరిధిలో పెద్ద సంఖ్యలో రిజిస్ట్రేషన్లు జరిగాయి. రాజధాని పరిధిలోని మూడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ మందకొడిగా సాగింది. గుంటూరు డీఆర్ కార్యాలయ పరిధిలోని గుంటూరు, నల్లపాడు, కొరిటెపాడు, మంగళగిరి, పెదకాకాని, తాడికొండ తదితర కార్యాలయాల్లో పెద్దసంఖ్యలో డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్లు జరిగాయి. గడిచిన నాలుగైదు రోజులుగా ఒత్తిడి నెలకున్నప్పటికీ చివరి రోజున మరింతగా పెరిగింది. గుంటూరులోని ప్రధాన కార్యాలయంలో వందకు పైగా డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ జరగగా కొరిటెపాడు, నల్లపాడుతో పాటు మిగిలిన కార్యాలయాల పరిధిలో సరాసరి 70కు పైగా డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ జరిగింది. గుంటూరు డీఆర్ పరిధిలోని కార్యాలయాల్లో చివరి రోజున సోమవారం ఒక్క రోజే సుమారు 600 వరకు డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ జరిగాయి. చివరి రోజున ఆయా కార్యాలయాల్లో పెద్దసంఖ్యలో రిజిస్ట్రేషన్ జరిగినట్లు డీఆర్ రామకృష్ణ తెలిపారు. తెనాలి, నరసరావుపేట గడీఆర్ కార్యాలయాల పరిధిలోని అనేక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కూడా ఒత్తిడి నెలకుంది. కొన్నిచోట్ల భూముల విలువ 20 నుంచి 25 శాతం వరకు పెంచడంతో ఆయా కార్యాలయాల పరిధిలో డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ల కోసం జనం ఎగబడ్డారు. ముఖ్యంగా గుంటూరుతో పాటు సమీప సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అపార్టుమెంట్‌లోని ఫ్లాట్లు, స్థలాలకు సంబంధించిన డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ జరిగింది. రూరల్ పరిధిలో ఎక్కువగా పొలాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు జరిగాయి.

● నేటి నుంచి అమల్లోకి కొత్త చార్జీలు

జిల్లా వ్యాప్తంగా మంగళవారం నుంచి సవరించిన రిజిస్ట్రేషన్ చార్జీలు అమల్లోకి రానున్నాయి. దీనికి సంబంధించి సర్వే నెంబరు ఆధారంగా సవరించిన భూమి విలువ వివరాలను ఆన్‌లైన్ చేశారు. మంగళవారం నుంచి ఆయా కార్యాలయాల్లో సవరించిన భూముల విలువలు అందుబాటులోకి రానున్నాయి. వాటి ఆధారంగా రిజిస్ట్రేషన్ చార్జీలు వసూలు చేయనున్నారు.

● అమరావతిలో 60 రిజిస్ట్రేషన్లు

అమరావతి: రిజిస్ట్రేషన్ చార్జీలు మంగళవారం నుంచి పెరగనున్న నేపథ్యంలో సోమవారం రిజిస్ట్రేషన్ చేయించు కునేందుకు వచ్చిన వారితో కార్యాలయం కిటకిటలాడింది. భూములు, ఇండ్లు కొనుగోలు, అమ్మకం దార్లతో కార్యాలయం వద్ద సందడి వాతావరణం నెలకుంది. ఉదయం నుంచి కార్యాలయం వద్ద వాహనాలు బారులు దీరాయి. ఆన్‌లైన్ సక్రమంగా పని చేయనప్పటికి సోమవారం 60 రిజిస్ట్రేషన్లు జరిగాయి. మంగళవారం నుంచి నివాసస్థలాలకు గజానికి రెండు వందలు, సాగు భూములకు 10 శాతం చొప్పున చార్జీలు పెరిగినట్లు సబ్‌రిజిస్ట్రార్ బాజిద్ తెలిపారు.

చెస్‌తో.. సృజనాత్మక నైపుణ్యాలు

● ఆంధ్రప్రదేశ్ స్టేట్ చెస్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీహరి



పోటీలను ప్రారంభిస్తున్న బీఎస్ఎన్ఎల్ విశ్రాంత ఏవో వెంకటచారి

గుంటూరు(విద్య): విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక నైపుణ్యాలను వెలికి తీయడానికి చెస్ పోటీలు దోహద పడతాయని ఆంధ్రప్రదేశ్ స్టేట్ చెస్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీహరి తెలిపారు. ఏపీ స్టేట్ చాలెంజర్స్ చెస్ పోటీలు సోమవారం గుంటూరులోని భాష్యం మెయిన్ క్యాంపస్‌లో ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో విద్యార్థులు ఆసక్తి చూపాలన్నారు. రాష్ట్రస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను ఎంపిక చేస్తామని వారు ఈ నెల 3 నుంచి 23వ తేదీ వరకు గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగే జాతీయ స్థాయి చెస్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. బీఎస్ఎన్ఎల్ విశ్రాంత ఏవో వెంకటాచారి మాట్లాడుతూ చెస్ పోటీలు విద్యార్థుల్లో మేధాశక్తికి పదును పెడతాయని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన ఇంటర్నేషనల్ మాస్టర్ కృష్ణతేజతో కలిసి ఎత్తువేసి ఆట ప్రారంభించారు. స్విస్‌లీగ్ పద్ధతిలో మొదటి ఎనిమిది రౌండ్స్‌కుగాను ఎన్ కృష్ణతేజ(వెస్ట్‌గోదావరి), ప్రణవానంద(విశాఖ), ఈ మల్లేశ్వరరావు(విజయవాడ), వెంకటకృష్ణకార్తీక్(విజయవాడ), వైగ్రేహేష్ (ఈస్ట్‌గోపాదావరి), డీ లక్ష్మణరావు(వెస్ట్‌గోదావరి), టీ గౌతమ్(గుంటూరు), కేఎన్ గోపాల్(ఆంధ్రాబ్యాంకు గుంటూరు), డీ అష్రఫ్‌సుభాని తదితరులు మొదటి రౌండ్‌లో ముందంజలో ఉన్నారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా జీవీ కుమార్, ఫిడే అర్బిటర్ వ్యవహరించారు.

శాంతిభద్రతలపై ద్వంద్వ విధానాలు తగవు



లోక్‌సభలో గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్

ఆంధ్రజ్యోతి - గుంటూరు: శాంతి భద్రతల పరిరక్షణలో రాజకీయ పార్టీలన్నీ ఒకే విధంగా వ్యవహరించాలని గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ కోరారు. లోక్‌సభలో సోమవారం మాబ్ వైలెన్స్‌పై జరిగిన చర్చలో ఆయన ప్రసంగించారు. రాజకీయ పార్టీలు అనుసరిస్తోన్న విధానాలను తప్పుబట్టారు. హింసను తగ్గించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంతో పాటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలపై కూడా ఉందని చెప్పారు. అయితే ప్రస్తుతం రాజకీయాలను కుల, మత, వర్గభేదాలుగా మారుస్తూ తమ ఓటు బ్యాంకు రాజకీయంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేవలం ఓటు బ్యాంకు రాజకీయంతో ముందుకు వెళ్తూ వర్గాల మధ్యన ఘర్షణ జరిగే విధనాన్ని ప్రోత్సహించడం తోనే శాంతి భద్రతల సమస్య తలెత్తుతుందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో 52 శాతం సామూహిక అల్లర్లు జరుగుతున్నాయంటూ ఓ ఎంపీ చేసిన ఆరోపణలపై స్పందించిన జయదేవ్ బీజేపీ అధికారంలో లేని రాష్ట్రాల్లో 48 శాతం పైగా అలాంటి చర్యలు కొనసాగుతున్నట్లేగా అని ప్రశ్నించారు. గోవధకు సంబంధించిన అంశంలో ముస్లిం మైనార్టీ ఓటు బ్యాంకు కోసం కొన్ని రాజకీయ పార్టీలు చేస్తున్న వ్యాఖ్యలను కూడా ఈ సమయంలో పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అయితే గోవులకు సంబంధించిన వ్యవహారంలో పాలిచ్చే అవులతో పాటు ఎద్దుల సంఖ్య అధికంగా ఉంటుందన్నారు. మరి వాటిని ఏమి చేయాలో ఒక స్పష్టత రావాల్సి ఉందన్నారు. విభిన్న జాతులు, మతాలు, భాషలతో కలిసిన దేశంలో వర్గ విభేదాలకు చోటు లేకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్రపతి, ప్రధానమంత్రి, అన్ని రాష్ట్రాల ముఖ్య మంత్రులు, రాజకీయ పార్టీలపై ఉందన్నారు. తమ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇలాంటి అల్లర్లను తీవ్రంగా ఖండిస్తున్నారని చెప్పారు.

త్వరలో గుంటూరులో 15 అన్న క్యాంటీన్లు

● చెన్నైలో అమ్మా క్యాంటిన్లను పరిశీలించిన కమిషనర్ అనురాధ



చెన్నైలో అమ్మా క్యాంటిన్‌లోని ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న కమిషనర్ అనురాధ

గుంటూరు(కార్పొరేషన్): గుంటూరు నగరంలో త్వరలో 15 అన్న (ఎన్టీఆర్) క్యాంటిన్లను ఏర్పాటు చేయనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా అనురాధ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చెన్నై నగరంలో నిర్వహిస్తున్న అమ్మ క్యాంటిన్‌లను పరిశీలించేందుకు సోమవారం అక్కడికి వెళ్లారు. చెన్నై మహానగరపాలక సంస్థ కమిషనర్ కార్తీకేయతో ఆమె భేటీ అయ్యారు. తొలుత అమ్మ క్యాంటిన్లపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరాలు తెలుసు కున్నారు. అనంతరం చెన్నై నగరంలో నేరుగా క్యాంటిన్ల వద్దకు వెళ్లి అమలు చేస్తున్న తీరును, అందిస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ అనురాధ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి 50 వేల మంది జనాభాకు ఒక అన్న క్యాంటిన్ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. అదే తరహాలో గుంటూరు నగరంలో 15 క్యాంటిన్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వాటిని గుంటూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. వీలైనంత త్వరలో ఈ క్యాంటిన్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

కలసికట్టుగా ఆర్టీసీని కాపాడదాం:ఆర్ఎం



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్టీసీ ఆర్ఎం శ్రీహరి, గుర్తింపు సంఘ నాయకులు

గుంటూరు(పాతగుంటూరు): ఆర్టీసీలో పని చేస్తున్న కార్మికులు, సూపర్‌వైజర్లు, యూనియన్ నాయకులు తరతమ భేదాలు మరిచి పరిరక్షణ డ్యూటీ చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆర్టీసీ ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి అన్నారు. ఆయన కార్యాలయంలో గురింపు పొందిన సంఘాల సంయుక్త సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సంస్థ తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో ఉందన్నారు. గత సంతవ్సరంతో పోలిస్తే రీజియన్ నష్టాలు 57 శాతం తగ్గించగలిగామని, జూలౌ ఆఖరు వరకు పోలిస్తే 76 శాతం నష్టాలు తగ్గించామన్నారు. జూలై 2016కు రూ. 9.42 కోట్లు నష్టం రాగా జూలై 2017కు అది రూ. 4.6 కోట్లని పేర్కొన్నారు. ఆర్టీసిలో ఉన్న మార్కెటింగ్ స్కీములను ప్రయాణికుల్లో తీసుకెళ్లి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేలా మార్పు తీసుకొచ్చినట్లు తెలిపారు. అక్రమ వాహనాలైన ఆటోలు, టాటా ఏస్‌లు, జీపుల వల్ల గుంటూరు రీజియన్‌కు నెలకు రూ. 9 కోట్లు, మొత్తం సంవత్సరానికి 108 కోట్లు నష్టం వస్తోందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఓటీ సర్వీసులు మార్చి డబల్ క్రూ డ్యూటీలుగా మార్చడం వలన ఆదాయం పెరగడమే కాక సిబ్బంది అవసరం పెరిగిందన్నారు. సంస్థలో పని చేస్తున్న ప్రతి ఒక్కరు 8 గంటలు తప్పనిసరిగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ సందర్భంగా గుర్తింపు సంఘం నాయకులు మాట్లాడుతూ డిపో అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించి నష్టాలను తగ్గిస్తామన్నారు. డిపోలలో యూనియన్ పరంగా పరిర క్షణ కమిటీలు ఏర్పాటు చేసి ప్రైవేటు వాహనాల తాకిడి నుంచి సంస్థను రక్షిస్తూ ఆదాయాభివృద్ధికి తోడ్పాటు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రవేశ పెట్టిన సమస్యలపై శ్రీహరి సానుకూలంగా స్పందించారు. అందరూ కలిసికట్టుగా పని చేస్తేనే జిల్లా ఆర్టీసిని ప్రగతి పథంలో తీసుకెవెళ్లడం సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సీటీఎంలు వెంకటేశ్వరరావు, వాణిశ్రీ, జిల్లా పర్సనల్ ఆఫీసర్ పీపీ మంగా, ఏఎంపీ శ్రీనివాసరావు, గుర్తింపు సంఘం కార్యదర్శి రవీంద్రరెడ్డి, ప్రాసాద్, రత్నం, సుబ్బారావు, సిఐ పిచ్చయ్య పాల్గొన్నారు.

పెప్సీ డీలర్‌షిప్ పేరుతో మరికొందరికీ శఠగోపం

● అర్బన్ ఎస్పీని ఆశ్రయించిన మరో నలుగురు బాధితులు

గుంటూరు: పెప్సీ డీలర్‌షిప్ ఇప్పిస్తానంటూ ఆ కంపెనీలో పని చేసిన జాకీర్ అనే యువకుడు చేసిన మోసాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. జాకీర్ తమ నుంచి డీలర్‌షిప్ పేరుతో రూ.మూడున్నర కోట్లు తీసుకుని మోసం చేశాడని గత వారం జావెద్, అబ్దుల్లా, ముజమిల్ అనే బాధితులు ఎస్పీకి ఫిర్యాదు చేసిన విషయం విదితమే. తాజాగా జాకీర్ ఇదే తరహాలో తమను కూడా మోసం చేశాడంటూ మరో నలుగురు బాధితులు సోమవారం అర్బన్ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. లాలాపేట పండ్ల మార్కెట్‌కు చెందిన నజీర్ కుమారుడు రియాజ్ బాషాకు జాకీర్ చిన్ననాటి స్నేహితుడు. రియాజ్ బాషా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటాడు. మంగళగిరి, పొన్నూరు ఏరియాలకు పెప్సీ డీలర్‌షిప్ ఖాళీ అయిందని, నీకు ఇప్పిస్తానంటూ జాకీర్... రియాజ్ బాషాకు తెలిపాడు. ఇందుకు గాను రూ.65 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని, మంగళగిరి నుంచి నెలకు రూ.లక్షన్నర, పొన్నూరు ప్రాంతం నుంచి రూ.లక్ష లాభం వస్తుందని చెప్పాడన్నారు. దీంతో నిజమే అని నమ్మి విజయవాడకు చెందిన తన స్నేహితులు శ్రీకాంత్, జిలానీ బాషా, పాత గుంటూరుకు చెందిన సుభానీలను సంప్రదించానన్నారు. వారి ముగ్గురి నుంచి గత ఏడాది జూలైలో జాకీర్‌కు రూ.30 లక్షలు అడ్వాన్స్‌గా ఇప్పించామన్నారు. గత ఏడాది ఏప్రిల్‌లో తన నుంచి కూడా వడ్డీకి జాకీర్ రూ.10 లక్షలు తీసుకున్నాడన్నారు. డీలర్‌షిప్ అగ్రిమెంట్ ఇవ్వమని అడిగితే ఇప్పటి వరకు కొనసాగిన డీలర్లు కోర్టును ఆశ్రయించారని, కోర్టులో కేసు ముగియగానే అగ్రిమెంట్ ఇప్పిస్తానని నమ్మించాడని చెప్పారు. కంపెనీలో పని చేసే ఏఎస్ఎం వేణుమాధవ్‌తో కలిసి వచ్చి తమకు మాయమాటలు చెప్పి డబ్బులు తీసుకెళ్లాడని పేర్కొన్నారు. కొద్ది రోజులుగా తన స్నేహితులు డబ్బు గురించి ఒత్తిడి చేయగా తాను జాకీర్‌ను సంప్రదించానని, అతడు అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తూ వచ్చాడన్నారు. కొద్ది రోజులుగా కనిపించకుండా పోయాడన్నారు. గత మంగళవారం ఆంధ్రజ్యోతి జిల్లా సంచికలో ప్రచురితమైన కథనం చూసి వారి తల్లిదండ్రులను వెళ్ళి అడుగగా తాము డబ్బులు ఇచ్చే పని లేదని, మీకు చేతనైంది చేసుకోమని బెదిరించారన్నారు.

ఆస్తి డాక్యుమెంట్లు తనఖా పెట్టి రూ.25 లక్షలు తీసుకున్నాడు...

గుంటూరు: తమ ఆస్తి డాక్యుమెంట్లు తన పేరుతో ఉన్న కరెంటు అకౌంట్‌పై బ్యాంకులో తనఖా పెట్టుకుని రూ.25 లక్షలు తీసుకుని తమకు రూ.5 లక్షలు ఇచ్చాడని, డాక్యుమెంట్లు విడిపించమంటే స్పందించడం లేదని శ్రీనివాసరావుతోట 7వ లైనుకు చెందిన సనకా సరస్వతీ అర్బన్ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. తమకు 168 చదరపు గజాల్లో ఇల్లు ఉందన్నారు. అడపా బజారుకు చెందిన అడపా బాలాజీ ఫెవికాల్ కంపెనీకి జిల్లా డిస్ట్రిబ్యూటర్‌గా వ్యాపారం చేస్తున్నాడన్నారు. ఆస్తి డాక్యుమెంట్లు ఇస్తే బ్యాంకులో తనఖా పెట్టుకుని మీకు రూ.5 లక్షలు ఇస్తానని మూడేళ్ళ వరకు వడ్డీ చెల్లించాల్సిన అవసరం లేదని, ఆ తరువాత అసలు ఇస్తే సరిపోతుందని చెప్పాడన్నారు. తాము 2013లో ఆస్తి డాక్యుమెంట్లు ఇవ్వగా పట్నంబజారులోని సిటీ యూనియన్ బ్యాంక్‌లో తనఖా పెట్టుకుని రూ.25 లక్షలు తీసుకుని తమకు రూ.5లక్షలు ఇచ్చాడన్నారు. గడువు అయిపోవడంతో రూ.5 లక్షలు తీసుకుని తమ డాక్యుమెంట్లను విడిపించాలని అడుగుతుంటే స్పందించడం లేదన్నారు. బ్యాంకు నుంచి తమకు వేలం నోటీసులు వచ్చాయన్నారు.

నదుల సంరక్షణపై అవగాహన సదస్సు

గుంటూరు(విద్య): స్థానిక అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మశీ కళాశాలలో నదుల రక్షణపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల కార్యదర్శి జూపూడి రంగరాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం, ఈషా ఫౌండేషన్ కార్యకర్తలు పాల్గొన్నారు. నదుల సంరక్షణపై ఈషా ఫౌండేషన్ ప్రత్యేక నివేదికను ప్రభుత్వానికి అందించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో సూచనలు సలహాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ మన్నవ రాధాకృష్ణమూర్తి, వైస్‌చైర్మన్ డాక్టర్ ఎస్ మధుసూదనరావు, రీసెర్చి డైరెక్టర్ డాక్టర్ గోవిందరాజన్, వైస్ ప్రిన్సిపాల్ సీతారామయ్య పాల్గొన్నారు.

కంటి సమస్యలపై అప్రమత్తంగా ఉండాలి

గుంటూరు(విద్య): కంటి సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని బండ్లమూడి హనుమాయమ్మ జూనియర్ కళాశాల కార్యదర్శి డాక్టర్ బీవీ విజయభాస్కర్ అన్నారు. సోమవారం కళాశాలలో వాసన్ ఐ హాస్పటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ పాల్, ప్రిన్సిపాల్ డాక్టర్ బీ కౌసల్యదేవి, వైస్ ప్రిన్సిపాల్ పి.పద్మావతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వై వసంతకుమారి, అధ్యాపకులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో విస్తృత తనిఖీలు



కార్డన్ సెర్చ్‌లో పాల్గొన్న రైల్వే పోలీసులు

గుంటూరు (సంగడిగుంట): గుంటూరు రైల్వే స్టేషన్‌లో సోమవారం ఉదయం జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది ప్లాట్ ఫారాలపై విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఇటీవల కాలంలో రైల్వే స్టేషన్ల ద్వారా గంజాయిని తరలిస్తున్నారని, వ్యాపారులు బిల్లులు లేకుండా తమ స్టాక్‌లను సరఫరా చేస్తున్నారనే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో 26 మంది సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు. ఈ సందర్భంగా 1వ నెంబర్ ఫ్లాట్‌ఫారం చివరిలో ఉన్న చెత్తకుండీలో రోజుల వయసు ఉన్న మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని జీజీహెచ్ మార్చురీకి తరలించారు. ఈ తనిఖీల్లో జీఆర్పీ సీఐ రమేష్ బాబు, ఆర్పీఎఫ్ సీఐ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రిటైరైన జీజీహెచ్ ఉద్యోగులకు సన్మానం

గుంటూరు(మెడికల్): గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్లుగా పని చేసే డి. ప్రభాకర్, బి. శివప్రసాద్, ఎఫ్ఎంవో ఎం రత్తమ్మ సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జీజీహెచ్ శాఖ ఆధ్వర్యంలో వీరి ముగ్గురినీ ఘనంగా సన్మానించారు. శుశృత హాలులో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూపరింటెండెంట్ డాక్టర్ డీఎస్ రాజునాయుడు, వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పర్ణికుమార్, సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ హాజరై రిటైరైన ఉద్యోగులను సన్మాంచి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎం రాధాకృష్ణమూర్తి, నర్సింగ్ సూపరింటెండెంట్ కె పుష్పవతి, యూనియన్ నాయకులు బి మల్లికార్జునరావు, వడ్డే బాలయ్య, కె రమేష్‌బాబు, సిహెచ్ వీరరాఘవులు, కె వెంకటకృష్ణ, వి నాగరాజు, టి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగ విరమణ చేసిన ప్రభాకర్, శివప్రసాద్, రత్తమ్మలను సన్మానిస్తున్న యూనియన్ నాయకులు

ట్రాన్స్‌కో ఫోన్ నెంబర్లు

ప్రాంతాలు	- ఏఈ	- కార్యాలయం
పొన్నూరురోడ్డు	9490618805	- 2119346
లిబర్టీ ఏరియా	9440812284	- 2221810
బస్టాండ్‌ఏరియా	9440812285	- 2224414
నెహ్రూనగర్	9440812292	- 2221760

రక్త నిధి కేంద్రాలు

ప్రభుత్వాస్పత్రి	: 98854 98345
ఎన్టీఆర్ ట్రస్ట్	: 2338444, 2339444
నీడ్స్ బ్లడ్ బ్యాంక్	: 92464 48899
లయన్స్ విజన్	: 98859 09188
సెయింట్ జోసఫ్స్	: 2322700
పద్మావతి హాస్పిటల్	: 93941 10333

ఫైర్ స్టేషన్

● తూర్పు:
రామకృష్ణ (ఎస్ఐ) - 9963731857
పశ్చిమ:
వినయ్‌కుమార్(ఎస్ఐ) - 9963731643

రైల్వే సమాచారం

● ఎంక్వైరీ : 139
టోల్‌ఫ్రీ- (లాండ్‌లైన్ నుంచి మాత్రమే) :0863-2268959

డాక్యుమెంట్లు దాచి ఇవ్వడం లేదు

గుంటూరు: తాను కొనుగోలు చేసిన స్థలం డాక్యుమెంట్లను తన బావమరిది తన వద్ద దాచుకుని ఇవ్వడం లేదని గోరంట్లలోని గోశాల నిర్వాహకుడు అక్కిరాజు శ్రీనివాసమూర్తి అర్బన్ ఎస్పీని ఆశ్రయించారు. ఏటీ అగ్రహారం పరిధిలోని ఇస్కాన్ టెంపుల్ సమీపంలో 1995లో మెట్టు కృష్ణారెడ్డి నుంచి 600 చదరపు గజాల స్థలాన్ని కొనుగోలు చేసి స్వాధీన అగ్రిమెంటు రాయించుకోవడం జరిగిందని వివరించారు. అయితే ఆ అగ్రిమెంట్‌ను భద్రపర్చాలని బావమరిదికి ఇచ్చినట్లు తెలిపారు. ఆయన దానిని దాచుకుని ఇవ్వడం లేదన్నారు. తనకు న్యాయం చేయాలని మూర్తి అర్బన్ ఎస్పీని ఫిర్యాదులో కోరారు.

రౌడీషీటర్లపై అర్బన్ ఎస్పీ కన్నెర్ర

- చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు
- అర్బన్‌లో 233 మంది రౌడీషీటర్లకు కౌన్సెలింగ్
- కఠిన వైఖరికి అర్బన్ ఎస్పీ ఆదేశాలు



కౌన్సెలింగ్ ఇస్తున్న పాత గుంటూరు సీఐ బాలమురళీకృష్ణ

గుంటూరు: ఇటీవల కాలంలో జరుగుతున్న హత్యలు, పేట్రేగుతున్న రౌడీషీటర్ల ఆగడాలపై అర్బన్ ఎస్పీ కన్నెర్ర చేశారు. ఎట్టి పరిస్థితుల్లో రౌడీషీటర్లు ఏ కేసులో కూడా నిందితులుగా పోలీసు రికార్డులకు ఎక్కడానికి వీలు లేదని అధికారులు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రౌడీషీటర్ల పట్ల కఠిన వైఖరి అవలంభించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా చట్ట వ్యతిరేక చర్యల్లో పాల్గొంటూ చురుగ్గా ఉంటున్న రౌడీషీటర్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అనునిత్యం వారి కదలికలను గమనిస్తూ ఉండాలని స్పష్టం చేశారు. అంతేకాక రౌడీషీటర్లందరికీ కౌన్సెలింగ్ ఇవ్వాలని ఆదేశించారు. సోమవారం అర్బన్ పరిధిలోని 16 పోలీస్‌స్టేషన్ల పరిధిలో 233 మంది రౌడీషీటర్లకు ఎస్‌హెచ్‌వోలు తమదైన శైలిలో లాఠీ కౌన్సెలింగ్ ఇచ్చారు. అర్బన్ పరిధిలో మొత్తం 668 మంది రౌడీషీటర్లు ఉండగా వారిలో తొలి రోజు 233 మందికి కౌన్సెలింగ్ ఇచ్చారు. త్వరలో మిగిలిన 435 మందికి కూడా కౌన్సెలింగ్ ఇవ్వనున్నారు. అంతేకాక స్టేషన్ల వారీగా రౌడీషీటర్లు, వారి కార్యకలాపాలు, జీవన విధానం తదితర అంశాలపై వాస్తవ నివేదికలు రూపొందించాలని అర్బన్ ఎస్పీ ఆదేశించారు. స్టేషన్‌లో అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరికి రౌడీషీటర్ల నివాసాలు, వారికి సంబంధించిన పూర్తి సమాచారం తెలిసి ఉండాలన్నారు. ఈ క్రమంలో స్టేషన్ల వారీగా రౌడీషీట్లను పోలీసు అధికారులు తిరగేస్తున్నారు. ఈసందర్భంగా అర్బన్ ఎస్పీ విజయరావు మాట్లాడుతూ అర్బన్ పరిధిలో రౌడీల ఆగడాలను సహించేది లేదన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అసాంఘికశక్తులపై ఉక్కుపాదం మోపుతామన్నారు. నేరాల్లో పాల్గొనే రౌడీషీటర్లను అవసరం అయితే నగర బహిష్కరణకు కూడా వెనుకాడేది లేదన్నారు. ఇప్పటికైనా రౌడీషీటర్లు పద్ధతి మార్చుకుని జీవనం సాగించాలని హెచ్చరించారు.

● దుకాణాన్ని నేలమట్టం చేశారు

తాము దేవాదాయశాఖ నుంచి బహిరంగ వేలం ద్వారా దుకాణాన్ని పొంది వ్యాపారం చేసుకుంటుంటే నిబంధనలకు విరుద్ధంగా ఈవో తమ్మా శివారెడ్డి దుకాణాన్ని నేలమట్టం చేసి తమను రోడ్డుపాలు చేశారని గోరంట్లకు చెందిన వృద్ధుడు పులి అంబయ్య అర్బన్ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. వృద్ధులమైన తాను, తన భార్య దీనిపైనే జీవనం సాగిస్తున్నానని తెలిపారు. ఇందుకు కారణమైన ఈవోపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

● ప్రేమ పేరుతో నయవంచన

న్యాయవాదే ఓ యువతిని ప్రేమ పేరుతో వంచించాడు. బాధితురాలు సోమవారం అర్బన్ ఎస్పీ విజయరావును కలిసి ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కన్నావారితోటకు చెందిన ఓ యువతికి 2013లో బ్రాడీపేటలోని ఓ చర్చిలో అతడు పరిచయమయ్యాడు. ఇద్దరి మధ్య ప్రేమగా మారింది. 2014లోనే న్యాయవాది మరో యువతిని పెళ్ళి చేసుకున్నట్లు గత ఏడాది చివరన ఆమెకు తెలిసింది. అతనిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని బాధితురాలు అర్బన్ ఎస్పీని కోరింది.

●ఎస్టీ అయినా తమపైనే కేసు పెట్టారు

తాము ఎస్టీ సామాజిక వర్గానికి చెందినా తగిన ఆధారాలు లేవంటూ ఎస్సీ, ఎస్టీ డీఎస్పీ సీతారామయ్య తమపై తప్పుడు ఎస్సీ, ఎస్టీ కేసు బనాయించడమేకాక అరెస్టు చేసి జైలుకు పంపారని కేవీపీ కాలనీ 1వ లైనుకు చెందిన నిమ్మకాయల శీనమ్మ అర్బన్ ఎస్పీని ఆశ్రయించారు. తమ ఇంటి సమీపంలో నర్సయ్య, ఏసయ్య, మహేష్, దాసు, కుమార్ తదితరులు పావురాల పందేలు నిర్వహిస్తుంటారన్నారు. వారిపై నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తాము ఫిర్యాదు చేశామనే కక్షతో వారు తాము కులం పేరుతో దూషించినట్లు ఫిర్యాదు చేశారన్నారు. తాము ఎంత మొత్తుకున్నా డీఎస్పీ వినిపించుకోకుండా తప్పుడు కేసు నమోదు చేసి జైలుకు పంపారన్నారు. తాము పెట్టిన కేసులో ఇంతవరకు నిందితులపై చర్యలు తీసుకోలేదన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని బాధితురాలు వేడుకున్నారు.

హత్యకు దారితీసిన

వివాహేతర సంబంధం

- పోలీసుల అదుపులో నిందితులు

గుంటూరు: స్థానిక లాలాపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని చాకలగుంటలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన కాట్రగడ్డ ఆంజనేయులు హత్యకు వివాహేతర సంబంధమే కారణమని పోలీసులు గుర్తించారు. నెల్లూరు జిల్లాకు చెందిన ఆంజనేయులు 2013 లో గుంటూరుకు వలస వచ్చారు. అంతకు ముందు నెల్లూరు జిల్లాలో ఆంజనేయులుపై దొంగతనాల కేసులు ఉన్నాయి. ఆంజనేయులు తొలుత చాకలిగుంట ప్రాంతంలో ఉండడంతో నెల్లూరు పోలీసులు సస్పెక్టెడ్ షీటును గుంటూరుకు పంపారు. ఇదిలా ఉంటే స్థానికంగా ఉన్న దొడ్డి రమేష్‌తో ఆంజనేయులకు స్నేహం ఏర్పడింది. ఇద్దరు కొన్నేళ్ల పాటు అత్యంత సన్నిహితంగా మెలిగారు. ఈ క్రమంలో రమేష్ భార్యతో ఆంజనేయులుకు వివాహేతర సంబంధం ఏర్పడింది. అంతేకాక మద్యం సేవించినప్పుడు ఆంజనేయులు ఇదే విషయాన్ని బహిరంగంగా వ్యాఖ్యానిస్తుండడాన్ని రమేష్ జీర్ణించుకోలేకపోయాడు. కొంత కాలంగా ఆంజనేయులు అమరావతి రోడ్డులో ఉంటున్నాడు. ఆయన తండ్రి ఓ అపార్టుమెంట్‌కు వాచ్‌మెన్‌గా ఉంటుండగా తల్లి మున్సిపాలిటీలో స్వీపర్‌గా పని చేస్తుంది. ఎలాగైనా ఆంజనేయులను మట్టుపెట్టాలని కొద్ది రోజులుగా రమేష్ అదును కోసం ఎదురు చూస్తున్నాడు. ఈ క్రమంలో చాకలిగుంటలో తనకు తెలిసిన వారి ఇంట్లో అన్నప్రాసన కార్యక్రమానికి ఆదివారం రాత్రి ఆంజనేయులు హాజరయ్యాడు. సమాచారం తెలుసుకున్న రమేష్ తన స్నేహితులైన భరత్‌నాయక్, అమీర్‌బాషా, మాలసాని మహేంద్ర, కేవీపీ కాలనీకి చెందిన మందా మార్క్‌లతో కలిసి పథకం రూపొందించాడు. ఆటోల్లో శుభకార్యం జరిగే ఇంటి సమీపంలో మాటు వేశారు. భోజనం అనంతరం తన స్నేహితుడు చొప్పరపు అశోక్‌తో కలిసి బయటకు వచ్చాడు. నిందితులంతా వేట కొడవళ్ళు, కత్తులతో ఒక్కసారిగా ఆంజనేయులపై దాడి చేసి హతమార్చారు. అడ్డుకునేందుకు యత్నించిన అశోక్‌కు కూడా గాయాలయ్యాయి. హత్య అనంతరం నిందితులు కారులో చెన్నై వెళ్ళేందుకు బయల్దేరారు. హత్య సమాచారం తెలిసిన వెంటనే ఈస్ట్ డీఎస్పీ కండే శ్రీనివాసులు, లాలాపేట సీఐ తిరుమలరావు రంగంలోకి దిగారు. ప్రత్యక్ష సాక్షి అశోక్ చెప్పిన సమాచారం మేరకు నిందితులను గుర్తించి వారి కోసం వేట ప్రారంభించారు. వారు ఓ కారులో చెన్నై వైపు పారిపోతున్నట్లు సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించారు. వెంటనే చెన్నై రూట్‌లోని చెక్‌పోస్టులను అక్కడి స్థానిక పోలీసులను అప్రమత్తం చేశారు. సోమవారం మధ్యాహ్నం నిందితులను గూడూరు చెక్‌పోస్టు వద్ద పోలీసులు అదుపులోకి తీసుకుని నగరానికి తరలించారు. మంగళవారం నిందితులను అరెస్టు చూపే అవకాశం ఉంది.

నిబద్ధతతో విధులు నిర్వహించడం గర్వకారణం

- అర్బన్ ఎస్పీ విజయరావు



సన్మానిస్తున్న అర్బన్ ఎస్పీ విజయరావు, అదనపు ఎస్పీ సుబ్బరాయుడు


గుంటూరు: పోలీసు శాఖలో నిబద్ధతతో విధులు నిర్వహించడం గర్వపడాల్సిన విషయమని అర్బన్ ఎస్పీ సీహెచ్ విజయరావు అన్నారు. అర్బన్ పరిధిలో సోమవారం ఉద్యోగ విరమణ చేసిన సీసీఎస్ ఎస్ఐ జి.అర్లయ్య, ట్రాఫిక్ ఎస్ఐ ఎస్.బుజ్జిబాబు, లాలాపేట ఏఎస్ఐ కె.నాగేశ్వరరావులను అర్బన్ ఎస్పీ తన కార్యాలయంలో సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. పోలీసు శాఖలో క్రమశిక్షణతో పాటు నిబద్ధత, అంకితభావంతో పనిచేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సుబ్బరాయుడు, ఈస్ట్ డీఎస్పీ కండే శ్రీనివాసులు, పాత గుంటూరు సీఐ బాలమురళీకృష్ణ, మంగళగిరి రూరల్ ఎస్ఐ వాసు, పోలీసు అధికారుల సంఘ నాయకుడు జేవీ పాల్గొన్నారు.

ఆరోగ్యంగా పదవీ విరమణ ఓ వరం..

నిత్యం ఎన్నో ఒత్తిళ్ళ మధ్య విధులు నిర్వహించే పోలీసులు సుదీర్ఘకాలం పాటు సేవలు అందించి ఆరోగ్యంగా ఉద్యోగ విరమణ చేయడం అనేది దేవుడు ఇచ్చిన వరం అని రూరల్ అదనపు ఎస్పీ రామాంజనేయులు అన్నారు. రూరల్ జిల్లా పరిధిలో ఉద్యోగ విరమణ చేసిన ఏడుగురు పోలీసు సిబ్బందిని సోమవారం పోలీసు కార్యాలయంలో సన్మానించారు. రూరల్ సీసీఎస్ ఎస్ఐ మహబూబ్ సుభానీ, భట్టిప్రోలు ఏఎస్ఐ గోపాలకృష్ణ, తెనాలి 2 టౌన్ ఏఎస్ఐ రోశయ్య, గుంటూరు రూరల్ వీఆర్‌లో ఉన్న ఏఎస్ఐ బి.లీలాధరరావు, పెదనందిపాడు ఏఎస్ఐ పి.నాగార్జునరావు, మెరైన్ స్టేషన్ ఏఎస్ఐలు పి.నాగార్జునరావు, డి.విజయకుమార్, పొన్నూరు రూరల్ కానిస్టేబుల్ రామారావులను, సత్కరించి జ్ఞాపిక అందించారు. కార్యక్రమంలో రూరల్ ఏఆర్ అదనపు ఎస్పీ సూరిబాబు, సీసీఎస్ డీఎస్పీ చుండూరు శ్రీనివాసరావు, ఆర్ఐ సంకురయ్య, రూరల్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు చందు పూర్ణచంద్రరావు, రాష్ట్ర కార్యదర్శి బట్టా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చినుకుపడితే చిత్తడే..

● బురదలోనే జన్మభూమి, స్వర్ణాంధ్రనగర్‌వాసులు


బురదమయంగా మారిన రోడ్లు


జన్మభూమి నగర్‌లో రోడ్డు దుస్థితి


జన్మభూమి నగర్‌లో వర్షం వస్తే ఇదే పరిస్థితి..

గుంటూరు: చినుకుపడితే ఆ కాలనీలు చిత్తడిగా మారతాయి. కనీసం కాలనీల్లోకి రాకపోకలు సాగించే వీలు కూడా ఉండదు. అసలే నల్లమట్టి కాగా ఇటీవల అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ కోసం తవ్వడంతో రోడ్ల రూపు రేకలు మారిపోయాయి. తురకపాలెం రోడ్డులోని జన్మభూమినగర్, స్వర్ణాంధ్రనగర్‌లలో ఈ పరిస్థితి నెలకుంది. పెదపలకలూరు పరిధిలోని ఈ ప్రాంతాలు కార్పొరేషన్‌లో విలీనం అయ్యాయే కాని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. కార్పొరేషన్‌అధికారులు పన్నులు వసూలు చేస్తున్నారే కానీ కనీస సదుపాయాలు కల్పించడం మరిచారు. 1999లో ఈ కాలనీలు ఏర్పడగా ఇటీవల ఆంధ్రజ్యోతిలో ప్రచురించిన కథనానికి స్పందించిన నగరపాలక సంస్థ అధికారులు పైపులైన్లు వేసి ఇళ్లకు కనెక్షన్లు ఇస్తున్నారు. అయితే రోడ్లు వేయడం మరిచారు.

కమిషనర్ కాలనీల్లో పర్యటించాలి


తుమ్మేటి మురళి

వర్షం వచ్చినప్పుడు నగరపాలక సంస్థ కమిషనర్ కాలనీలోని ఏదో ఒక రోడ్డులో పర్యటించాలి. ఆయా కాలనీల్లో కమిషనర్‌కు ఇష్టం వచ్చిన రోడ్డులో నాలుగు అడుగులు నడవగలిగితే ఇక్కడి పరిస్థితి ఏమిటో తెలుస్తుంది.

ఖాళీ ప్లాట్లతో ఇబ్బందులు

మిరంపల్లి రాధ



కాలనీలో ఇళ్ల మధ్యలో ఉన్న అనేక ఖాళీ ప్లాట్లతో ఇబ్బందులు పడుతున్నాం. ఆయా స్థలాల్లో పిచ్చిమొక్కలు పెరిగి విష సర్పాలు సంచరిస్తున్నాయి. కాలవల్లో మురుగు తీసే సిబ్బంది కూడా రావడం లేదన్నారు.

వీధి దీపాలు లేక ఇబ్బందులు

గంధి ప్రమీలా



మహాప్రస్థానం నుంచి తమ కాలనీ వరకు మెయిన్ రోడ్డు వెంబడి వీధి దీపాలు ఏర్పాటు చేయమని ఎన్నో ఏళ్లుగా అధికారులను కోరుతున్నా ఏ ఒక్కరు స్పందించడం లేదు. ప్రతి రోజూ కాలనీ వాసులంతా పనులకు వెళ్లి ఇంటికి చీకట్లోనే రావాల్సి వస్తుంది.

కాలనీలో ఉండలేక, బయటకు వెళ్లలేక

ఉప్పలదిన్నె రమణమ్మ



వర్షాకాలంలో తమ కాలనీలో ఉండలేక, అలాగని బయటకు వెళ్లలేక సతమతమవుతున్నాం. కాలనీల్లోని వారంతా కూలీ పనులు చేసుకుని జీవనం సాగించేవాళ్లమే. వర్షాకాలంలో రోడ్లు దారుణంగా ఉంటున్నాయి.

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ



స్థానిక బ్రాడీపేటలోని జీవీఆర్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసినట్లు డైరెక్టర్ జి.వీరయ్య ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమంలో కళ్లం ఇంజనీరింగ్ కళాశాల హెచ్‌వోడీ కె.హరికృష్ణ, పి.ప్రభాకరశర్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్‌లో జాబ్ మేళా



స్థానిక గోరంట్ల సమీపంలోని సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలలో సోమవారం జాబ్ మేళా నిర్వహించారు. మొత్తం 19 కంపెనీలుజాబ్‌మేళాలో పాల్గొన్నట్లు ప్రిన్సిపాల్ పాతిమారాణి పేర్కొన్నారు. 462 మంది విద్యార్థులు హాజరుకాగా వారిలో 76మంది ఉద్యోగాలు సాధించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ జె.వతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

- గుంటూరు(విద్య)

మాదిగ ఉపకులాలను బీసీల్లో చేర్చాలి

గుంటూరు: దేశంలో చేతి వృత్తి కలిగిన అన్నికులాలు బీసీ జాబితాలో ఉన్నాయని, ఆంధ్రప్రదేశ్‌లో పలు చేతి వృత్తులు కలిగిన మాదిగ, దాని ఉపకులాలను కూడా బీసీ జాబితాలో చేర్చాలని మాలమహానాడు నాయకులు కొర్రపాటి చెన్నకేశవులు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పలు చేతి వృత్తుల్లో జీవనం సాగిస్తున్న మాదిగలను బీసీల్లో చేర్చడమే న్యాయమన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కమిషన్‌ను వేయాలని ఆయన డిమాండ్ చేశారు.

రైతు నేస్తం ప్రకృతి పాఠశాలను సందర్శించిన కెనడీ విద్యార్థులు

వట్టిచెరుకూరు: గుంటూరు రాజేంద్రనగర్‌లోని కెనడీ నెక్స్ట్‌జెన్ కిడ్స్ స్కూల్‌కు చెందిన 4వ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు సోమవారం రైతు నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రకృతి పాఠశాలలను, పంట పొలాలను సందర్శించారు. కార్యక్రమంలో కెన్నడి నెక్స్ట్ జెన్ కిడ్స్ స్కూల్ విద్యార్థులతో పాటు పాఠశాల సిబ్బంది హేమలత, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నదుల సంరక్షణపై అవగాహన సదస్సు

గుంటూరు(విద్య): స్థానిక అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మశీ కళాశాలలో నదుల రక్షణపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల కార్యదర్శి జూపూడి రంగరాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంపీ నాగభూషణం, ఈషా ఫౌం డేషన్ కార్యకర్తలు పాల్గొన్నారు. నదుల సంరక్షణపై ఈషా ఫౌండేషన్ ప్రత్యేక నివేదికను ప్రభుత్వానికి అందించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో సూచనలు సలహాలు ఇవ్వాలనికోరారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ మన్నవ రాధాకృష్ణమూర్తి, వైస్‌చైర్మన్ డాక్టర్ ఎస్ మధుసూదనరావు, రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ గోవిందరాజన్, వైస్ ప్రిన్సిపాల్ సీతారామయ్య పాల్గొన్నారు.

కంటి సంబంధ సమస్యలపై అప్రమత్తంగా ఉండాలి

గుంటూరు(విద్య): కంటి సంబంధ సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని బండ్లమూడి హనుమాయమ్మ జూనియర్ కళాశాల కార్యదర్శి డాక్టర్ బీవీ విజయభాస్కర్ అన్నారు. సోమవారం కళాశాలలో వాసన్ ఐ హాస్పటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ పాల్, ప్రిన్సిపాల్ డాక్టర్ బీ కౌసల్యదేవి, వైస్ ప్రిన్సిపాల్ పి.పద్మావతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వై వసంతకుమారి, అధ్యాపకులు పాల్గొన్నారు.

5 న రూరల్ ఎంపీపీ లక్ష్మీకుమారికి సన్మానం

గుంటూరు(సాంస్కృతికం): స్థానిక అమరావతి రోడ్డు గుంటూరు అన్నదానసమాజంలో భారతీ సాంస్కృతిక సంగీత కళావేదిక ఆధ్వర్యంలో ఈ నెల 5న గుంటూరు రూరల్ ఎంపీపీ తోట లక్ష్మీకుమారిని కళావేదిక అవార్డుతో సత్కరించనున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మిరియాల ప్రసాదరావు తెలిపారు. లక్ష్మీకుమారి మూడు సంవత్సరాలు తన పదవీ కాలాన్ని విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా సత్కారాన్ని ఏర్పాటుచేశారు. సభానంతరం సినీ సంగీత విభావరి జరుగుతుందన్నారు.

సత్తెనపల్లి బాంబు పేలుళ్ల కేసు కొట్టివేత

సత్తెనపల్లి: సత్తెనపల్లిలో బాంబుపేలుళ్ల కేసుల్లో తగిన ఆధారాలు లేక నేరం రుజువు కాకపోవటంతో సీనియర్ సివిల్ జడ్జీ ఎస్ రవికుమార్ రెండు కేసులను కొట్టివేస్తూ సోమవారం తీర్పునిచ్చారు. 2014 జూలై 12న, ఆగస్టు 10న పట్టణంలోని భావనారుషినగర్ ఏరియాలో వ్యాపారి పెరుమళ్ల హనుమాన్‌ప్రసాద్ ఇంటి ఆవరణలో పేలుళ్లు సంభవించాయి. అప్పటి పట్టణ పోలీసులు విచారణ జరిపి గుడిపూడి గ్రామానికి చెందిన ఉద్దగిరి శివరామకృష్ణ, విన్నకోట హరిబాబు, షేక్ బాజీ, బాబులు డబ్బు కోసమే బాంబు పేలుళ్లకు పాల్పడినట్లు అప్పట్లో కేసు నమోదుచేశారు. తగిన సాక్ష్యాధారాలు లేవని, వారు నిర్దోషులని పేర్కొంటూ న్యాయమూర్తి ఈ కేసులను కొట్టివేశారు.

ట్రాన్స్‌కో ఫోన్ నెంబర్లు

ప్రాంతాలు	- ఏఈ -	కార్యాలయం
బ్రాడీపేట	9440812287	- 2221760
గుజ్జనగుండ్ల	9440812288	- 2231151
కృష్ణనగర్	9440812291	- 2256506
గోరంట్ల	9440812290	- 2331200
వికాస్‌నగర్	8330938792	- 2221151
నగరంపాలెం	9440812289	- 2235447
చుట్టుగుంట	7382623147	- 2254065
నల్లచెరువు	9440812283	- 2324708

రక్త నిధి కేంద్రాలు

ప్రభుత్వాస్పత్రి	: 98854 98345
ఎన్టీఆర్ ట్రస్ట్	: 2338444, 2339444
నీడ్స్ బ్లడ్ బ్యాంక్	: 92464 48899
లయన్స్ విజన్	: 98859 09188
సెయింట్ జోసఫ్స్	: 2322700
పద్మావతిహాస్పిటల్	: 93941 10333

రైల్వే సమాచారం

● ఎంక్వైరీ : 139
టోల్‌ఫ్రీ- (లాండ్‌లైన్ నుంచి మాత్రమే) :0863-2268959

ఫైర్ స్టేషన్

● పశ్చిమ:
వినయ్‌కుమార్(ఎస్ఐ) - 9963731643
తూర్పు:
రామకృష్ణ (ఎస్ఐ) - 9963731857

డాక్యుమెంట్లు దాచి ఇవ్వడం లేదు

గుంటూరు: తాను కొనుగోలు చేసిన స్థలం డాక్యుమెంట్లను తన బావమరిది తన వద్ద దాచుకుని ఇవ్వడం లేదని గోరంట్లలోని గోశాల నిర్వాహకుడు అక్కిరాజు శ్రీనివాసమూర్తి అర్బన్ ఎస్పీని ఆశ్రయించారు. ఏటీ అగ్రహారం పరిధిలోని ఇస్కాన్ టెంపుల్ సమీపంలో 1995లో మెట్టు కృష్ణారెడ్డి నుంచి 600 చదరపు గజాల స్థలాన్ని కొనుగోలు చేసి స్వాధీన అగ్రిమెంటు రాయించుకోవడం జరిగిందని వివరించారు. అయితే ఆ అగ్రిమెంట్‌ను భద్రపర్చాలని బావమరిదికి ఇచ్చినట్లు తెలిపారు. ఆయన దానిని దాచుకుని ఇవ్వడం లేదన్నారు. తనకు న్యాయం చేయాలని మూర్తి అర్బన్ ఎస్పీని ఫిర్యాదులో కోరారు.

రౌడీషీటర్లపై అర్బన్ ఎస్పీ కన్నెర్ర

- చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు
- అర్బన్‌లో 233 మంది రౌడీషీటర్లకు కౌన్సెలింగ్
- కఠిన వైఖరికి అర్బన్ ఎస్పీ ఆదేశాలు



కౌన్సెలింగ్ ఇస్తున్న పట్టాభిపురం సీఐ చిట్టెం కోటేశ్వరరావు

గుంటూరు: ఇటీవల కాలంలో జరుగుతున్న హత్యలు, పేట్రేగుతున్న రౌడీషీటర్ల ఆగడాలపై అర్బన్ ఎస్పీ కన్నెర్ర చేశారు. ఎట్టి పరిస్థితుల్లో రౌడీషీటర్లు ఏ కేసులో కూడా నిందితులుగా పోలీసు రికార్డులకు ఎక్కడానికి వీలు లేదని అధికారులు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రౌడీషీటర్ల పట్ల కఠిన వైఖరి అవలంభించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా చట్ట వ్యతిరేక చర్యల్లో పాల్గొంటూ చురుగ్గా ఉంటున్న రౌడీషీటర్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అనునిత్యం వారి కదలికలను గమనిస్తూ ఉండాలని స్పష్టం చేశారు. అంతేకాక రౌడీషీటర్లందరికీ కౌన్సెలింగ్ ఇవ్వాలని ఆదేశించారు. సోమవారం అర్బన్ పరిధిలోని 16 పోలీస్‌స్టేషన్ల పరిధిలో 233 మంది రౌడీషీటర్లకు ఎస్‌హెచ్‌వోలు తమదైన శైలిలో లాఠీ కౌన్సెలింగ్ ఇచ్చారు. అర్బన్ పరిధిలో మొత్తం 668 మంది రౌడీషీటర్లు ఉండగా వారిలో తొలి రోజు 233 మందికి కౌన్సెలింగ్ ఇచ్చారు. త్వరలో మిగిలిన 435 మందికి కూడా కౌన్సెలింగ్ ఇవ్వనున్నారు. అంతేకాక స్టేషన్ల వారీగా రౌడీషీటర్లు, వారి కార్యకలాపాలు, జీవన విధానం తదితర అంశాలపై వాస్తవ నివేదికలు రూపొందించాలని అర్బన్ ఎస్పీ ఆదేశించారు. స్టేషన్‌లో అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరికి రౌడీషీటర్ల నివాసాలు, వారికి సంబంధించిన పూర్తి సమాచారం తెలిసి ఉండాలన్నారు. ఈ క్రమంలో స్టేషన్ల వారీగా రౌడీషీట్లను పోలీసు అధికారులు తిరగేస్తున్నారు. ఈసందర్భంగా అర్బన్ ఎస్పీ విజయరావు మాట్లాడుతూ అర్బన్ పరిధిలో రౌడీల ఆగడాలను సహించేది లేదన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అసాంఘికశక్తులపై ఉక్కుపాదం మోపుతామన్నారు. నేరాల్లో పాల్గొనే రౌడీషీటర్లను అవసరం అయితే నగర బహిష్కరణకు కూడా వెనుకాడేది లేదన్నారు. ఇప్పటికైనా రౌడీషీటర్లు పద్ధతి మార్చుకుని జీవనం సాగించాలని హెచ్చరించారు.

● దుకాణాన్ని నేలమట్టం చేశారు

తాము దేవాదాయశాఖ నుంచి బహిరంగ వేలం ద్వారా దుకాణాన్ని పొంది వ్యాపారం చేసుకుంటుంటే నిబంధనలకు విరుద్ధంగా ఈవో తమ్మా శివారెడ్డి దుకాణాన్ని నేలమట్టం చేసి తమను రోడ్డుపాలు చేశారని గోరంట్లకు చెందిన వృద్ధుడు పులి అంబయ్య అర్బన్ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. వృద్ధులమైన తాను, తన భార్య దీనిపైనే జీవనం సాగిస్తున్నానని తెలిపారు. ఇందుకు కారణమైన ఈవోపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

● ప్రేమ పేరుతో నయవంచన

న్యాయవాదే ఓ యువతిని ప్రేమ పేరుతో వంచించాడు. బాధితురాలు సోమవారం అర్బన్ ఎస్పీ విజయరావును కలిసి ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కన్నావారితోటకు చెందిన ఓ యువతికి 2013లో బ్రాడీపేటలోని ఓ చర్చిలో అతడు పరిచయమయ్యాడు. ఇద్దరి మధ్య ప్రేమగా మారింది. 2014లోనే న్యాయవాది మరో యువతిని పెళ్ళి చేసుకున్నట్లు గత ఏడాది చివరన ఆమెకు తెలిసింది. అతనిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని బాధితురాలు అర్బన్ ఎస్పీని కోరింది.

●ఎస్టీ అయినా తమపైనే కేసు పెట్టారు

తాము ఎస్టీ సామాజిక వర్గానికి చెందినా తగిన ఆధారాలు లేవంటూ ఎస్సీ, ఎస్టీ డీఎస్పీ సీతారామయ్య తమపై తప్పుడు ఎస్సీ, ఎస్టీ కేసు బనాయించడమేకాక అరెస్టు చేసి జైలుకు పంపారని కేవీపీ కాలనీ 1వ లైనుకు చెందిన నిమ్మకాయల శీనమ్మ అర్బన్ ఎస్పీని ఆశ్రయించారు. తమ ఇంటి సమీపంలో నర్సయ్య, ఏసయ్య, మహేష్, దాసు, కుమార్ తదితరులు పావురాల పందేలు నిర్వహిస్తుంటారన్నారు. వారిపై నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తాము ఫిర్యాదు చేశామనే కక్షతో వారు తాము కులం పేరుతో దూషించినట్లు ఫిర్యాదు చేశారన్నారు. తాము ఎంత మొత్తుకున్నా డీఎస్పీ వినిపించుకోకుండా తప్పుడు కేసు నమోదు చేసి జైలుకు పంపారన్నారు. తాము పెట్టిన కేసులో ఇంతవరకు నిందితులపై చర్యలు తీసుకోలేదన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని బాధితురాలు వేడుకున్నారు.

హత్యకు దారితీసిన

వివాహేతర సంబంధం

- పోలీసుల అదుపులో నిందితులు

గుంటూరు: స్థానిక లాలాపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని చాకలగుంటలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన కాట్రగడ్డ ఆంజనేయులు హత్యకు వివాహేతర సంబంధమే కారణమని పోలీసులు గుర్తించారు. నెల్లూరు జిల్లాకు చెందిన ఆంజనేయులు 2013 లో గుంటూరుకు వలస వచ్చారు. అంతకు ముందు నెల్లూరు జిల్లాలో ఆంజనేయులుపై దొంగతనాల కేసులు ఉన్నాయి. ఆంజనేయులు తొలుత చాకలిగుంట ప్రాంతంలో ఉండడంతో నెల్లూరు పోలీసులు సస్పెక్టెడ్ షీటును గుంటూరుకు పంపారు. ఇదిలా ఉంటే స్థానికంగా ఉన్న దొడ్డి రమేష్‌తో ఆంజనేయులకు స్నేహం ఏర్పడింది. ఇద్దరు కొన్నేళ్ల పాటు అత్యంత సన్నిహితంగా మెలిగారు. ఈ క్రమంలో రమేష్ భార్యతో ఆంజనేయులుకు వివాహేతర సంబంధం ఏర్పడింది. అంతేకాక మద్యం సేవించినప్పుడు ఆంజనేయులు ఇదే విషయాన్ని బహిరంగంగా వ్యాఖ్యానిస్తుండడాన్ని రమేష్ జీర్ణించుకోలేకపోయాడు. కొంత కాలంగా ఆంజనేయులు అమరావతి రోడ్డులో ఉంటున్నాడు. ఆయన తండ్రి ఓ అపార్టుమెంట్‌కు వాచ్‌మెన్‌గా ఉంటుండగా తల్లి మున్సిపాలిటీలో స్వీపర్‌గా పని చేస్తుంది. ఎలాగైనా ఆంజనేయులను మట్టుపెట్టాలని కొద్ది రోజులుగా రమేష్ అదును కోసం ఎదురు చూస్తున్నాడు. ఈ క్రమంలో చాకలిగుంటలో తనకు తెలిసిన వారి ఇంట్లో అన్నప్రాసన కార్యక్రమానికి ఆదివారం రాత్రి ఆంజనేయులు హాజరయ్యాడు. సమాచారం తెలుసుకున్న రమేష్ తన స్నేహితులైన భరత్‌నాయక్, అమీర్‌బాషా, మాలసాని మహేంద్ర, కేవీపీ కాలనీకి చెందిన మందా మార్క్‌లతో కలిసి పథకం రూపొందించాడు. ఆటోల్లో శుభకార్యం జరిగే ఇంటి సమీపంలో మాటు వేశారు. భోజనం అనంతరం తన స్నేహితుడు చొప్పరపు అశోక్‌తో కలిసి బయటకు వచ్చాడు. నిందితులంతా వేట కొడవళ్ళు, కత్తులతో ఒక్కసారిగా ఆంజనేయులపై దాడి చేసి హతమార్చారు. అడ్డుకునేందుకు యత్నించిన అశోక్‌కు కూడా గాయాలయ్యాయి. హత్య అనంతరం నిందితులు కారులో చెన్నై వెళ్ళేందుకు బయల్దేరారు. హత్య సమాచారం తెలిసిన వెంటనే ఈస్ట్ డీఎస్పీ కండే శ్రీనివాసులు, లాలాపేట సీఐ తిరుమలరావు రంగంలోకి దిగారు. ప్రత్యక్ష సాక్షి అశోక్ చెప్పిన సమాచారం మేరకు నిందితులను గుర్తించి వారి కోసం వేట ప్రారంభించారు. వారు ఓ కారులో చెన్నై వైపు పారిపోతున్నట్లు సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించారు. వెంటనే చెన్నై రూట్‌లోని చెక్‌పోస్టులను అక్కడి స్థానిక పోలీసులను అప్రమత్తం చేశారు. సోమవారం మధ్యాహ్నం నిందితులను గూడూరు చెక్‌పోస్టు వద్ద పోలీసులు అదుపులోకి తీసుకుని నగరానికి తరలించారు. మంగళవారం నిందితులను అరెస్టు చూపే అవకాశం ఉంది.

నిబద్ధతతో విధులు నిర్వహించడం గర్వకారణం

- అర్బన్ ఎస్పీ విజయరావు



సన్మానిస్తున్న అర్బన్ ఎస్పీ విజయరావు, అదనపు ఎస్పీ సుబ్బరాయుడు

గుంటూరు: పోలీసు శాఖలో నిబద్ధతతో విధులు నిర్వహించడం గర్వపడాల్సిన విషయమని అర్బన్ ఎస్పీ సీహెచ్ విజయరావు అన్నారు. అర్బన్ పరిధిలో సోమవారం ఉద్యోగ విరమణ చేసిన సీసీఎస్ ఎస్ఐ జి.అర్లయ్య, ట్రాఫిక్ ఎస్ఐ ఎస్.బుజ్జిబాబు, లాలాపేట ఏఎస్ఐ కె.నాగేశ్వరరావులను అర్బన్ ఎస్పీ తన కార్యాలయంలో సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. పోలీసు శాఖలో క్రమశిక్షణతో పాటు నిబద్ధత, అంకితభావంతో పనిచేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సుబ్బరాయుడు, ఈస్ట్ డీఎస్పీ కండే శ్రీనివాసులు, పాత గుంటూరు సీఐ బాలమురళీకృష్ణ, మంగళగిరి రూరల్ ఎస్ఐ వాసు, పోలీసు అధికారుల సంఘ నాయకుడు జేవీ పాల్గొన్నారు.

ఆరోగ్యంగా పదవీ విరమణ ఓ వరం..

నిత్యం ఎన్నో ఒత్తిళ్ళ మధ్య విధులు నిర్వహించే పోలీసులు సుదీర్ఘకాలం పాటు సేవలు అందించి ఆరోగ్యంగా ఉద్యోగ విరమణ చేయడం అనేది దేవుడు ఇచ్చిన వరం అని రూరల్ అదనపు ఎస్పీ రామాంజనేయులు అన్నారు. రూరల్ జిల్లా పరిధిలో ఉద్యోగ విరమణ చేసిన ఏడుగురు పోలీసు సిబ్బందిని సోమవారం పోలీసు కార్యాలయంలో సన్మానించారు. రూరల్ సీసీఎస్ ఎస్ఐ మహబూబ్ సుభానీ, భట్టిప్రోలు ఏఎస్ఐ గోపాలకృష్ణ, తెనాలి 2 టౌన్ ఏఎస్ఐ రోశయ్య, గుంటూరు రూరల్ వీఆర్‌లో ఉన్న ఏఎస్ఐ బి.లీలాధరరావు, పెదనందిపాడు ఏఎస్ఐ పి.నాగార్జునరావు, మెరైన్ స్టేషన్ ఏఎస్ఐలు పి.నాగార్జునరావు, డి.విజయకుమార్, పొన్నూరు రూరల్ కానిస్టేబుల్ రామారావులను, సత్కరించి జ్ఞాపిక అందించారు. కార్యక్రమంలో రూరల్ ఏఆర్ అదనపు ఎస్పీ సూరిబాబు, సీసీఎస్ డీఎస్పీ చుండూరు శ్రీనివాసరావు, ఆర్ఐ సంకురయ్య, రూరల్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు చందు పూర్ణచంద్రరావు, రాష్ట్ర కార్యదర్శి బట్టా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
17
సిటీ జోన్
గుంటూరు - మంగళవారం 1, ఆగస్టు 2017

కార్పొరేషన్ హెల్ప్ లైన్				
అదనపు కమిషనర్(రెవెన్యూ, ఎడ్యుకేషన్)	 9849908386	ఎంహెచ్‌వో -2(పశ్చిమ)....	9177001865
డిప్యూటీ కమిషనర్(శానిటేషన్, ఉపాసెల్)....	9849908364	బయాలజిస్ట్-	9849908366
సూపరింటెండెంట్ ఇంజనీర్	 9849908400	మేనేజర్ -	9849908374
సిటీ ప్లానర్	 9959666914	ఫిర్యాదుల విభాగం -	
ఎంహెచ్‌వో-1(తూర్పు)	 9849908398		0863 -2345103

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి


ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న నగరపాలక సంస్థ అధికారులు

గుంటూరు (కార్పొరేషన్): ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని నగరపాలక సంస్థ విభాగాధిపతులను అదనపు కమిషనర్ కె రామ చంద్రారెడ్డి ఆదేశించారు. సోమవారం కార్పొరేషన్‌లో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలు నేరుగా నగరపాలక సంస్థ కార్యాలయానికి వచ్చి ఫిర్యాదులను సమర్పించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగానికి 12 ఫిర్యాదులు, పట్టణ ప్రణాళిక 8, ప్రజారోగ్య 4, రెవెన్యూ 5, ఉపాసెల్‌కు 3 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. పరిష్కరించి కంప్యూటరీకరించిన వివరాలను విభాగాధిపతులను అడిగి తెలుసుకున్నారు. ఇంజనీరింగ్ విభాగంలో ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. వారు నగరంలో పర్యటించి, ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఈ డి మరియన్న, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, డిప్యూటీ సిటీ ప్లానర్ సత్యనారాయణ, ఏసీపీలు విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రవాణా శాఖ అధికారులతో కూడిన కమిటీ

సిఫార్సులను అమలు చేయాలి


రామస్వామికి వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ, ఆటోడ్రైవర్స్ యూనియన్ నాయకులు

గుంటూరు (శ్యామలా నగర్): వాహనాలపై భారీగా పెంచిన ఫీజులను, పెనాల్టీలను తగ్గిస్తూ రవా ణా శాఖ అధికారులతో కూడిన కమి టీ చేసిన సిఫార్సులను ప్రభు త్వం వెంటనే ఆమోదించి, అమలు చేయా లని సిఐటీయూ ప్రధాన కార్యదర్శి కె.నళినీకాంత్ డిమాండ్ చేశారు. గుంటూరు నగర ఆటోడ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్య ంలో సోమ వారం ఆర్టీఏ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడారు. ఫిబ్రవరిలో కేంద్రం భారీగా ఫీజులను, పెనాల్టీలను పెంచుతూ జీవో ఇచ్చిందని, దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెద్దఎత్తున నిరసనలు వెల్లు వెత్తాయని అన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయానికి వదిలేస్తూ మరలా జీవో ఇచ్చిందని గుర్తు చేశారు. రవాణాశాఖ అధికారులతో రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేసిందని, ఆ కమిటీ ఫీజులను, పెనాల్టీలను తగ్గిస్తూ సిఫార్సులు చేసిందని తెలిపారు. నెలలు గడుస్తున్నా సిఫార్సులకు ఆమోదం తెలపలేదని, డ్రైవర్లపైనా, యజ మానులపైనా పెద్దఎత్తున వేల రూపాయల భారం పడు తోందని అన్నారు. ప్రభుత్వం సత్వరమే కమిటీ చేసిన సిఫార్సులను ఆమోదించి డ్రైవర్లకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం రోడ్డు రవాణ శాఖ జిల్లా అధికారి రామ స్వామికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నగర ఆటోడ్రైవర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి షేక్. మస్తాన్‌వలి, కోశాధికారి షేక్.ఖాశిం షహీద్, నాయకులు కొండలు, ప్రభుదాస్, శంకర్, మల్లిఖార్జునరావు, నరసిం హరావు పాల్గొన్నారు.

ఇంటెలిజెన్స్ హోమ్‌గార్డు కోటేశ్వరరావుకు సన్మానం

గుంటూరు: గుంటూరు జోన్ ఇంటెలిజెన్స్ విభాగంలో హోమ్‌గార్డుగా విధులు నిర్వర్తిస్తున్న వెంగళరాజు కోటేశ్వ రరావు(హెచ్‌జి నం : 155) సోమవారం ఉద్యోగ విరమణ సందర్భంగా సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో జోన్ ఇంటెలిజెన్స్ డీఎస్పీ ఎండీ మహబూబ్‌బాషా, ఇన్‌స్పెక్టర్లు నాగరాజు, వెంకటేశ్వర్లు, హోమ్‌గార్డ్స్ అసోసియేషన్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు కె ప్రభాకరరావు, ఉపాధ్యక్షుడు ఎన్ నిరీక్షణరావు, సంయుక్త కార్యదర్శి జె పెదకోటయ్య, హోమ్‌గార్డులు రమేష్, రామారావు, జోసఫ్, గుంటూరు జోన్ ఇంటెలిజెన్స్ సిబ్బంది కోటేశ్వరరావు శాలువా కప్పి సన్మానించారు.

భర్త వేధింపులు తాళలేక భార్య ఆత్మహత్య

గుంటూరు: స్థానిక పట్టాభిపురం స్టేషన్ పరిధిలోని ఎస్‌వీఎన్ కాలనీ ఎక్స్‌టెన్షన్ నేతాజీ నగర్‌కు చెందిన నడిబోయిన శివకోటేశ్వరి (40) సోమవారం ఆత్మహ త్యకు పాల్పడింది. ఐరన్ షాపులో పని చేసే భర్త మద్యా నికి బానిసై ఏడాదిగా భార్యను తీవ్రస్థాయిలో వేధిస్తు న్నాడు. కుమారు రాజేష్ హై దరాబాద్‌లో ఉంటుండగా కుమార్తె వివాహం చేసుకొని వెళ్లిపోయింది. ఈ క్ర మంలో భర్త వేధింపులు అధికం కావడంతో శివకోటేశ్వరి సోమవారం ఇంట్లోనే ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్ప డింది. భర్తను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

పోస్ట్‌మాన్ శంకరబాబుకు సన్మానం

గుంటూరు(పాతగుంటూరు): పోస్ట్‌మాన్‌గా శంకరబా బు అందరి మన్ననలు అందుకున్నారని పోస్టల్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లేశ్వరరావు అన్నారు. స్థానిక చంద్రమౌళీనగర్‌లోని గుంటూరు హెడ్ పోస్టాఫీసులో రికేషన్ క్లబ్ (పోస్టల్)తర పున పోస్ట్‌మాన్ గోపిశెట్టి శంకరబాబు ఉద్యోగ విరమణ సందర్భంగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పోస్ట్ మాస్టర్ దయానంద్, ప్రఫుల్‌కుమార్, కాంకేరియా, ఆంజనే యులు, జయశీలరావు, జీవీ సాంబ, బుజ్జి నానమ్మ, నాగ లక్ష్మి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



నగరపాలక సంస్థ పాఠశాలల్లో

డిప్యూటేషన్‌పై ఉపాధ్యాయుల నియామకం

● **నగర కమిషనర్ అనూరాధ**

గుంటూరు(విద్య): నగరపాలక సంస్థ పాఠశాలల్లో డిప్యూటేషన్‌పై ఉపాధ్యాయుల నియామకం చేపట్టా మని నగర కమిషనర్ అనూరాధ ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఆంధ్రజ్యోతిలో సోమవారం ప్రచురితమైన 'వేధి స్తున్న టీచర్ల కొరత' పై ఆమె ప్రకటన ద్వారా స్పందిం చారు.ఈనెల 17న మొత్తం 11 ఉన్నత పాఠశాలల్లో డి ప్యూటేషన్‌పై ఉపాధ్యాయుల్ని నియమించామని పేర్కొ న్నారు. ఏటీ అగ్రహారం ఎస్‌కేబిఎం స్కూల్, వేణుగోపాల నగర్, స్తంభాలగరువు, కేవీపీ కాలనీ, నవభారత్‌నగర్ స్కూల్స్ లో గణితం, హిందీ, తెలుగు వంటి ప్రధాన సబ్జెక్టులకు రేషనలైజేషన్ తరువాత డిప్యూటేషన్‌లో ఉపాధ్యాయుల్ని నియమించామని తెలిపారు. కమిషనర్ పూల్‌లో ఉన్న 60 మందిని ప్రాథమిక పాఠశాలల్లో నియమించి, అక్కడ ఉన్న సీనియర్ టీచర్స్‌ను ఉన్నత పాఠశాలల్లో నియమించినట్లు తెలిపారు. యూపీ స్కూల్‌లో నిబంధనల ప్రకారం ఒక స్కూల్ అసిస్టెం ట్‌ను మ్యాథ్స్, పీఎస్, ఇంగ్లీషు, ఎస్ఎస్ టీచర్స్‌లో ఎవరి నైనా ఒకరిని నియమించాలని తెలిపారు. పది యూపీ స్కూల్స్‌లో స్కూల్ అసిస్టెంట్స్‌ను నియమించి, అక్కడ ఉన్న లాంగ్వేజ్ పండిట్స్‌ను ఉన్నత పాఠశాలల్లో సర్దు బాటు చేసినట్లు వివరించారు. ఇంకా 22 మంది విద్యా వంటీర్లను నియమించడానికి నగరపాలక సంస్థ చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు

నేడు ఎంఆర్ వ్యాక్సినేషన్

గుంటూరు (కార్పొరేషన్): నేడు(మంగళవారం) నగరంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులకు ఎంఆర్ (మీజిల్స్ అండ్ రూబెల్లా) వ్యాక్సినేషన్ వేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ సి అనూరాధ అధికారులను ఆదేశించారు. నేటి నుంచి 24వ తేదీ వరకు విద్యార్థులందరికీ ఈ వాక్సినేషన్ కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు చిన్నారులు తప్పని సరిగా ఈ వ్యాక్సినేషన్ అందిస్తున్నామని అన్నారు. 1న 4 పాఠశాలలు, 3న 11, 7న 25, 8న 22, 10న 27, 11న 6 పాఠశాలలోనూ, 18న 13 పాఠశాలల్లోనూ వాక్సినేషన్ వేయబోతున్నట్లు తెలిపారు. 11న 11 అర్బన్ హెల్త్ సెంటర్లలోనూ, 17న 10, 24న 4 అర్బన్ హెల్త్ సెంటర్లలోనూ వేయబోతున్నట్లు తెలిపారు. తట్టు-పొంగు వ్యాధులను తరిమికొట్టడానికి అన్ని విభాగాల అధికారులూ సమష్టిగా కృషి చేయాలని కోరారు.

నగరంలో నేడు

- ఉదయం 10 గంటలకు ఏటీ అగ్రహారం ఎస్‌కేబీఎంహైస్కూల్‌లో రూబెల్లా వ్యాక్సినేషన్ ప్రారంభం

సంక్షేమ హాస్టళ్లకు సన్నబియ్యం అందించాలి

గుంటూరు(విద్య): జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లకు సన్నబియ్యం సరఫరా చేయాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ విడుదల చేయాలని ఏబీవీపీ నాయకులు శ్రీరామ్‌చి న్నా, లక్ష్మీ, గోపి ఆంజనేయులు, కోటి విజ్ఞప్తి చేశారు. సోమవారం కలెక్టర్ కోన శశిధర్‌కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పెరిగిన ధరలకు అను గుణంగా మెస్‌చార్జీలుపెంచాలని కోరారు. ప్రతినెలా మెడికల్ పరీక్షలు చేయించాలని విజ్ఞప్తి చేశారు. అనుమతి లేని ప్రైవేటు హా స్టళ్లను మూసివేయించాలని డిమాండ్ చేశా రు. మహిళా హాస్టళ్ల ప్రహరీని నిర్మించాల న్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమ స్యలపై ప్రభుత్వానికి వినతి పత్రం అందజే సినట్లు వారు పేర్కొన్నారు.


విద్యార్థిని అభినందిస్తున్న డాక్టర్ కొండబోలు బసవపున్నయ్య

కౌశిక్‌కు అభినందనలు

గుంటూరు(విద్య): స్థానిక కేఎల్‌పీ స్కూల్లో ఇంటర్ వరకు చదివి, నీట్‌లో గుంటూరు మెడికల్ కళాశాలలో సీటు సాధించిన కె. కౌశిక్‌ను డాక్టర్ కొండబోలు బసవపున్నయ్య సోమవారం అభినం దించారు. భవిష్యత్తులో మెడిసిన్ చదివి వైద్యుడిగా ఖ్యాతి గడించా లని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి డా క్టర్ కొండబోలు కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ వై రథినిచౌదరి, ఏవో వెంక ట్రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సినిమా డైరెక్టర్‌నంటూ మోసం

గుంటూరు: నటీనటులు కావాలని కొన్నిరో జులుగా పత్రికల్లో ప్రకటనలు ఇచ్చాడు. పైగా ఇంటర్వ్యూలు నిర్వహిస్తూ మోసానికి పాల్పడుతున్నాడు. ఆఖరికి కటకటాల పాలయ్యాడు. ఆ వివరాలు..

విజయవాడ కృష్ణలంకకు చెందినవాడు బి మూర్తి. తాను బ్లేడ్ బ్యాచ్, శివంగి సినిమాలకు డైరెక్టర్‌గా చేసినట్లు ప్రతి ఆదివారమూ క్లాసిఫై డ్‌లో ప్రకటనలు ఇస్తున్నాడు. ఈ క్రమంలో నాజ్ సెంటర్‌లోని ఓ లాడ్జిలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నాడు. పెద్ద సంఖ్యలో మహిళలు లాడ్జికి వచ్చి వెళ్తున్నారు. పోలీసులకు అనుమానం వచ్చి తనిఖీలు చేయగా నిందితుడి మోసం వెలుగులోకి వచ్చింది. ఇంతవరకు సినిమాలు తీయలేదని, ప్రస్తుతం సినిమాలు తీసే స్థాయి కూడా లేదని పోలీ సులు తేల్చారు. ఇంటర్వ్యూ అని పిలిచి అభ్యర్థి నుంచి రూ. 100 నుంచి 200 ఎంట్రీ ఫీజు వసూలు చేస్తున్నట్లు గుర్తించారు. ఇలాంటి వారి మాటలు నమ్మి మోసపోవద్దని పోలీసులు కోరారు.


ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న ఉమాశంకరెడ్డి

ఐటీసీ అకాడమితో కళ్లం కళాశాల అవగాహనా ఒప్పందం

గుంటూరు(విద్య): ప్రముఖ కార్పొరేట్ సంస్థ ఐటీసీ అకాడ మితో కళ్లం ఇంజనీరింగ్ కళాశాల అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు డైరెక్టర్ ఎం.ఉమాశంకరరెడ్డి సోమవారం ఒక ప్రకనటలో పేర్కొన్నారు. సాంకేతిక రంగంలో వస్తున్న మార్పు లను విద్యార్థులకు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలి పారు. విద్యార్థులకు ఉపయోగ పడేలా ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో, ప్రాజెక్టుల తయారీలో పరస్పరం సహకరించుకుం టామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బీఎన్‌బీ రెడ్డి, ఐటీసీ అకాడమి ప్రతినిధి నరేష్, కంప్యూటర్ సైన్స్ విభాగా ధిపతి ఆచార్య బి సత్యనారాయణరెడ్డి, ఉపాధి కల్పనాధికారి పీఎల్ మాధవరావు పాల్గొన్నారు.